ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
26-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 266, పేజీలు : 10+4 వెల : 6.50

మరో ఇద్దరు మంత్రులపై జిన్‌పింగ్ వేటు..

సుశీల్‌కుమార్ షిండే రాజకీయాలకు గుడ్‌బై

5లో

## ఎరువుల సబ్సిడీకి 22,303 కోట్లు

### కేంద్ర కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** ప్రధాని మోడీ అధ్యక్షతన నేడు కేంద్ర మంత్రివర్గం ఢిల్లీలో సమావేశమైంది. ఈ సమావేశంలో రైతులకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో రబీ సీజన్‌లో రైతులకు చేకూర్చాల్సిన లబ్ధిపై మంత్రులు చర్చించారు. అనంతరం కేబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రకటించారు. ఇందులో రైతులకు ఏకంగా రూ.22,303 కోట్ల మేర ప్రయోజనం కల్పించే నిర్ణయం కూడా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ధరలు అధికంగా ఉన్నప్పటికీ రైతులు సరసమైన ధరలకు నేల పోషకాలను పొందేలా చేయడం కోసం ప్రస్తుత రబీ సీజన్‌లో పి అండ్ కె ఎరువులపై రూ.22,303 కోట్ల సబ్సిడీ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ అంగీకారం తెలిపింది. రబీ పంట సీజన్‌లో నత్రజని, భాస్వరం, పొటాష్, సల్ఫర్ వంటి వివిధ పోషకాల కోసం పోషక ఆధారిత సబ్సిడీ రేట్లను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంతో డి అమ్మోనియం ఫాస్పేట్ పాత ధర రూ.1,350 చొప్పున విక్రయించబడుతుందని, మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ ధర తగ్గుతుందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. వివిధ రాష్ట్రాల్లో నెలకొన్న కరవు పరిస్థితులు, రబీ సీజన్‌లో పంటవేసే పరిస్థితులు, ఇతర అంశాల్ని దృష్టిలోఉంచుకుని కేంద్రం ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చేనెలలో అయిదు రాష్ట్రాలఎన్నికలు, వచ్చేఏడాది సార్వత్రిక ఎన్నికలు ఉండటంతో కేంద్రం రైతులకు సంబంధించి ఈ మధ్య వరుసగా కీలక నిర్ణయాలు ప్రకటిస్తున్నట్లు తెలుస్తోంది.

# నగరాలు, పట్టణాలకు మహర్దశ

● విశాఖతోపాటు విజయవాడ నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ● అందమైన పట్టణాలకు చిరునామా మన రాష్ట్రం ● సమస్యలకు సత్వర పరిష్కారం: సిఎం జగన్



**విజయవాడ.అక్టోబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అంటేనే అందమై నగరాలు,పట్టణాలకు నిలయంగా రాష్ట్రాన్నితీర్చిదిద్దుతామని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు.పర్యాటకులను ఆకర్షించే దిశలో ఆధ్యాత్మిక,చారిత్రత్మక,పర్యావరణ విశిష్టత ఉన్న నదీ, సముద్రతీర నగరాలు, పట్టణాల్లో కనీస మౌలిక సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ, సమస్యలపై సత్వర పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. పట్టణాభివృద్ధి, పురపాలక శాఖలపై నిర్మాణాత్మక వ్యవస్థ ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టిపెట్టినట్లు తెలిపారు. ఇందు కోసం సిఎం ఎంఎస్(ఎపీ కన్‌సిస్టెంట్ మానిటరింగ్ ఆఫ్ మున్సిపల్ సర్వీసెస్) యాప్‌ను అమల్లోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. ఈ యాప్‌తో రియల్‌టైం మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. నగరాల,పట్టణాల అభివృద్ధిలో భాగంగా ప్రతి అందివచ్చిన అవకాశాన్ని వినియోగించుకుంటున్నామన్నారు. పర్యాటక అవసరతలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. రోప్‌వేలు ఇతర యువతను ఆకర్షించే అంశాలను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.

విశాఖతో పాటు విజయవాడ నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను అందుబాటులోకి వస్తుందన్నారు. జగనన్న స్మార్ట్‌టౌన్‌షిప్(ఎంఐజిలే అవుట్లు) కోసం ఇప్పటి వరకు 82 అర్బన్ నియోజకవర్గాల్లో 6791 ఎకరాలను గుర్తించినట్లు తెలిపారు. అమరావతి కరకట్టరోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు, వైఎస్సాఆర్ కడపజిల్లా, కర్నూలు, శ్రీసత్యసాయి,తిరుపతుల్లో రెండు చోట్ల మొత్తం 854.9 లేఅవుట్స్‌లో పనులు వేగవంతంగా సిద్ధం చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీలు, కార్పోరేషనుల్లో రహదారి వ్యవస్థపై పూర్తిదృష్టి పెట్టాలన్నారు. నాడు,నేడు పదకం కింద మున్సిపాలిటీలు, కార్పోరేషనుల్లో రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు,నిర్వాహణ పనులు జూన్ నాటికి అధికారులు దృష్టి పెట్టి పూర్తి చేయాలన్నారు.విశాఖ మెట్రో పాలిటిన్ పనులను ప్రతిష్టాత్మంగా తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికలను రూపొందించాలన్నారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన అన్ని ప్రతిపాదనలను వెంటనే అందజేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రాజెక్ట్‌లో భాగంగా కోచ్‌ల డీజైన్, దీంతో పాటుగా స్టేషన్లలో ఉండే సౌకర్యాలు తదితర వివరాలు సమగ్రంగా ఉండాలన్నారు. విశాఖ,విజయవాడ నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని సీఎం జగన్ మోహనరెడ్డి ఆదేశించారు.నగరాల సుందరీకరణ విషయంలో శ్రద్ధ పెట్టాలన్నారు.పర్యాటకులను ఆకట్టుకునే దిశలో రాష్ట్రంలోని అన్ని కార్పోరేషన్‌లు తీర్చిదిద్దబడాలన్నారు. సమగ్రమైన పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు.ప్రతి పట్టణం, నగరం పర్యాటకులను ఆకర్షించే దిశలో అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని పుర, నగరపాలకల సంస్థల పరిధిలోని రహదారులన్నింటికి అత్యవసరంగా మరమ్మత్తులు చేపట్టాలని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులకు ఆదేశాలుజారీ చేసారు.

ప్రతి పట్టణంలోని ప్రధాన రోడ్లు, అంత >>2

# న్యాయాన్ని నిర్బంధించారు..

### ఈ పోరాటం నా ఒక్కరిదేకాదు.. అందరిదీ

### 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భువనేశ్వరి

### అగరాలనుండి 'నిజం గెలవాలి' కార్యక్రమం షురూ



**చంద్రగిరి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని, న్యాయాన్ని నిర్బంధించారంటూ టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి దుయ్యబట్టారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరశిస్తూ తిరుపతి జిల్లా, చంద్రగిరి సమీపంలోని అగరాల వద్ద బుధవారం ఆమె నిర్వహించిన నిజం గెలవాలి కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాలు మాట్లాడడానికి రాలేదన్నారు. నిజం గెలవాలనే పోరాటం నాఒక్కరిదే కాదనీ, మనందరిదీ అన్నారు. ఈ పోరాటం మన రాష్ట్రం కోసం, మన కోసం, మన బిడ్డల కోసం, మన భావితరాల కోసమనడంతో మహిళల నుండి విశేష స్పందన లభించింది. ఎన్టీఆర్ అంటేనే క్రమశిక్షణ, నీతి నిజాయితీ, ప్రజల్లో దేవుడని గుర్తుకొస్తుందన్నారు. ఆయన అందించిన ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అనే స్ఫూర్తితో ఎన్టీఆర్ ట్రస్ట్‌ను నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా 3 వేల మందికి ఉచితంగా విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా తిరుపతిలో వరదల సమయంలో బాధిత 49 కుటుంబాలకు నిత్యవసరాలతో పాటు, లక్ష రూపాయలు వంతున చెక్‌లు ట్రస్ట్ ద్వారా అందించడం జరిగిందన్నారు. ఎటువంటి ఆధారాలు లేకనే చంద్రబాబును అక్రమంగా, అన్యాయంగా అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్బంధించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును అరెస్ట్ చేయడం ద్వారా మానసికంగా, శారీరకంగా దెబ్బతీయాలని చూస్తున్నట్లు తెలుస్తుందన్నారు. అయితే వైఎస్సార్సీ ప్రభుత్వానికి తెలియడంలేదు చంద్రబాబు చాలా ధృఢమైన మనస్సుతో ప్రజా శ్రేయస్సు కోసం మళ్లీ మన ముందుకు వస్తారని అన్నారు. క్యాడర్‌ను ఛిన్నాభిన్నం చేయాలనుకున్నారని ఎద్దేవా చేశారు.

ఎవరిపై ఎన్నికేసులుపెట్టినా, ఎంతమందిని జైలుకు పంపినా ఇకపై పోరాటం ఆగదని తేల్చిచెప్పారు. పుంగనూరులో టిడిపి కార్యకర్తలు శ్రీకాకుళం నుండి చేపట్టిన సైకిల్ యాత్రను అడ్డుకుంటూ పార్టీ జెండాను, పసుపు చొక్కానుచించి వేయడం దారుణమన్నారు. అయితే చించిన వారికి తెలియదు టిడిపి కార్యకర్తలు ఎగసిపడే ఉత్సాహంతోమరింత ముందడుగులు వేస్తారని అన్నారు. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రపంచ స్థాయిలో గుర్తించబడి గర్వకారణంగా నిలిచిందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అంటే గంజాయి, హత్యలు, రేప్‌లు, పోలీసు కేసులు తప్ప మరేమీ లేవన్నారు. మహిళలకు రక్షణ కరువైయ్యిందనీ, మహిళలు రోడ్డుపై నడిచేందుకు సైతం భయపడుతున్నట్లు తెలిపారు. పుంగనూరులో రైతుల సమస్యలను ప్రశ్నిస్తే చంద్రబాబుపై హత్యాయత్నం కేసులు పెట్టడం దారుణమన్నారు. భారతదేశం అంటే అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన ప్రజాస్వామ్య దేశమనీ, మనకు మాట్లాడే హక్కు, నడిచే హక్కు, వ్రాసే హక్కు, రక్షణ హక్కులను గుర్తు చేయడంతో ప్రజలనుండి విశేష స్పందన లభించింది.

తెలుగువారంటే పౌరుషమని ఎన్టీఆర్ మనకు నేర్పించారనీ, ఈ ప్రభుత్వానికి ఆ గర్వం రుచి చూపిద్దామంటూ పిలుపునిచ్చారు. నిజం గెలవాలి, నిజమే గెలవాలీ అనే నినాదానికి క్యాడర్ నుండి విశేష స్పందన లభించింది. ఒకదశలో ఆమె మాట్లాడుతూ నారావారిపల్లిలోని ఇంటికివచ్చిన తనకు తమ కుటుంబంతో కలసి గడిపిన రోజులు గుర్తుకు వచ్చాయని అనడంతో కార్యక్ర >>2

## నాలుగున్నరేళ్లలో అసాధారణ అభివృద్ధి

### మంత్రులు అంబటి, తానేటి వనిత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 25, ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటిన సందర్భంలో ఏ రాష్ట్రంలో జరగనటువంటి అభివృద్ధి గత నాలుగున్నరేళ్ల కాలంలో రాష్ట్రంలో జరిగిందని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, హోంశాఖా మంత్రి డాక్టర్ తానేటి వనిత పేర్కొన్నారు. బుధవారం తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, అంగన్వాడీ సెంటర్, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జలవనరుల మంత్రి అంబటి రాంబాబుతో కలిసి హోం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జలవనరులశాఖా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. నాడు-నేడు కింద పేద కుటుంబాలకు చెందిన పిల్లలు చదువుకునే స్కూల్స్‌ను అభివృద్ధి చేయడం అభివృద్ధి కాదాఅని ప్రజలఆరోగ్యం కోసం వెల్‌నెస్ సెంటర్స్ నిర్మించడం, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం చర్యలు చేపట్టడం అభివృద్ధి కాదా అని విమర్శించే వాళ్లను ప్రశ్నిస్తున్నా అని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలు బాగా చదువుకోవాలని ఆకాంక్షతో, తమ పిల్లలను కూలి పనులకు కాకుండా స్కూల్స్‌కి >>2



దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలలో ఉత్కంఠభరితంగా సాగిన కర్రల సమరం దృశ్యం

# రక్తమోడిన దేవరగట్టు

### రింగు కర్రల సమరంలో ముగ్గురు మృతి, 84 మందికి గాయాలు

**ఆలూరు/హొళగుంద,అక్టోబరు 25,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలం పరిధిలోని దేవరగట్టులో వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్ని ఉత్సవాలు ఆదినుండి వచ్చిన ఆచారమే గెలిచింది. అధికారుల ఆదేశాలను పట్టించుకోని భక్తులతో అత్యంత ఉద్వేగంగా.. ఉత్కంఠభరితంగా సాగిన కర్రల సమరంలో దేవరగట్టు నెత్తురోడింది. విజయోత్సవంలో భాగంగా జరిగిన జైత్రయాత్రలో గట్టుపై రక్తం చిందింది. మాల మల్లేశ్వర స్వాముల కళ్యాణోత్సవ ఊరేగింపు అనంతరం జైత్రయాత్ర సింహాసనం కట్టవద్ద కాస్త రింగుకర్రలు,దివిటీలతో ఒకరినొకరు కొట్టుకున్న భక్తులు తీవ్ర గాయాలపాలయ్యారు. అక్కడి నుండి బన్ని జైత్రయాత్ర జరుగుతుండగా దేవరగట్టు ప్రాంతం వద్ద ఉన్న చెట్టు కొమ్మలు విరిగి కిందపడడంతో మొలగవల్లి కొట్టాలకు చెందిన రామాంజనేయులు అక్కడికక్కడే మృతిచెందగా మాల గణేష్‌కు తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మృతిచెందాడని వైద్యులు తెలిపారు.

అలాగే తొక్కిసలాటలో మరొకరు మృతిచెందారు. బన్ని జైత్రయాత్రలో దాదాపు84మందికి గాయాలు కాగా వీరిలో ముగ్గురు మృతిచెందగా ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. గాయాలపాలైన వారిని మెరుగైన చికిత్స కోసం ఆదోని,ఆలూరు,కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అలాగే మాలమల్లేశ్వర స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా జరిగే బన్ని ఉత్సవంలో పోలీసులు 1100మంది వచ్చి అదుపు చేసేందుకు ప్రయత్నించినా వారి ప్రయత్నాలన్నీ విఫలమై భక్తులు సాంప్రదాయా >>2



బుధవారం పోలవరం పనులను పరిశీలిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

# 'పోలవరా'న్ని పరిశీలించిన మంత్రి అంబటి

### ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం: మంత్రి

### డయాఫ్రంవాల్‌పై కొనసాగుతున్న ప్రతిష్టంభన

**పోలవరం, అక్టోబరు 25, ప్రభాతవార్త :** పోలవరం ప్రాజెక్టులో ఎగువ,దిగువ కాపర్ డ్యాం నుండి గోదావరి నీరు సిపిజి ఎక్కువ రావడం వల్ల డయాఫ్రమ్ వాల్ సమీపంలో జరుగుతున్న పనులు నత్తనడకన సాగుతున్నాయని జలవనురుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.బుధవారం పోలవరం ప్రాజెక్టులోని ఎగువ,దిగువ కాపర్ డ్యాం మధ్య జరుగుతున్న ఇసుక ఫుల్ ఫిలింగ్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డయాఫ్రమ్ వాల్‌కి సమాంతరంగా రిపేరు చేయడమా,కొత్తది నిర్మించడమా అనే దాని మీద కేంద్ర జల శక్తి నిర్ణయం తీసుకున్న తరువాత పనులు ప్రారంభవుతాయని చెప్పారు.దిగువ కాపర్ డ్యాంల మధ్య ఏరియాలో డి వాటర్ వర్క్స్ జరుగుతున్నాయని వాటర్ వర్క్స్ అనంతరం వైబ్రో కంపాక్ట్ కాంపొడ్ మొదలవుతాయని మంత్రి చెప్పారు.

గత ప్రభుత్వంలో 41.15 కాంటూరు వరుకు వేసిన అంచనాలకు నేటికి ఖర్చు పెరిగిందని తెలిపారు. దీని ప్రకారం 31.625 కోట్లరూపాయలు సిడబ్ల్యుసి రివైజ్డ్ కాస్ట్‌కి కమిటికి బిల్లును పంపడం జరిగింద న్నారు. ఈ బిల్లును క్యాబినెట్లో >>2

# 3 ప్రాంతాల్లో వైఎస్సార్సీ బస్సుయాత్ర



### ఇచ్ఛాపురం, తెనాలి, శింగనమలలో నేడు ఆరంభం

### విజయవాడలో లాంఛనంగా ప్రారంభం

### పెత్తందారీతనంపై పేదల పోరాటమే ఈ యాత్ర: మంత్రులు

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక సాధికార యాత్ర పేరుతో అధికార పార్టీ ఈ నెల26 నుంచి రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో వైఎస్సార్సీ బస్సు యాత్రను నిర్వహిస్తోంది. ఈ యాత్రకు అన్ని ఏర్పాట్లును వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వెల్లడించింది.ఈ యాత్రను గురించి వివరిస్తూ సమాచారశాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ వివరించారు. యాత్రలో అత్యంత ఆత్మవిశ్వాసంతో తమ మంత్రులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు దగ్గర వెళ్లి సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తారు. వారి అవసరమైన ఇతర కార్యక్రమాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తారు. ఉత్తరాంధ్రలో ఇచ్చాపురం, కోస్తాంధ్రలో తెనాలి నుంచి రాయలసీమలో శింగనమల నుంచి బస్సు యాత్రలు ప్రారంభమవుతాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలకు సిఎం జగన్ ప్రభుత్వం చేసిన మంచిని ఈ కార్యక్రమంద్వారా వివరిస్తారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకోవడానికి విపక్షాలు కలిగించిన ఇబ్బందులు,వాటిని అధిగమించి అమలు చేసిన సిఎం జగన్‌ను పట్టుదల గురించి తెలియజేస్తారు.ప్రతి రోజు మూడు ప్రాంతాల్లోను మూడు సభలు నిర్వహించనున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు, సమన్వయకర్త ఆధ్వర్యంలో బస్సు యాత్రలు ప్రారంభమవుతాయి. 175 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా బస్సు యాత్ర నిర్వహించనున్నారు. గురువారం నుంచి డిసెంబరు 31 వరకు మూడు ప్రాంతాల్లో బస్సుయాత్రలు కొనసాగుతాయి. రాష్ట్రంలోని అందరు మంత్రులు, శాసనసభ్యులు, ఎంఎల్‌సీలు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలకు సిఎం జగన్ ఈ బస్సు యాత్రలకు సంబంధించి మార్గనిర్దేశనం చేసారు.

బస్సు యాత్ర ద్వారా మంత్రులు, ఎంఎల్‌ఏలు, ఎంపీలు,ఇతర బాధ్యులు పభుత్వం చేసిన మంచి, సామాజిక న్యాయం,సాధికారత గురించి తెలియజేయాలని సిఎం జగన్ అన్నారు.ఆయన మాటల్లో చెప్పాలంటే ఇది బస్సు యాత్ర >>2

## తెరుచుకున్న ప్రభుత్వ బడులు

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలువులు ముగియడంతో ఎపిలో ప్రభుత్వ పాఠశాలలు బుధవారం పునఃప్రారంభమయ్యాయి. గత 11రోజులుపాటు ప్రభుత్వపాఠశాలలకు దసరా సెలవులు అమలు చేసారు.దసరా పండుగ మంగళ వారం ముగియడంతో నేడు పాఠశాలల తెరుచుకు న్నాయి.ఈ సందర్భంలో పాఠశాలల్లో విద్యార్థుల హాజరు నమోదుపై ప్రభుత్వం కీలకాదేశాలు జారీచేసింది.ఆన్‌లైన్ హాజరు విధానానికి సంబంధించి తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలను విడు దల చేసింది. విద్యార్థుల హాజరును యాప్‌లో ఉదయం 9.30గంటల్లోపు పూర్తి చేయాలని ఆదేశించింది. ఉదయం 9గంటల అయ్యేసరికి ఉపాధ్యాయులు హాజరు వేసేయాలి. ప్రత్యేక విధు లకు దరఖాస్తు చేసిన ఉపాధ్యాయులు కచ్చితంగా వెళ్లిన ప్రదేశం నుంచి మళ్లీ హాజరువేయాల్సి ఉంటుంది. సెలవు పెట్టుకునే టీచర్లు ఉదయం 9గంటలకంటే ముందే యాప్‌లో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ఈ నిబంధనలను పాటించక పోతే మెమో జారీ చేస్తారు.పాఠశాల యాప్‌ను నవీకరించినట్లు పాఠశాల విద్యా టిసెల్ వెల్ల డించింది.

## ఆ భూములు భద్రాద్రి రామునివే!

### తిరిగి ఇవ్వాలంటున్న తెలంగాణ అధికారులు

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ భూముల వివాదం మళ్లీ రాజుకుంటోంది. ఈ వివాదం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చుకు కారణమవుతోంది. ఈభూములు దేవస్థానానికే చెందుతాయని ఆలయ అధికారులు స్పష్టం చేస్తుండగా, ఎప్పటినుంచో తమ ఆధీనంలోనే ఉన్నందున వాటిపై అధికారం తమకే చెందుతుందని ఎపిలోని అల్లూరి సీతారామరాజు జిల్లా పురుషోత్తమపట్నం గ్రామస్తులు పేర్కొంటున్నారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానానికి ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటిపాక మండలం పురుషోత్తమపట్నం గ్రామ పరిధిలోని సర్వే నం.1 నుంచి 101 వరకు 886 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి రామాలయానికి కేవలం 3కి.మీ.ల పరిధిలో ఉండటంతో దేవాదాయ శాఖ అధికారులు వంద ఎకరాల్లో గోశాలల నిర్మాణం చేపట్టారు. గోశాలలు నిర్మిస్తున్న ప్రాంతంలో దాదాపు 20ఎకరాల భూమి ఆక్రమణలకు గురైందంటూ ఇటీవల భద్రాచలం రామాలయం ఇఒ రమాదేవి ఆధ్వర్యంలో కొందరు అర్చకులు, ఉద్యోగులు వెళ్లి ఆ భూమిని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేశారు. దీంతో భూమిలో సాగులో ఉన్న యూకలిప్టస్ మొక్కలను తొలగించేందుకు ప్రయత్నించిన ఇఒ, ఆలయ సిబ్బందిని పురుషోత్తమపట్నం గ్రామస్తులు అడ్డుకున్నారు.

దీంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ జరిగి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ ఘర్షణలో భద్రాచలం దేవాలయ సిబ్బంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఈవివాదం ఇలా కొనసాగుతుండగానే ఇదే గ్రామానికి చెందిన కొంత >>2



దేవరగట్టులో కర్రలతో కొట్టుకుంటున్న భక్తులు

# రక్తమోడిన దేవరగట్టు

నికే ఎక్కువగా మొగ్గు చూపడం విశేషంగా మారింది. బన్ని ఉత్సవాల సందర్భంగా పోలీసులు ఆయా గ్రామాల్లోని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినా ఫలితం లేకపోయింది. సదస్సులు మాత్రం పటాటోపంగా మిగిలాయి. చివరకు దేవరగట్టులో రక్తపాతం వరకు రావడం అనివార్యమైంది. శ్రీ మాలమల్లేశ్వర స్వాముల జైత్రయాత్రలో కర్రలు మొగలాయి యుద్ధాన్ని తలపించింది. మంగళవారం అర్ధరాత్రి దుర్గాగోపురం అంటూ ప్రారంభమైన మాలమల్లేశ్వర స్వామి జైత్రయాత్ర బుధవారం తెల్లవారుజాము వరకు ఉత్సాహభరితంగా సాగింది. అర్ధరాత్రి కాగడాల కాంతుల్లో తెల్లవారుజాము వరకు,రింగుకర్రల శబ్దంతో మారుమోగిపోయింది. ఉత్సవాల నిర్వహణ నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాలతో పాటు దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాలైన నిట్రవట్టి,బిలేహాల,విరుపాపురం,ఎల్లార్తి,సులువాయి,అరికెర,అరికెర తాండ,లింగంపల్లి,హోళగుంద తో పాటు 15గ్రామాలకు చెందిన భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. బన్ని ఉత్సవాల తిలకించేందుకు ఆంధ్రా,కర్నాటక మహారాష్ట్ర,తెలంగాణ,తమిళనాడు రాష్ట్రాల నుండి దాదాపు 2లక్షలకుపైగా భక్తులు తరలివచ్చి ఈ ఉత్సవాలను తిలకించారు. బన్ని ఉత్సవాల జైత్రయాత్ర తీవ్ర ఉత్కంఠగా మారి భక్తుల కోలాహలం మధ్య సమీపవృక్షం పాదాల కట్టమీద రాక్షసపడకు చేరుకుంది.

**మణిమల్లాసుర రాక్షసులకు గొరవయ్యల తొడ నుండి రక్తాభిషేకం :**

రాక్షసపడ వద్ద సాంప్రదాయబద్ధంగా జరుపుకునే ఖాండబీర గొరవయ్య కుడి తొడ నుండి తీసిన రక్తం సమర్పించడంతో మణిమల్లాసుర రాక్షసులు వల్లబద్దారని భక్తులు తెలియజేశారు. అనంతరం అక్కడ నుండి తెల్లవారుజామున 6.30గంటల నుండి ఎదురు బసవన్నగుడి వరకు బన్ని జైత్రయాత్ర చేరుకుంది.

**భవిష్యవాణి వినిపించిన గిరి మల్లయ్యస్వామి-ఆసక్తిగా ఎదురుచూసిన భక్తజనం :**

దసరా బన్ని ఉత్సవాల్లో చెప్పుకోదగ్గ మరో విశేషం గిరి మల్లయ్య స్వామి భవిష్యవాణి. ఈ భవిష్యవాణిలో గొరవయ్యలు కేరింతల నడుమ ఆలయ ప్రధాన అర్చకుడు గిరి మల్లయ్య స్వామి కన్నడ ప్రాంతీయ భాషలో గంగి వలదండిగే నిత్తూ నాలుక్కభాగ మాడల మూరు ఆరు..ఆరు వర్ధ..ఆదితా నాగనపల్లి పత్తి రూ.7,700లు,జొన్నలు 4,100లు పలుకుతుందని భవిష్యవాణి చెప్పడంతో గిరి మల్లయ్య స్వామిని భక్తులు చప్పట్లతో అభినందించారు. అక్కడి నుండి తిరిగి బన్ని జైత్రయాత్ర మరింత ఆకర్షణగా నిలిచింది. వేకువజామున జరిగిన కర్రల సమరంలో మరికొందరు గాయాలపాలు కావడంతో వైద్య సిబ్బంది చికిత్స అందించారు. చివరకు బన్ని జైత్రయాత్ర సింహాసన కట్ట వద్ద స్వామి వారి విగ్రహాలను ప్రతిష్టించడంతో భక్తులు చప్పట్లతో జైత్రయాత్రను విరమించుకున్నారు. దేవరగట్టు బన్ని ఉత్సవాల్లో హింసాత్మక ఘటనలు ప్రతి ఏడాది పెరిగి క్రైంరేటుతో పాటు మరణాల సంఖ్య కూడా పెరిగిపోవడంలో సందేహం ఏమీ లేదు. రాబోయే దసరా పండుగకైనా మరణాల శాతాన్ని కట్టడి చేయడంతో పాటు గాయాల సంఖ్యను కూడా భారీగా తగ్గించాలని భక్తులు ప్రత్యేకంగా కోరుతున్నారు. అర్ధరాత్రి కాగడాల వెలుతురులో ఒక వర్గం,మరో వర్గంపై కాగడాలు విసురుకోవడంతో భక్తులు చెల్లాచెదురై ఒకరినొకరు తోసుకుని గాయాలపాలయ్యారు. కళ్లు,చేతులు,మెడ,వీపు కాగడాలు కాలి గాయాలపాలైన వారు స్వామి వారి బండారు అంటించుకుని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దేవరగట్టు బన్ని ఉత్సవాల సందర్భంగా ఎస్పీ కృష్ణకాంత్,ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌లు సిసి కెమెరాపుటేజ్‌ను పర్యవేక్షించారు. కొద్దిసేపు భక్తుల కోలహలాన్ని తిలకించారు.

# నగరాలు, పట్టణాలకు మహర్దశ

ర్గత దారులను గమనించి ఎక్కడెక్కడ మరమ్మత్తులు జరపాలి,విస్తరించాలి,కొత్తవి నిర్మించాలనే అంశంపై ప్రణాళికను రూపొందించుకుని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు.ఎట్టి పరిస్ధితుల్లో వచ్చే ఏడాది మార్చి31 నాటికి ఈ పనులన్ని పూర్తి కావాలన్నారు..విజయవాడలో కృష్ణానది ముంపు రాకుండా యుద్ధ ప్రాతిపదికన రిటైనింగ్‌వాల్ నిర్మించామన్నారు.గోడకు ఇరువైపుల మురుగునీరు చేరకుండా చర్యలను తీసుకోవాలన్నారు.రిటైనింగ్‌వాల్ బండ్‌ను చెట్లు,విద్యుత్తు దీపాలతో ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దాలన్నారు. ప్లాస్టిక్‌ను ప్రభుత్వం నిషేధించినందున, క్లాత్ వైపు దృష్టి మళ్లీంచడానికి ఆర్ధిక వనరుల సమకూర్చుకునేందుకు తోడుగా నిలవాలన్నారు, జగనన్న స్మార్ట్ టౌన్ షిప్పులపై దృష్టిపెట్టాలన్నారు. నియోజకవర్గానికి ఒక టౌన్‌షిప్పు ఉండే విధంగా చర్యలుండాలన్నారు..పరిశుభ్రత,వేస్ట్ మేనేజ్‌మెంట్,ప్లాస్టిక్ నిషేధం, ప్లాస్టిక్ ప్రత్యామ్నయం. జగనన్న స్మార్ట్‌టౌన్ షిప్పులు,అర్బన్ క్లినిక్‌లు, టిడ్కో ఇళ్ళ నిర్మాణం, వాటికి కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై సిఎం జగన్మోహనరెడ్డి సమీక్షను నిర్వహించారు. విజయవాడ నగరం నుంచి విమానాశ్రయాని వెళ్లే దారికి ఇరువైపుల సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు.అంబేద్కర్ పార్కుకు వెళ్లే రోడ్లన్నింటిని అందంగా తీర్చిదిద్దాలన్నారు.వీటి తరువాత విశాఖపట్టణంలో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు.త్వరగా టిడ్కో ఇళ్లను పూర్తి చేయాలని సిఎం జగన్ ఈ సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల విషయంలో ఎంత మాత్రం అశ్రద్ధ పనికి రాదన్నారు.వర్షాల అనంతరం దారుల పరిస్ధితిని సమీక్షించుకోవాలన్నారు.పనుల విషయంలో జ్యాపం చోటు చేసుకోకూడదన్నారు. రాష్ట్రంలో వేస్ట్‌నుంచి విద్యుత్తును తయారుచేసే ప్లాంట్లు ఏర్పాటు చురుగ్గా సాగాలన్నారు. రాజమండ్రిలో వేస్ట్‌టు ఎనర్జీ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ ప్లాంట్ పరిధిలో 28 స్ధానిక సంస్ధలను కవర్ చేస్తామన్నారు.ఈ ప్లాంట్ ద్వారా 7.5 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తామన్నారు. శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోన్న యాప్ ద్వారా రోడ్లపై గుంతలు,మరమ్మత్తులు,పచ్చదనం, సుందరీకరణ, వీధిలైట్లు నిర్వహణ, పుట్‌పాత్‌లు,మురుగు కాల్వలో పూడిక తొలగింపు,భూగర్భ మురుగునీటి వ్యవస్ధల నిర్వహణ,పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు,వాటి నిర్వహణ, ట్రాఫిక్ జంక్షన్లు, వాటి నిర్వాహణంశాలపై పర్యవేక్షణకు వీలుకుదురుతుందన్నారు. రాష్ట్రంలోని 4,119 వార్డు సచివాలయాల పరిధిలో ఈ మౌలిక సదుపాయాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరగాలన్నారు.వార్డు సచివాలయాల కార్యదర్శులు తమ పరిధిలో ప్రతి రోజు ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు తనిఖీలనుచేయాలన్నారు.నగరాలు,పట్టణాల్లో నిర్మాణంలో వున్న ఫ్లైవోవర్లను,ఆర్వోబిలను సత్వరమే పూర్తి చేయాలన్నారు.అనుమతులు మంజూరైన చోట వెంటనే నిర్మాణాలను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు..పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్లు కేటాయిస్తామన్నారు.ప్రతి నియోజకవర్గంలో స్మార్ట్ టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.

# ఆ భూములు భద్రాద్రి రామునివే!

మంది వ్యక్తులు దేవాలయానికి చెందిన భూములలో ఏకంగా ఇంటి నిర్మాణ పనులను చేపట్టారు. ఈ భూములు భద్రాచలం దేవస్ధానానికి చెందుతాయనీ, వీటిలో ఎలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టడానికి వీల్లేదంటూ ఆలయ సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో తమ గ్రామానికి భద్రాచలం దేవాలయ భూములకు ఎలాంటి సంబంధంలేదని ఈ భూములపై సర్వహక్కులు తమకే చెందుతాయని పురుషోత్తమపట్నం గ్రామస్తులు బదులిచ్చారు. ఈ భూమి తమకు తరతరాలుగా వారసత్వంగా వస్తోందనీ, దీనిపై యాజమాన్య హక్కులు తమకే చెందుతాయని పేర్కొన్నారు. దీంతో భద్రాచలం దేవాలయ అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. ఏపీలోని అల్లూరి సీతారామారాజు జిల్లా పురుషోత్తమపట్నంలోని 886 ఎకరాల భూమి భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవాలయానిదేనని ఇఓ రమాదేవి స్పష్టం చేశారు. దీనికి సంబంధించి ఎపి హైకోర్టు కూడా స్పష్టమైన తీర్పు ఇచ్చిందన్నారు. అయినప్పటికీ గ్రామస్తులు ఆ భూమి తమదేనంటూ అక్రమంగా వాణిజ్య పంటలు సాగు చేస్తున్నారని ఆరోపించారు. భూమిని ఆక్రమించిన వారి వద్ద ఎలాంటి యాజమాన్య హక్కులను చూపించే పత్రాలు, పట్టా పాస్ పుస్తకాలు లేవనీ, అవన్నీ భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంపైనే ఉన్నాయని పేర్కొన్నారు. దేవాలయానికి చెందిన భూములలో గోశాల నిర్మాణం చేపడితే పురుషోత్తమపట్నం గ్రామస్తులు తమపై దౌర్జన్యానికి పాల్పడ్డారనీ, దీనిపై ఎటపాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. భద్రాచలం దేవాలయానికి ఇవి మినహా మరెక్కడా భూములు లేవనీ, ఈ భూములను వెంటనే తమకు స్వాధీనం చేయాలని ఎపి ప్రభుత్వ అధికారులకు ఈ సందర్భంగా ఇఓ రమాదేవి విజ్ఞప్తి చేశారు.



బుధవారం న్యూఢిల్లీలో వివిధ మతాచార్యుల సమావేశంలో అభివాదం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# అసాధారణ అభివృద్ధి

పంపించాలని తలచి తల్లుల ఖాతాకు రూ.15వేలు అమ్మఒడి పథకం ద్వారా ఆర్ధిక చేయూత నివ్వడం జరిగిందన్నారు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో ఆరోగ్య సర్వే నిర్వహించి, ప్రజలకు వైద్య సేవలను అందించిన ఘనత మన ప్రభుత్వం అని నిస్సందేహంగా చెప్పవచ్చునన్నారు. ఎందుకంటే ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి గుండె ఆపరేషన్స్ చేయించడం ద్వారా హార్ట్ ఎటాక్ నుంచి జీవితానికి భరోసా కల్పించారన్నారు. నేడు జగన్మోహనరెడ్డి ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కింద రాష్ట్రంలో ఉన్న అందరి ప్రజల ఆరోగ్యం పరిరక్షణ చేసే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పిల్లల విద్య, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ముఖ్యమంత్రిగా తీసుకుంటున్న చర్యలు అభివృద్ధికి నిజమైన నిదర్శనంగా మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. నేడు తాళ్లపూడి మండలంలో పలు అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం మరుపురాని ఘట్టంగా అభివర్ణించారు. స్కూల్స్ అభివృద్ధి చేశాం, వెల్‌నెస్ సెంటర్లు నిర్మించాం అని చరిత్రలో నిలిచిపోయే ఎన్నో పనులను కేవలం ఈ నాలుగున్నర ఏళ్లలో సాధ్యం చేసి చెప్పుకునేలా చెయ్యడం జరిగిందన్నారు. రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో సాధ్యం కానీ విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చెయ్యడం కేవలం జగనన్న ముఖ్యమంత్రిగా మాత్రమే సాధ్యం అవుతోందన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో ఎన్నో జలవనరుల ఎత్తిపోతల పథకాలు ఉన్నాయని, వాటి నిర్వహణ కోసం ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. పైడిపట్ల ఎత్తిపోతల పథకం కింద గూటాల పంపింగ్ స్కీం కింద వచ్చే ఆయకట్టుకు సాగునీరు అందించాలని ఇక్కడి రైతాంగం కోరికను నెరవేర్చాలని పేర్కొన్నారు. వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను చేర్చడంతో పాటు ప్రాధాన్యత భవనాలు నిర్మించి ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేశారని పేర్కొన్నారు.

# మంత్రి అంబటి

అంగీకరించిన తర్వాత రీయింబర్స్‌మెంట్ నగదు వస్తుందని చెప్పారు.ప్రస్తుతం ఈ బిల్లు క్యాబినెట్లో పెండింగ్‌లో ఉందని తెలిపారు.దీన్ని బట్టి 45.72 కోట్లుకు కాటూరు వరకు మరో పదహారు వేల కోట్లు ఖర్చు పెట్టాలని చెప్పారు.41.15 వరకు పూర్తయ్యాక మిగిలిన వాటి గురించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.పోలవరం చీఫ్ ఇంజనీరు నరసింహమూర్తి,ఎస్ ఈ సుధాకర్ బాబు,పట్టిసీమ ఎత్తిపోతల పథకం ఎస్ ఈ శామ్ ప్రసాద్, ఇఇ ఏసుబాబు,ఉన్నారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:25/10/23

DAY - SINGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 943382
2nd Prize Rs.7000/- 02094
3rd Prize Rs.3500/-
02254 03454 06995 14296 31361
32732 48520 50501 52419 59015
4th Prize Rs.200/-
1333 2216 2448 2575 4107 4614 6960
7247 8954 9274
5th Prize Rs.100/-
0621 1807 4658 5161 6335 7496 8410
8678 9322 9499
6th Prize Rs.50/-
0090 1608 2874 4111 5950 7711 9391
0235 1633 3051 4175 5966 7849 9447
0313 1681 3061 4179 5979 8209 9578
0400 1823 3117 4393 6103 8261 9610
0635 1832 3175 4526 6549 8290 9693
0714 1872 3274 4734 6597 8377 9708
0735 1897 3339 5119 6837 8385 9734
0897 1965 3373 5350 6913 8599 9744
1023 1968 3491 5423 7006 8708 9914
1049 2077 3734 5432 7123 8750 9942
1087 2106 3812 5782 7129 8893
1195 2344 3864 5837 7158 8938
1498 2532 3910 5850 7508 9051
1509 2613 3911 5854 7560 9268
1571 2692 3938 5919 7700 9319

DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 134795
2nd Prize Rs.7000/- 19875
3rd Prize Rs.3500/-
08164 14301 23171 24003 32839
44596 52358 66344 87597 91433
4th Prize Rs.200/-
0382 0823 1505 3549 4824 5350 5692
8173 8207 8668
5th Prize Rs.100/-
0778 3646 4540 5286 5490 8008 8135
8136 8180 8701
6th Prize Rs.50/-
0049 1927 3400 4719 6133 7246 9235
0096 1930 3465 4731 6225 7266 9249
0232 2090 3555 4764 6324 7355 9288
0260 2182 3731 4872 6343 7360 9618
0308 2318 3937 4886 6354 7455 9636
0415 2367 3966 5007 6686 7645 9655
0526 2489 3969 5043 6692 7830 9704
0643 2499 3995 5224 6704 8073 9746
0676 2577 4001 5303 6782 8201 9793
0782 2579 4121 5361 6839 8349 9914
1366 2672 4186 5445 6844 8464
1691 2885 4378 5547 6871 8553
1709 2959 4428 5756 7006 8720
1762 3142 4570 5766 7032 8853
1775 3311 4604 5865 7150 9079

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:25/10/23

DAY - ROSA SERIES Dr No:210
1st Prize Rs.100000/- 845870
2nd Prize Rs.7000/- 39685
3rd Prize Rs.3500/-
00693 04464 12775 15596 17867
30251 41129 68249 73893 76367
4th Prize Rs.200/-
1349 2220 5199 5614 7197 7394 8483
9004 9378 9408
5th Prize Rs.100/-
0508 0885 1118 1222 4140 5860 7029
8141 9001 9011
6th Prize Rs.50/-
0002 1491 2906 5090 6429 7330 8710
0030 1575 3059 5092 6488 7422 8836
0076 1674 3148 5192 6567 7432 9026
0102 1689 3173 5267 6571 7491 9066
0262 1937 3232 5271 6603 7503 9096
0631 1952 3305 5305 6605 7589 9198
0894 2084 3695 5438 6735 7653 9380
0919 2194 3844 5646 6736 7686 9456
0951 2246 3970 5975 6896 8106 9504
1075 2491 4365 6075 6915 8194 9808
1169 2529 4366 6097 7014 8245
1178 2627 4459 6132 7074 8339
1214 2703 4719 6139 7185 8474
1265 2709 4819 6180 7275 8668
1384 2835 5019 6346 7291 8683

DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 681654
2nd Prize Rs.7000/- 71102
3rd Prize Rs.3500/-
07380 12448 35266 48567 48691
51159 57819 67796 68385 69627
4th Prize Rs.200/-
0525 1723 4617 4793 4809 5548 6323
6854 8322 9157
5th Prize Rs.100/-
0083 0317 0816 3752 3973 5284 5466
7568 8766 8804
6th Prize Rs.50/-
0116 1598 2999 4320 5964 7081 8561
0299 1714 3025 4492 6023 7095 8689
0492 1862 3125 4664 6064 7204 8775
0588 1904 3257 4931 6110 7272 8813
0649 2217 3309 5006 6148 7365 9068
0695 2273 3390 5009 6149 7427 9357
0785 2296 3680 5065 6151 7576 9459
0814 2411 3700 5164 6490 7603 9576
0859 2466 3704 5268 6518 7766 9669
0910 2521 3833 5288 6613 7771 9787
1215 2575 3878 5481 6830 8009
1234 2643 3971 5622 6983 8051
1370 2775 4043 5721 7004 8250
1423 2942 4065 5928 7042 8258
1494 2972 4202 5957 7056 8495

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:25/10/23

DAY - THANGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 449211
2nd Prize Rs.7000/- 07930
3rd Prize Rs.3500/-
04777 08873 18229 25892 31514
34747 35039 49136 57684 68929
4th Prize Rs.200/-
0143 0638 1188 1948 4489 4964 6710
8922 9139 9429
5th Prize Rs.100/-
0975 1462 1783 2258 3732 4303 4925
6203 8293 9957
6th Prize Rs.50/-
0190 1912 3910 5465 7003 8077 9492
0296 2141 4325 5595 7086 8141 9497
0350 2306 4361 5622 7091 8236 9563
0351 2318 4448 5754 7306 8310 9588
0380 2631 4590 5806 7465 8339 9629
0571 2744 4603 6064 7551 8362 9708
0789 2779 4623 6091 7643 8367 9729
0801 2874 4691 6244 7659 8624 9736
0960 2959 4795 6517 7797 8631 9738
1112 3089 4882 6549 7838 8685 9921
1298 3417 5353 6753 7868 8702
1302 3454 5354 6791 7878 9138
1318 3636 5415 6893 7952 9355
1332 3716 5438 6946 7977 9459
1877 3863 5450 6973 8006 9468

DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.50000/- 564867
2nd Prize Rs.7000/- 30251
3rd Prize Rs.3500/-
05647 13757 30634 52394 59560
83461 91875 92411 94774 99145
4th Prize Rs.200/-
0178 0566 0574 0658 1780 3996 4096
4166 5533 9193
5th Prize Rs.100/-
0298 0735 2335 2487 3692 4330 5664
9330 9495 9784
6th Prize Rs.50/-
0009 1195 3058 4567 5663 7268 9076
0094 1214 3071 4708 5698 7404 9186
0133 1352 3178 4722 5796 7407 9293
0210 1612 3342 4758 5902 7475 9295
0383 1631 3362 4776 6185 7549 9367
0395 1651 3371 4839 6224 7623 9420
0425 1652 3687 4903 6686 7730 9514
0465 1768 3834 4956 6745 7941 9596
0660 1803 3839 4973 6853 7996 9821
0666 2184 3923 5003 6873 8065 9897
0746 2663 4239 5061 6899 8180
0855 2750 4278 5064 6916 8249
0988 2792 4378 5089 6983 8373
1144 2804 4386 5336 7049 8537
1165 2835 4544 5512 7136 9014

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:25/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210
1st Prize Rs.50000/- 153190
2nd Prize Rs.7000/- 62499
3rd Prize Rs.3500/-
01900 15742 19386 37641 40110
62220 65517 65636 70208 93704
4th Prize Rs.200/-
1092 3095 3193 4028 5118 6850 7524
8933 9157 9801
5th Prize Rs.100/-
0696 0710 3029 3157 3754 4100 5851
8062 8350 8923
6th Prize Rs.50/-
0087 1591 2979 4374 5896 7247 9347
0104 1693 3115 4379 6147 7444 9434
0108 1875 3186 4486 6201 7564 9530
0196 1928 3260 4531 6231 7702 9531
0254 1929 3284 4535 6245 7894 9585
0362 1987 3486 4909 6261 8184 9698
0377 2262 3488 4923 6270 8305 9756
0389 2263 3515 4969 6281 8311 9760
0402 2436 3606 5008 6286 8552 9841
0428 2653 3632 5042 6441 9075 9875
0692 2785 3842 5175 6457 9235
0770 2833 3866 5214 6505 9239
0807 2853 3875 5700 7087 9243
0828 2897 4205 5780 7100 9265
1577 2933 4265 5824 7173 9317

DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 153481
2nd Prize Rs.7000/- 68439
3rd Prize Rs.3500/-
14071 31710 32145 37082 44128
55234 63327 67386 78448 98276
4th Prize Rs.200/-
1175 1728 4547 5449 5965 6122 7075
7547 7867 8657
5th Prize Rs.100/-
3213 3221 5130 5181 6114 6549 6924
8000 8300 8947
6th Prize Rs.50/-
0060 1514 2697 4613 5687 7063 9020
0224 1544 2730 4662 5905 7108 9155
0462 1545 3106 4743 6031 7230 9168
0468 1612 3118 4784 6045 7527 9184
0542 1618 3342 4796 6167 7566 9272
0759 1631 3386 4886 6219 7783 9281
0842 1839 3408 4955 6236 7950 9340
0859 1951 3544 4956 6318 8344 9556
0887 2142 3548 5024 6320 8469 9760
1014 2182 3587 5127 6352 8549 9806
1182 2188 3617 5549 6377 8564
1195 2311 3722 5600 6425 8758
1244 2519 3978 5638 6492 8805
1414 2536 4070 5667 6593 8905
1442 2673 4410 5682 6902 8951

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:25/10/23

DAY - KUMARAN SERIES Dr No:210
1st Prize Rs.50000/- 623190
2nd Prize Rs.7000/- 32217
3rd Prize Rs.3500/-
27785 37736 41039 41296 53418
65051 82359 83367 90601 97616
4th Prize Rs.200/-
1405 1534 1981 3101 4678 5861 6469
7083 7456 7776
5th Prize Rs.100/-
1443 2028 4839 5707 6652 6689 7321
7506 8045 8649
6th Prize Rs.50/-
0222 2109 3099 4427 6280 7078 8804
0539 2165 3105 4585 6311 7444 8995
0719 2212 3130 4822 6354 7457 9044
0860 2215 3157 5048 6433 7638 9138
0899 2422 3294 5081 6487 7694 9405
0936 2500 3358 5194 6495 7727 9450
0992 2521 3443 5508 6572 7824 9601
1006 2566 3518 5512 6716 7962 9634
1552 2671 3589 5563 6720 8246 9851
1690 2685 3607 5572 6724 8367 9993
1887 2793 4032 5783 6801 8452
1912 2795 4194 5823 6841 8492
1958 2847 4315 6091 6848 8594
2014 3049 4395 6098 6894 8723
2063 3062 4398 6159 7058 8730

DAY - VISHNU SERIES Dr No:210
1st Prize Rs.50000/- 776842
2nd Prize Rs.7000/- 62740
3rd Prize Rs.3500/-
02893 11909 12038 17981 24782
55435 76159 78268 78747 82349
4th Prize Rs.200/-
1652 2987 3355 3461 4963 5314 5754
6994 7616 9022
5th Prize Rs.100/-
0663 1326 1468 2336 3826 7131 8752
8998 9091 9452
6th Prize Rs.50/-
0052 1312 2380 4061 5578 7641 8979
0143 1374 2388 4141 5661 7742 9176
0174 1461 2605 4246 5691 7762 9197
0289 1588 2610 4342 5702 7763 9371
0301 1631 3207 4350 5895 7776 9406
0330 1806 3219 4430 5909 8133 9662
0416 1875 3263 4452 6123 8173 9672
0666 1967 3439 4478 6553 8326 9731
0713 1986 3604 4480 6736 8363 9744
0808 2022 3658 4628 6793 8434 9890
1137 2102 3666 5113 6867 8538
1169 2131 3755 5381 6948 8601
1174 2178 3757 5442 6958 8678
1239 2314 3798 5472 7006 8871
1240 2355 4023 5575 7589 8911

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:25/10/23

SWARNALAXMI SERIES Dr No:210
1st Prize Rs.50000/- 532547
2nd Prize Rs.7000/- 98815
3rd Prize Rs.3500/-
19352 21989 32979 43493 54471
54898 65740 76324 87316 87886
4th Prize Rs.200/-
0452 1032 1139 1619 1699 2264 4725
6725 7845 9571
5th Prize Rs.100/-
1277 1493 2474 4651 5950 7345 7725
9101 9684 9776
6th Prize Rs.50/-
0031 1560 2877 4631 6373 7813 9442
0165 1638 3385 4669 6497 7819 9551
0233 1685 3441 4691 6654 7863 9669
0393 1697 3443 5065 6681 7911 9671
0410 1707 3470 5188 6787 8016 9699
0486 1756 3520 5404 7026 8104 9740
0573 1783 3548 5415 7048 8338 9779
0746 1810 3556 5707 7178 8459 9822
0766 2070 3651 5752 7298 8576 9892
0844 2086 3655 5925 7340 8698 9948
0976 2160 3989 6077 7349 8752
1152 2465 4055 6166 7386 8940
1163 2516 4222 6261 7409 9031
1239 2561 4356 6319 7705 9081
1537 2663 4479 6327 7724 9336

DAY - LION SERIES Dr No:69
1st Prize Rs.50000/- 929219
2nd Prize Rs.7000/- 86975
3rd Prize Rs.3500/-
18847 29917 31790 42255 53148
64511 64805 75891 86326 97615
4th Prize Rs.200/-
2382 2719 3048 5073 6742 7302 7304
7584 7911 8393
5th Prize Rs.100/-
0403 2337 3245 4053 4348 4503 6079
7359 8751 9081
6th Prize Rs.50/-
0120 1821 3164 4562 5931 6688 8361
0180 1887 3225 4685 5950 6862 8570
0290 1905 3418 4734 5974 7297 8720
0497 2005 3425 4940 6026 7308 8727
0560 2169 3458 5171 6029 7399 9169
0843 2227 3471 5288 6101 7549 9269
0916 2292 3699 5364 6133 7719 9534
0946 2339 3728 5490 6215 7775 9714
1355 2380 3797 5637 6231 7904 9752
1372 2410 3932 5643 6249 7927 9981
1547 2448 3934 5645 6330 7992
1617 2627 4175 5666 6374 8127
1687 2838 4206 5673 6468 8174
1696 2871 4317 5710 6469 8185
1818 3059 4513 5832 6502 8186

# వైఎస్సార్సీ బస్సుయాత్ర

మాత్రమే కాదన్నారు.సామాజిక న్యాయయాత్ర.పేద వారికి జరిగిన మంచిని వివరించే యాత్రన్నారు.బస్సు యాత్రలో పార్టీ శ్రేణులు పాల్గొనాలన్నారు.రాష్ట్రంలో జరిగిన మంచి గురించి ప్రజలకు చెప్పాలన్నారు. బస్సుయాత్రకు దాదాపు అనుసరణగానే నవంబర్ 1 నుంచి వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని చేపడతామని సిఎం జగన్ తెలిపారు. ఈ కార్యక్రమం డిసెంబరు 10 వరకు కొనసాగుతుంది. తొలి షెడ్యూల్‌నసు అనుసరించి యాత్ర ఇలా సాగుతుంది. ఉత్తరాంధ్రలో ఈ నెల 26 ఇచ్ఛాపురంలో యాత్ర ప్రారంభమవుతుంది. 27న గణపతిపురం, 28న భీమిలి, 30 పాడేరు,31 ఆముదాలవలస,నవంబరు1 పార్వతీపురం, నవంబర్1న మాడుగుల,2న నరసన్నపేట, నవంబర్ 3న శృంగవరపుకోట, 4న గాజువాక,7న రాజం,8న సాలూరు,9న అనకాపల్లి వరకు కొనసాగుతుంది. కోస్తాంధ్రలో 26న తెనాలిలో ఆరంభమవుతుంది.27న నరసాపురం,28న చీరాల,.30న దెందులూరు,31 నందిగామలో కొనసాగుతుంది.నవంబర్1న కోటపేట,2న అవనిగడ్డ,3న కాకినాడ రూరల్, 4న గుంటూరు తూర్పు, 6న రాజమండ్రి రూరల్,7న వినుకొండ, 8న పాలకొల్లు,9న పామర్రులో బస్సు యాత్ర సాగుతుంది.రాయలసీమ ప్రాంతంలో అక్టోబరు26న శింగనమల నుంచి బస్సుయాత్ర ఆరంభమవుతుంది.తిరుపతి అక్టోబర్27న, ప్రొద్దుటూరు,అక్టోబరు28న ఉదయగిరి అక్టోబరు30న,ఆదోని అక్టోబరు31, కనిగిరి నవంబర్1, చిత్తూరు నవంబరు2న, శ్రీకాళహస్తి, నవంబర్3న, ధర్మవరం నవంబర్4న, మార్కాపురం నవంబరు 6న, ఆళ్లగడ్డ నవంబర్7న, నెల్లూరు గ్రామీణం నవంబర్8న, నవంబరు 9న తంబళ్లపల్లెలో బస్సుయాత్ర సాగుతుంది. ఆయా జిల్లాల్లో పార్టీనేతలు, కార్యకర్తల ఉత్సుకతను బట్టి ఎక్కడిక్కడ బస్సు యాత్రల ముందుకు సాగుతాయి.ఇక ఈ బస్సుయాత్రను విజయవాడ(తాడేపల్లి) వైఎస్సార్సీ కార్యాలయం నుంచి లాంఛనంగా మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగు నాగార్జున,జోగి రమేష్,మాజీ మంత్రి కొలుసు పార్ధసారధి ప్రారంభించారు.

ఈ సందర్భంగా సిఎం జగన్ సామాజిక పరివర్తన తీసుకుని రావడంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాలకు అత్యంత ప్రయోజనం జరిగిందన్నారు.సామాజికక అభ్యున్నతికి బీసీలను వెన్నెముకగా సిఎం జగన్ భావిస్తున్నారన్నారు.ప్రభుత్వం సంక్షేమానికి చేపట్టిన కార్యక్రమాలను వివరించే దిశలో ముందుకు సాగుతుందన్నారు.రాష్ట్రంలో పెత్తందారులకు,పేదలకు రానున్న ఎన్నికల్లో యుద్ధమన్నారు.తాము పేదల పక్షాన నిలిచామన్నారు. సిఎం జగన్ వచ్చే ఎన్నికల పేదల ప్రతినిధిగా నిలిచారన్నారు.వచ్చే ఎన్నికల్లో పేదలదే ఘన విజయం అన్నారు.బస్సుయాత్రల ఉద్దేశం అదేనన్నారు.ఎంఎల్ఏ కళావతి, ప్రభుత్వ సలహాదారు జియా ఉద్దీన్,వైకాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షుడు హనుమంతునాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# న్యాయాన్ని నిర్బంధించారు..

మంలో మహిళ ఒకరు కంటతడి పెట్టడం కనిపించింది. నారా లోకేష్ చేపట్టిన యువగళ యాత్రను అడ్డుకోవడంలో కుర్చీలను, మైకులను తీసుకెళ్లిపోయారంటూ ధ్వజమెత్తారు.

**మీ వెంటే మేమంతా.. పులివర్తి నాని**

రాష్ట్రంలో సాగుతున్న సైకో ప్రభుత్వ అక్రమాలపై మీరు చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమానికి మీ వెంటే మేమంతా వున్నామని టిడిపి చంద్రగిరి ఎంఎల్ఏ అభ్యర్ధి పులివర్తి నాని అన్నారు. తిరుమల శ్రీవారి దర్శనానికి ఒంటరిగా వెళ్లినమీరు సరిగ్గా 7 నెలల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం చేసి కుటుంబంతో కలసి దర్శనం చేసుకొనే వరకు తమ పోరాటం ఆగదన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాడు చంద్రగిరిపై దృష్టి సారించి వుంటే ఎంఎల్ఏగా గెలిచే వారా అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్ట్‌పై ఫోటోలను, వీడియోలను సామాజిక మాధ్యమాలలో పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. 2024 ఎన్నికలలో చంద్రగిరిలో టిడిపి విజయంతో రాయలవారి కోటపై టిడిపి జెండా ఎగరాలని పిలుపు నివ్వడంతో మహిళలు, కార్యకర్తల నుండి విశేష స్పందన లభించింది.

**మహిళల రక్షణకు ప్రత్యేక చట్టంపై మొదటి సంతకం: పులివర్తి సుధారెడ్డి**

రాష్ట్రంలో మహిళలను ఎవరైనా అవహేళనచేసినా, అవమానించినా, తప్పుడు కేసులు పెట్టినా వెంటనే శిక్షించే విధంగా చట్టం తీసుకురావాలని టిడిపి నాయకురాలు పులివర్తి సుధారెడ్డి సభా ముఖంగా నారా భువనేశ్వరికి వినతి చేశారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన మన పెద్దాయన మొదటి సంతకం మహిళల రక్షణ ఫైల్‌పై పెట్టాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రులలో ఒకరికీ కుమార్తెగా, మరొకరికి భార్యగా, రాష్ట్ర మంత్రికి తల్లిగా విశిష్ట సేవలందించిన నారా భువనేశ్వరి ప్రారంభించిన నిజం గెలవాలి కార్యక్రమానికి మహిళలంతా అండగా నిలుస్తామన్నారు.

**సేవా కార్యక్రమాలను చెప్పుకోని మహనీయులు నారా భువనమ్మ**

ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించి ఎంతో మందికి అందిస్తున్న సేవలను సైతం చెప్పుకోని మహనీయురాలు మన భువనమ్మ అంటూ టిడిపి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి సునీత కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్ అన్యాయాలను, అక్రమాలను, ప్రజల్లోకి తీసుకెళ్ళడాన్ని సహించలేని సైకో చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినట్లు దుయ్యబట్టారు. చంద్రబాబు ఇంటికి తాళ్లు కట్టారు, రౌడీలను పంపించారు, పుంగనూరులో అయితే ఏకంగా హత్యాయత్నం కేసులు పెట్టారు. చివరికి ఏ విధంగానూ సాధించలేమని తలచి పిరికిపంద చర్యలద్వారా ఎటువంటి ఆధారాలులేని కేసులో అరెస్ట్ చేశారని ధ్వజమెత్తారు. ఈ నేపధ్యంలో జైల్లో తన భర్తకు అందిస్తున్న సేవల పట్ల ఆవేదన చెందిన భువనమ్మపై వైసిపి కుక్కలు మొరుగుతున్నాయంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎటువంటి రాజకీయ ప్రవేశం లేని భువనమ్మకు మనమంతామద్దతుగానిలిచి చంద్రబాబు కడిగినముత్యంలా వచ్చేవరకు పోరాటం చేద్దామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-10-2023, గురువారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
ద్వాదశి ఉ.9.44, త్రయోదశి ఉ.6.42,
పూర్వాభాద్ర ఉ.11.26,
వ.రా.8.13-9.41,
దు.ఉ.9.55-10.41, 2)మ.2.33-3.22
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. పాత బాకీలు వసూలు అవుతాయి.

**వృషభం :** కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకొంటారు. వస్తులాభం.

**మిథునం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. స్వల్ప ధనలాభం.

**సింహం :** ఆర్ధిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**కన్య :** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**తుల :** సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థికపరమైన లాభాలు ఉంటాయి.

**వృశ్చికం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు :** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకొంటారు. సాంకేతిక విద్యావకాశాలు.

**మకరం :** పెట్టుబడులలో స్వల్ప లాభాలు పొందుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**కుంభం :** పెద్దల సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. బ్యాంక్ రుణాలు లభిస్తాయి.

**మీనం :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. విదేశీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కెం, హైదరాబాద్



బుధవారం మీడియాతో జ×సే×-టిడిపి నాయకులు

## వైఎస్సార్సీ అరాచక పాలనపై జనసేన-టిడిపి ఐక్య పోరాటం

**కాకినాడ సిటీ, అక్టోబరు 25, ప్రభాతవార్త :** వైఎస్సార్సీ ప్రభుత్వ అరాచక పాలనపై పోరాటమే లక్ష్యంగా జనసేన- టిడిపి తెలుగుదేశం పార్టీలు కలిసి ఐక్య ఉద్యమాలు చేసేందుకు తమ అదిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు ఆ పార్టీల నాయకులు స్పష్టంచేశారు. బుధవారం స్థానిక హెలికాన్ టైమ్స్ హోటల్లో టిడిపి కాకినాడజిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, కాకినాడ సిటీ ఇంచార్జ్ వనమాడి కొండబాబు, జనసేన కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్, పెద్దాపురం ఇంచార్జ్ తుమ్మలబాబు, విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తమ నాయకుడు చంద్రబాబు అక్రమ అరెస్టుకు ముందే జనసేన-టిడిపిలు కలిసి అరాచక పాలనపై పోరాటం చేస్తామని చెప్పామని ఈలోగా చంద్రబాబుని అక్రమ నిర్బంధం చేశారన్నారు. వెంటనే జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ రాజమండ్రిలో తన నిర్ణయం ప్రకటించి వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా జనసేన-టిడిపిలు కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ పిలుపు మేరకు సోమవారం పవన్ కల్యాణ్, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్‌లు రాజమండ్రిలో మొదటి సమావేశం నిర్వహించారని ఆసమయంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న రెండు పార్టీల నాయకులు కార్యకర్తలతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించాలని దానికి అనుగుణంగా ఈనెల 29వ తేదీ ఆదివారం కాకినాడ వేదికగా సమావేశం ఏర్పాటు చేయను న్నట్లు టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ తెలియజేశారు.

## రాష్ట్ర భవిష్యత్తు దర్శన్ ప్రణాళిక-27 డిసెంబరు మాసాంతానికల్లా సిద్ధం

### నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి వి.రాధా



**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** నీతి ఆయోగ్ సహకారంతో వికసిత్ భారత్ -2047లో భాగంగా రాష్ట్ర భవిష్యత్తు దర్శనం (విజన్) ప్రణాళిక-27ను ఈ డిసెంబరు మాసాంతానికి కల్లా సిద్ధం చేసేందుకు రాష్ట్ర ఉన్నత అధికారులు కార్యచరణ సిద్ధం చేస్తున్నారు. ప్రాథమిక, ద్వితీయ,సామాజికరంగాల వృద్ధి వ్యూహంతో ఆయా శాఖ దృక్కోణ ప్రణాళికలను రూపొందించేందుకు అవసరమైన మార్గదర్శకాలు.,సూచనలు,సలహాలను నీతి ఆయోగ్ అధికారులు రాష్ట్ర అధికారులు నీతి ఆయోగ్ అధికారులు రాష్ట్ర అధికారులకు అందజేసారు. నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో వికసిత్‌భారత్‌పై మూడు రోజుల కార్యశాల బుధవారం ఆరంభమైంది. నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి వి.రాధా అధ్యక్షతన జరిగిన తొలిరోజు వర్క్‌షాపులో ఆమె అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ దేశంలోని పౌరు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం అందజేయాలన్నారు.వారికి సాధికారత కల్పించడంతో పాటు ఆధునిక భారతదేశ నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో కేంద్రం ప్రభుత్వ వికసిత్ భారత్-2047 కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రణాళికా శాఖ కార్యదర్శి ఎం.గిరిజాశంకర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 కార్యక్రమం అమలులో భాగంగా ప్రాథమిక, ద్వితీయ, సామాజికరంగాల్లో వ్యూహాత్మకమైన వృద్దిని సాధించేందుకు అవసరమైన వ్యవసాయం, పశుసంవర్ధకం, డైరీ.ఫిషరీస్, ఉద్యానం,సెరికల్చర్ మార్కెటింగ్, సహకారసంఘాలు ఇతరత్రా వ్యూహాత్మక వృద్ధిని సాధించేందుకు అవసరమైన దృక్కోణ ప్రణాళికలన రూపొందిసస్తున్నట్లు ఆయన తెలిపారు.శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి, ఆరోగ్యశ్రీ ట్రస్టు సిఇఒ హరీందర్ ప్రసాద్, ఎపి వైద్య విద్యా డైరెక్టర్ డా.నర్సింహం, పౌరసరఫరాల శాఖ అదనపు సంచాలకులు కె.రంగకుమారి, నీతి ఆయోగ్ సలహాదారులు సీహెచ్ పార్ధసారధిరెడ్డి, పబ్లిక్ పాలసీ నిపుణులు అమిత్ర్ పాల్ కౌర్, సీనియర్ కన్సల్టెంట్ శైలీ మణికర్, బోస్టెన్ కన్సల్టెంట్ గ్రూపు డైరెక్టర్ అంకష్ వధేరా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బొంతు వలస ఘాట్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### విహారయాత్రకు వెళ్లి తిరుగు ప్రయాణంలో విషాదం

### అదుపుతప్పి బోల్తా పడ్డ వ్యాన్

### ఇద్దరు మృతి, అయిదుగురికి తీవ్ర గాయాలు

### కేసు నమోదు చేసిన ఎస్ఐ అప్పలసూరి

**గూడెంకొత్తవీధి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** బొంతువలస ఘాటీ రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. విహారయాత్ర కాస్త విషాదయాత్రగా మారి ఇద్దరినీ బలికొంది. వివరాల్లోకి వెళితే రాజమహేంద్రవరం ప్రాంతానికి చెందిన రెండు కుటుంబాల బృందం విహారయాత్రకు బయలుదేరి పలు పర్యటక కేంద్రాలను సందర్శించారు. వివిధ ప్రాంతాల ప్రకృతి అందాలను తలకించిన ఆ కుటుంబాలు సంతోషంగా తిరుగు ప్రయాణమయ్యారు. ఇంతలోనే ప్రమదం వారిని విషాదంలో ముంచింది. వాహానం అదుపుతప్పి చెల్లా చెదురుగా పడిపోయారు. ఈ ప్రమాదంలో సాయి తేజ (22) అనే యువకుడు దుర్మరణం చెందాడు. మిగిలిన ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన గాయాలు తగిలిన వారికి స్థానికుల సహాయంతో ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇంతలో వ్యాన్‌లో ఉన్న మరో వ్యక్తి కనిపించకపోవడంతో ప్రమాదం సంభవించిన తర్వాత పారిపోయి ఉండవచ్చని అందరూ భావించారు. ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ రావడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు కొందరి దాతల సహాయంతో ప్రమాద ఘటనా స్థలానికి చేరుకుని వెతికే ప్రయత్నం చేస్తుండగా ప్రమాదం జరిగిన స్థలానికి 50 మీటర్ల దూరంలో మద్దేసు నానిబాబు (38) విగత జీవిగా పడి ఉండటాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి కన్నీరు మున్నీరుగా విలపించారు. అన్ని తానై తమకు చూసుకునే కుమారుడు ప్రాణాలు కోల్పోవడాన్ని ముసలి వాళ్లయిన ఆ తల్లిదండ్రులు తట్టుకోలేక తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వారు భావోద్వేగానికి లోనవుతున్న తీరు అందరిని కలిచి వేసింది. తమకు దిక్కైన కుమారుడు మరణించడం తమకు తీరని లోటని ఆ కుటుంబ సభ్యులు ఆదేవన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద ఘటనపై దర్యాప్తు చేపడుతున్నామని జీకే వీధి ఎస్ఐ అప్పల సూరి తెలిపారు.

## తెలంగాణలో అభివృద్ధే బిఆర్ఎస్‌ను గెలిపిస్తుంది

### మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం ఏర్పాటు

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే వెంకటేష్



**తిరుమల,అక్టోబరు 25ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధే మళ్లీ బిఆర్ ఎస్‌ను గెలిపిస్తుందని, మూడవసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ ప్రభుత్వం ఏర్పాటుచేస్తారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎంఎల్ఎసి ప్రభాకర్‌రావు జోస్యం చెప్పారు. ప్రతిపక్షాలు ఎన్ని కుయుక్తులు చేసినా వచ్చేది బిఆర్ఎస్ అని అన్నారు. బుధవారం ఉదయం తెలంగాణా ప్రజా ప్రతినిధులు తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎంఎల్ఎసి ప్రభాకర్‌రావు,మాజీ మంత్రి వినోద్‌కుమార్ శ్రీవారిని దర్శించుకున్నారు.టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అన్నప్రసాదానికి విరాళమిస్తే దాతపేరున వడ్డింపు

### ఒకరోజు వ్యయం రూ.38లక్షలు



**తిరుమల,అక్టోబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు రావాలని తిరుమల తిరుపతి దేవస్థానం పిలుపునిచ్చింది. ఈ పథకం క్రింద దాత ఒకరోజుకు 38లక్షలు రూపాయలు విరాళాలిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తామని తెలిపారు.తిరుమలకొండపై భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం లోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం 8లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 15లక్షలు, రాత్రి భోజనం కోసం 15లక్షలు రూపాయలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.విరాళం అందించే దాత పేరు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు ఒకరోజు ఇక్కడ అన్నప్రసాదాలు వడ్డించే అవకాశం ఉంది.

**తిరుమలలో అన్నప్రసాదాలు ప్రాంతాలు:**

దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రదాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10.30 గంటల వరకు చక్కెర పొంగలి, చట్నీ,అన్నం, కూర,సాంబారు,రసం ,మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్నప్రసపాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

## జగనన్న పథకాలను జనం మరువరు

### మళ్లీ జగనన్నే సిఎం కావాలని కోరుకుంటున్నారు

### గడప గడపకు కార్యక్రమాల్లో ఎంఎల్ఎ



గడప గడపకు మీ ప్రభుత్వం కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంఎల్ఎ బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబరు 25 ప్రభాతవార్త:** 'నాలుగున్నర సంవత్సరాల్లో ఎన్నో కష్టాలు,ఎన్నో నష్టాలు,ఎదురు దెబ్బలు, ప్రతిపక్షాల విమర్శలు ఎదురైనా వెన్ను చూపని ధీరుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. బుధవారం ఆయన 6వ వార్డు నల్లగంగమ్మ ఆలయం నుంచి గడప గడపకు జనన్న ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తిని సమస్యల్లేని మున్సిపాలిటిగా తీర్చి దిద్దుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జగనన్న సహకారంతో ఎంతో కాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలకు పరిష్కారం లభించిందన్నారు.ముఖ్యంగా ఆలయాభివృద్ధితో పాటు ఎన్నో సంవత్సరాలు కోర్టు మెట్లు ఎక్కిన హిందూ శ్మశానాన్ని అత్యాధునిక సదుపాయాలతో నిర్మించామన్నారు. ఇక కైలాసగిరికి అందంగా రూ.22కోట్లతో రోడ్డు నిర్మించాము. భక్తుల సౌకర్యార్థం రూ.12కోట్లతో అతిధి గృహాలను నిర్మించాము. కైలాసగిరులను అందంగా తీర్చి దిద్దుటకు అతిధి గృహాల వద్దకు భక్తులు చేరుకొనుటకు చక్కటి సిమెంటు రోడ్లను వేయించామని వివరించారు. మాస్టర్ ప్లాన్ కూడా త్వరలో అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఏ ప్రతి పాదన సిఎం వద్దకు తీసుకెళ్లినా పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తికి సంబంధించి ముఖ్యమంత్రి నో అని చెప్పె ప్రసక్తే లేదన్నారు. విభజన రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమానికే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రాధాన్యత ఇచ్చారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి వివరించారు. ఆర్థిక ఇబ్బందులున్నా నిరుపేదలకు ఇచ్చిన హామీ మేరకు క్రమం తప్పకుండా నిధులు అందిస్తున్నారని వివరించారు.రాష్ట్ర ఖజానాను ఘనత వహించిన దేశం నాయకుడు నారాచంద్రబాబునాయుడు ఖాళీ చేసి పోతే నిరుపేదల అభ్యున్నతి ఎలా సాధ్యమౌతుందని ప్రశ్నించారు. అయినా తిప్పలు పడి నిరుపేదలకు ఇచ్చిన వరాలను అమలుచేస్తున్న 'కనిపించే దేవుడు జగనన్న' అన్నారు.

రైతులకు ఇచ్చిన వరాన్ని అమలు చేసారు. ఇక విద్యార్థులకు విద్యాదీవెన, ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలకు దీటుగా తీర్చి దిద్దుటకు కంకణం కట్టుకొని బాగు చేసారన్నారు. ఇక మైనారిటిలకు సకల సదుపాయాలు కల్పించారన్నారు. కరోనా కాలంలో నిరుపేదలను ఆదుకున్న ఒకే ఒక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలోని నిరుపేదలను ఆదుకొనుటకు పథకాలు రూపొందించి వారి ఖాతాల్లో సరాసరి నిధులు అందిస్తున్న పారదర్శక ముఖ్యమంత్రి దేశంలో మరోకరు లేదన్నారు.ప్రభుత్వం అందించే పథకాల్లో దళారుల ప్రమేయం లేకుండా లబ్దిదారుల ఖాతాలకు సరసరి నిధులు జమ చేసిన జన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు.ఇలా ఒకటేమిటి నాలుగున్నర సంవత్సరాలుగా చెప్పుకోలేనన్ని పథకాలను నిరుపేదల కోసం రూపొందించి విన్నూత్నంగా అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు.

**పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి:**

నాలుగున్నరేళ్ల పాటు విన్నూత్న పథకాలతో ప్రజారంజకంగా పరిపాలిస్తున్న జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులు, వాలంటీర్ల మీద ఉందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించారన్నారు.

ఈ విషయం లబ్దిదారులను చైతన్య పరచాలని సూచించారు.మళ్ళీ జగన్మోహన్‌రెడ్డికే అవకాశం కల్పించాలని నిరుపేదల జీవితాల రూపు రేఖలు మార్చేస్తారని వివరించాలన్నారు. ఇక్కడ కార్యక్రమాలను ధర్మకర్తల మండలి సభ్యుడు బుల్లెట్ శ్యాం ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్ఏతో పాటు జనార్ధన్‌రావు పవార్, మాజీ మున్సిపల్ చైర్మెన్లు మ్యాగీక్లారా, ముత్యాల పార్థసారధి ధనలక్ష్మి,బుల్లెట్ శ్యాం, హరినాయుడు, శివకుమార్ యాదవ్,గోరా, పఠాన్ ఫరీద్‌ఖాన్,సాగిరాబీ, రుషేంద్రమణి తదితరులు పాల్గొన్నారు.



## 43వ రోజు కొనసాగిన టిడిపి ఆందోళన

### రాక్షస పాలనను తరిమికొట్టాలంటూ నిరసన

**అమరావతి, అక్టోబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ, టిడిపి శ్రేణుల నిరసనలు 43వ రోజు కొనసాగాయి... తంగిరాల సౌమ్య నందిగామ పల్లగిరి కొండపై పట్టణ టిడిపి కౌన్సిలర్లు, టిడిపి నేతల బృందంతో కలిసి శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. చంద్రబాబుకు మద్దతుగా తణుకుపట్టణంలో కోర్టు ఎదుట పార్టీ ఇన్‌చార్జి అరిమిల్లి రాధాకృష్ణ నిరాహార దీక్ష చేపట్టారు.. పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి మునిసిపల్ జిల్లా కేంద్రంలో టిడిపి నాయకులతో కలిసి సత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ చంద్రబాబుకు మద్దతుగా రోడ్లను శుభ్రవం చేస్తూ నిరసన తెలిపారు.. చంద్రబాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం టిడిపి ఎస్సీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు చేపట్టిన ప్రజా స్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర కనిగిరి నియోజకవర్గానికి చేరుకోగా, కనిగిరి టిడిపి కార్యాలయంలో దళితుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కనిగిరి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ ఆధ్వర్యంలో 'సైకో పోవాలి సైకిల్‌రావాలి' అంటూ వినూత్న కార్యక్రమం నిర్వహించారు. దసరాలో రాక్షస సంహారం జరిగినట్టుగా ఎపిలో రాక్షస పాలనను తరిమికొట్టాలని సైకో పాలన పేరుతోఉన్న కరపత్రాలను దహనం చేసి నిరసన తెలిపారు.

## 1896 పశు సంవర్ధకశాఖ సహాయకుల పోస్టులు

### మంత్రి డాక్టర్ సిదిరి

### డిసెంబరు నాటికి నియామకాలు పూర్తి



**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** నిరుద్యోగ యువతీ, యువకులకు సిఎం జగన్ ఆదేశాలతో దసరా,దీపావళి శుభాకాంక్షలతో శుభవారం చెబుతున్నట్లు పశుసంవర్ధశాఖ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు స్పష్టం చేసారు.ఆమేరకు ఆయన ఒక ప్రకటన తన కార్యాలయం నుంచి విడుదల చేస్తూ 1896 మందిని పశు సంవర్ధకశాఖ సహాయకులుగా నియమిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన నియామక సంబంధిత పరీక్షలు డిసెంబర్ 2023 రెండవ వారంలో నియామక సంబంధిత పరీక్షలు నిర్వహిస్తారు.పూర్తి పారదర్శకంగా పశుసంవర్ధక సహాయకుల నియామకం జరుగుతుందన్నారు.రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఉపాధిని కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే మొదటి విడుతలో 3.033 పశుసంవర్ధక సహాయకులను,రెండవ విడుతలలో 1,169 పశు సంవర్ధక సహాయకులను మొత్తంగా 4,652 పశుసంవర్ధక సహాయకులను రైతు భరోసా కేంద్రాల్లో నియమించడం జరిగిందన్నారు.ఈ పోస్టులకు యువతీ, యువకులు సంసిద్దులు కావాలన్నారు. పోటీ పరీక్షను చాలెంజ్‌గా తీసుకోవా లన్నారు.భవిష్యత్తులో ఆక్వా రంగంలో అద్భుతాలు చేస్తామన్నారు.

## ప్రయాణికుల రక్షణకై పటిష్ట చర్యలు

### దక్షిణ మధ్య రైల్వే జిఎం జైన్



**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 25 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్ ఫరిధజలో గుర్తించిన సున్నితమైన రైల్వే స్టేషన్లు, ప్రాంతాల వద్ద ప్రయాణికుల రక్షణకై పటిష్టవన రక్షణ చర్యలను తీసుకోవాలని జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. జోనల్ ప్రధాన కేంద్రం నుంచి వర్చువల్ ద్వారా అదనపు జనరల్ మేనేజర్ ఆర్.ధనుంజయులు, ఆయా కీలక విభాగాల ప్రిన్సిపాల్ ఉన్నతాధికారులతో కలిసి బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జోన్ పరిధిలోని అన్ని డివిజన్లలో రైళ్ల రాకపోకల సమయపాలన నిర్వహణలపై ప్రత్యేక దృష్టి సారించి డివిజన్ల వారీగా సమయపాలనకు సంబంధించిన గణాంకాలను పరిశీలించారు. జోన్ పరిధిలో తిరిగే రైళ్లన్నింటిని కచ్చితమైన సమయ పాలనతో తిరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైల్వే బోర్డు మార్గ దర్శకాల మేరకు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని రైళ్లను సురక్షితంగా నడిపేందుకు రైలు మార్గాలను వంతెల నిర్వహణను అధిక ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు, నిర్దేశిత రైల్వే స్టేషన్లలో అనుమతించబడిన రైళ్ల వేగాన్ని గరిష్టంగా నడిపేందుకు లూప్ లైన్‌లు, క్రాసింగ్ పాయింట్ల వద్ద, టర్నౌట్‌లపై ప్రత్యేకంగా దృష్టి సారించడం, భద్రతా కేటగిరిలకు చెందిన సిబ్బందికి విశ్రాంతి కల్పించే విషయంలో రైల్వే బోర్డు ఆదేశాలకు అనుగుణంగా కచ్చితమైన ప్రణాళికలను రూపొందించిన అమలు చేయాలని ఆయన డిఆర్ఎంలకు ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో గుంతకల్లు డిఆర్ఎం మనీష్ అగర్వాల్, అదనపు డిఆర్ఎంలు సూర్య నారాయణ సుధాకర్, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని వివిధ డివిజన్ల డిఆర్ఎంలు తదితర పాల్గొన్నారు.

## 'సీమ' మీదుగా తిరిగే జయంతికి రాజంపేటలో హాల్ట్

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 25 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల మీదుగా కన్యాకుమారి-పూణె-కన్యాకుమారిల మధ్య తిరిగే నెంబర్ 16381/82 జయంతి ఎక్స్‌ప్రెస్‌కు ప్రయాణికుల సౌకర్యార్థం, గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రాజంపేట రైల్వే స్టేషన్‌లో ప్రయోగాత్మకంగా హాల్టింగ్/స్టాపింగ్ సదుపాయాలన్ని కల్పించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కన్యాకుమారి నుంచి పూణెకు ఈ నెల 27న బయల్దేరే నెం.16382 జయంతి ఎక్స్‌ప్రెస్ రైలు రాజంపేటకు ఉదయం 5-44/45 గంటలకు బయల్దేరుతుంది. అలాగే ఈ నెల 27న పూణె నుంచి కన్యకుమారికు బయల్దేరే నెంబర్ 16381 జయంతి ఎక్స్‌ప్రెస్ రైలు రాజంపేటకు మధ్యాహ్నం 1:34/35 గంటలకు బయల్దేరుతుంది.

ఇదిలా ఉండగా ఇటు కడప, అటు కోడూరు రైల్వే స్టేషన్లలో ఈ రైళ్ల వేళల్లో ఎలాంటి మార్పులు లేవని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి.

## దర్శి మున్సిపాలిటీకి 121 కోట్లతో భారీ మంచినీటి పథకం

**రాజంపేట అర్బన్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లా దర్శి మున్సిపాలిటికి నాగార్జునసాగర్ కెనాల్‌ద్వారా నీటిసరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో అమృత్-2 పథకం కింద ఈ భారీ మంచినీటి స్కీం అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. రాష్ట్ర పబ్లిక్‌హెల్త్ ఇంజనీరింగ్ విభాగం టెండర్లు పిలిచింది. 121 కోట్ల అంచనా వ్యయంతో నాగార్జునసాగర్ రైట్‌బ్యాంక్ కెనాల్‌కి విడుదలయ్యే నీటి సరఫరా ఆధారంగా ఈ భారీ మంచినీటి సరఫరా పథకాన్ని రూపకల్పన చేశారు. ఈనెల 31 నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి కానుంది. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ పథకాన్ని పూర్తిచేసిన కాంట్రాక్టర్ ఐదేళ్లపాటు నిర్వహణ కూడా చేయాల్సి ఉంటుంది. పథకం నిర్వహణలో ఎలాంటి సాంకేతిక ఇబ్బందులైనా దెబ్బతిన్న రెండేళ్లపాటు డిసెట్‌లైబులిటి కూడా షరతుగా టెండర్లలో పేర్కొన్నారు. ఈ పథకం అమలు జరిగితే దర్శి మున్సిపాలిటికి శాశ్వతంగా నీటి సమస్యకు పరిష్కారం లభించినట్లే.


ప్రపంచంలో ఎలాంటి సన్నాహం అవసరం లేని వృత్తి రాజకీయాలు ఒక్కటే.

-రాబర్ట్ లూయిస్ స్టీవెన్‌సన్

# దళారుల దోపిడీని అరికట్టలేరా?

ఏ వరిగోల వారికి ఆనందం అంటారు. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా రాజకీయ నేతలు వ్యూహాలు, ప్రతివ్యూహాలు, ఎత్తులు, పైఎత్తులతో మునిగి తేలుతూ సామాన్యుల సమస్యను గాలికి వదిలివేస్తున్నారు. అధికా రంలో ఉన్న పార్టీనేతలు అధికారపీఠాన్ని ఏమిచేసి అయి నా, ఎలాగైనా నిలబెట్టుకోవాలని సకల ప్రయత్నాలు చేస్తుంటే, విజయలక్ష్మిని కైవసం చేసుకొని అధికారాన్ని దక్కించుకోవాలనే ఏకైక లక్ష్యంగా విపక్ష నేతలు పావులు కదుపుతున్నారు. ఈ అధికార, విపక్షాల ఆరాటపోరాటంలో సామాన్యులు, మధ్యతరగతి ప్రజలతో పాటు బీదాబిక్కల పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. మిగిలిన సమస్యలు ఎలావున్నా ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో వారూవీరు అనికాకుండా అన్నివర్గాలు విలవిల్లాడిపోతున్నాయి. ఒక్కరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరో నగరంలో ఉండడం లేదు. ఇక ధరలు కొండెక్కడానికి కారణాలు, కారకులు ఎవరో, ఎవరికి చెప్పుకోవాలో, చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్న జనంతోపాటు మధ్య తరగతి ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. పోనీ ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తున్నదంటే అదీ లేదు. వ్యవసాయరంగంలో పెట్టుబడి పెరిగిపోతున్నది. పండించిన పంటలకు ధరలు తగ్గిపోతున్నాయి. గిట్టుబాటు ధరలు రాక, అన్నం పెట్టే రైతులే అన్నానికి జరక్క, అప్పులు చెల్లించలేక, ఆత్మాభిమానం చంపుకోలేక ప్రాణత్యాగాలు చేస్తున్నారు. రైతుల వద్ద పంట ఉన్నప్పుడు ధరలు పాతాళలోకానికి పడిపోతున్నాయి. కొందరు దళారులు కమిషన్‌ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సుల పొందినా, నిబంధనలను అతిక్రమించి అటు రైతులను ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులు అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు అటు రైతులు, ఇటు వినియోగదారులకు భక్షక కంపెనీలుగా తయారయ్యాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్ని చోట్ల వారితోనే కుమ్మక్కైపోతున్నాయి. అనేక సందర్భాల్లో ఈ విషయాలు బయటపడ్డాయి. రైతులు ఉద్యమించి ధర్నాలు చేశారు. కొన్ని చోట్ల ఆవేదన తట్టుకోలేక నిగ్రహించుకోలేక దాడులు చేశారు. అయినా ఏమాత్రం ఫలితం ఉండడం లేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి అరిచే ప్రజలు మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేయడమే. నామినేషన్ పద్ధతి ఎప్పుడు ఎవరు, ఎందుకు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. రైతు ప్రతినిధులతో, అన్నదాతల నుండే ఎన్నిక కావాల్సిన పాలకమండలికి ఎన్నికలకు దశాబ్దాలక్రితమే చరమగీతం పాడి నామినేషన్‌తో నియమించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. దీంతో భూమిలేనివారు కూడా ఎన్నికల కోసమే ఏదో కొంత భూమిని తమ పేరుమీద కొనుగోలు చేసో, లేక రాయించుకొనే రైతులుగా అవతారం ఎత్తుతున్నారు. మొత్తంమీద ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధులకు బదులుగా బంధుమిత్రులనో, లేక తమ తోకలుగా, బాకాలుగా ఉన్న కొందరు రాజకీయ కార్యకర్తలనో ఈ కమిటీల్లో నేతలు నియమించుకుంటున్నారు. ఫలితంగా మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలతో తిరస్కరించబడిన వారు, ఎన్నికల్లో పోటీచేసే అవకాశం, సత్తా లేని వారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని సైతం ఈ కమిటీల్లోకి చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాలతో ఎంపికైన పాలక మండళ్ల ఉనికి నామమాత్రమే కాదు దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రైతుల వద్ద నుంచి వచ్చిన సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అవసరం అనుకుంటే పోటీగా ఇతరచోట్ల నుంచి రప్పించి మార్కెట్లో సరుకులనుదించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. రైతుల పేరుతో గ్రామాల్లో సరుకు నిల్వ చేసుకొని కృత్రిమ కొరత సృష్టించిధరలు పెరిగిన తర్వాత మార్కెట్లో దించుతున్నారు. ఇలా ఇష్టంవచ్చిన రీతిలో ఇష్టానుసారంగా ధరలు పెరిగిపోతున్నాయి. ఉదాహరణకు ఉల్లిగడ్డ తీసుకున్నా నిన్నటివరకు కిలో ఇరవై రూపాయల వరకే ఉంది. రైతులవద్ద ఎనిమిది నుండి పదిరూపాయలకే కొన్నారు. ఇప్పుడు పూర్తిగా రైతుల కళ్లాల నుండి దాటివచ్చి దళారుల గోదాముల్లోకి చేరుకుంది. ఇప్పుడు కిలో యాభైకి చేరుకుంది. మరో నెలరోజుల్లో అది వంద రూపాయలు దాటే అవకాశంఉంది. అలాగే మొన్న టమోట ధర తీసుకున్నా గతంలో ఎన్నడూలేని విధంగా కిలో రూ.200 వరకు పెరిగింది. ఇప్పుడు రైతులు పుష్కలంగా పండించేసరికి కిలో ఐదు, పదిరూపాయల కంటే ఎక్కువ అమ్మడంలేదు. ఏ సరుకు తీసుకున్నా ఇదేపరిస్థితి. పెసర్లు మార్కెట్లో కిలో రూ.150వరకు ఉంది. కానీ రైతుల వద్ద అరవై నుంచి ఎనభై వరకు కొంటున్నారు. ఈ బాగోతమంతా బహిరంగంగా జరుగుతున్నా కోట్లాది మంది వినియోగదారులు ఇటు రైతులు అల్లాడుతున్నా పాలకులు హెచ్చరికలు, ప్రకటనలు, సమీక్షలతో కాలం గడుపుతున్నారే తప్ప ఏమీ చేయలేకపోతున్నారు. గతంలో ఉల్లిగడ్డ ధరల పెరుగుదలతో అధికారాన్ని కోల్పోయిన కేంద్ర ప్రభుత్వ పెద్దలనుకూడా చూశాం. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా, ఉద్యోగులకు జీతభత్యాలు ఏ రీతిలో పెంచినా ఆశించిన ఫలితాలు రాకపోగా పేదరికం మరింత పెరుగుతుంది.

యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు రాజకీయ నాయకుడు.



డీగాల్

మద్యం సేవించడం, ప్రేమలో పడటం అన్న రెండు విషయాలు తప్ప మనిషి అన్ని విషయాలను దాచగలడు.



పెన్స్

# ప్రజావాక్కు



## కొరవడిన భద్రతా ప్రమాణాలు!

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీలో ఉన్నటువంటి బస్సుల్లో చాలావరకు ఫిట్‌నెస్ లేనివే ఎక్కువగా ఉన్నాయి. ప్రయాణికులందర్నీ వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడానికిబస్సుల్లో భద్రతా ప్రమాణాలు సరిగాలేకపోతే రోడ్డుప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇటీవల కాలంలో బస్సు ప్రమాదాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయి. కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 31వ తేదీ నాటికి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బస్సుల్లో ముందు, వెనుక భాగాల్లో సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించడానికిఇవి ఉపయోగపడతాయి. అలాగే వీటిని నడిపే డ్రైవర్లు, బస్సుల్లో ప్రయాణించే వారందరూ కూడా తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించింది. ఈ విధానం మన రాష్ట్ర ఆర్టీసీ వ్యవస్థలో కూడా ప్రవేశపెడితే బాగుంటుంది. దీని వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరగకుండా ఉంటాయి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## ముస్లింలకు కెసిఆర్ చేసిందేమిటి?

పదేళ్ల పాలనలో ముస్లింలకు కెసిఆర్ ఇఫ్తార్ విందులు, తోఫాలు ఇవ్వడం తప్ప వారి ఉన్నతికి మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎన్నికలకు ముందు వారికి 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని హామీ ఇచ్చి ఎన్నికల అనంతరం ఇచ్చిన హామీల్ని కెసిఆర్ తుంగలో తొక్కాడు. సచార్ నివేదిక ప్రకారం రాష్ట్రంలో ముస్లింల జీవనం దళితులకన్నా అధ్వాన్నంగా ఉంది. అయినప్పటికీ వారిని గత పదేళ్లుగా కెసిఆర్ ఓటు బ్యాంక్‌గా వాడుకున్నాడు తప్పావారి అభివృద్ధికి మాత్రంఎలాంటి చర్యలు తీసుకోలేదు. మైనారిటీ సబ్‌ప్లాన్ ఏర్పాటు గూర్చి పదేళ్లయినా బిఆర్ఎస్ సర్కార్ ఆలోచించకపోవడం శోచనీయం.

-పసునూరి శ్రీనివాస్, మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## లిఫ్ట్ సౌకర్యం కల్పించాలి

పోచారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నారపల్లిమీదుగా వరంగల్, జనగామ, ఇతర పరిసర ప్రాంత ప్రజలు హైదరాబాద్ నగరానికి చేరుకోవాలంటే ఏకైక మార్గం వరంగల్ హైవేమాత్రమే. హైవేను నాలుగుదారులుగా మార్చి రోడ్డు మరమ్మతులుచేసిమధ్యన డివైడర్లుఏర్పాటు చేయడం వలన వాహనాలు అధికవేగంగా పయనిస్తున్నాయి. కావున సంబంధిత అధికారులుమహిళలు, వయోధికులు, పిల్లలు రోడ్డు దాటేందుకు కాలివంతెనతోపాటు లిఫ్ట్‌సౌకర్యం కల్పించాలి.

- ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## కొలనూరును మండల కేంద్రంగా చేయాలి

పెద్దపల్లి జిల్లా కొలనూరులో 1960 దశకంలోనే ఉన్నత పాఠశాల, సబ్‌పోస్ట్ ఆఫీస్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పశు వైద్యశాల మొదలగు ప్రజోపయోగ ప్రభుత్వ సంస్థలు ఏర్పాటు చేశారు. వీటికి అదనుగా ఆనాటి కాలంలోనే ఆర్ఎంపి వైద్యసౌకర్యాలు ఉన్న గ్రామం. చుట్టు పది ఊళ్లకు కనీస వైద్య సౌకర్యాలు లేని రోజుల్లోనే ఇక్కడి నుంచే ప్రాథమిక వైద్యం అందించబడేది. ఇంతేగాక ప్రైవేట్ బస్సు సౌకర్యం కూడా ఆ రోజులలోనే కలిగి ఉన్నది. ఇంతటి చరిత్ర, సౌకర్యాలు కలిగి ఉన్న కొలనూరును మండల కేంద్రంగా ఏర్పాటు చేయకపోవడం విస్మయానికి గురి చేస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మండల కేంద్రం ఏర్పాటు చేస్తారని గ్రామస్తులు ఆశించారు. కానీ నిరాశే ఎదురవుతున్నది. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లాలో 14 మండల కేంద్రాలున్నాయి. ఇన్ని సౌకర్యాలు ఉన్న కొలనూరు మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, కొలనూరు

## శ్రీలంక పర్యాటక రంగానికి ఊపిరి

ద్వీపదేశం శ్రీలంక ప్రభుత్వం పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో వీసా ఫ్రీ ట్రావెల్ నిర్ణయం తీసుకుంది. భారత్‌తో సహా చైనా, జపాన్, రష్యా, మలేషియా, ఇండోనేషియా, థాయిలాండ్ వంటి ఏడుదేశాల పర్యాటకులు వీసా అవసరం లేకుండానే శ్రీలంక సందర్శనకు అవకాశం కల్పించాలని శ్రీలంక ప్రభుత్వం నిర్ణయించింది. శ్రీలంకకు పర్యాటకమే ప్రధాన ఆదాయ వనరు. విదేశీమారకం పర్యాటకం ద్వారానే సమకూరుతోంది. కొవిడ్-19 అనంతరం అక్కడ ఏర్పడిన ఆర్థిక, రాజకీయ సంక్షోభం కారణంగా శ్రీలంకకు పర్యాటకుల రాక తగ్గింది. ఈ కారణంగా శ్రీలంక పర్యాటక రంగం భారీగా దెబ్బతిన్నది. ఈ రంగంపై ఆధారపడిన లక్షలాదిమంది ఉపాధిని కోల్పోయారు. వచ్చే యేడాది మార్చి 31వరకు పైలెట్ ప్రాజెక్టు కింద ఏడు దేశాలకు వీసా ఫ్రీ ట్రావెల్ అనుమతినివ్వాలని తీసుకున్న నిర్ణయం ఆ దేశ ఆర్థిక, పర్యాటక రంగానికి ఎంతో ఊతమిస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

## గురుకులాలలో ఉద్యోగుల పిల్లలు

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి బాలికల జనరల్ గురుకులాలలో ఉద్యోగస్తుల పిల్లలు అక్రమ సర్టిఫికెట్స్‌తో అప్లై చేసి పరీక్షలు రాసి అక్రమ సీట్లు పొందడం వలన పేద విద్యార్థులకు సీట్లు లభించడం లేదు. 2024-25 వీటినితొలగించి కొత్తవారికి అవకాశం ఇవ్వాలి. పేద విద్యార్థులకు ఉచితవసతి, ఉచిత విద్య, సౌకర్యాలు కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జలవివాదాల పరిష్కారంలో జాప్యమెందుకు?

*బిఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణానీటి పంపకాల్లో తెలంగాణకి అన్యాయం జరుగుతున్నదని, న్యాయం జరగాలంటే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుచేసి పునర్‌పంపిణీ చేయాలని పదేపదే డిమాండ్ చేస్తుంది. ఇదితెలంగాణ ప్రజలపై ప్రభావం చూపుతుందనే భయంతోనే కేంద్రప్రభుత్వం వివాదపరిష్కారాన్ని ట్రిబ్యునల్-2కి అప్పగించి లాభం పొందటమే ధ్యేయంగా పెట్టుకుంది. కేంద్రమంత్రివర్గ తీర్మానాన్ని కెసిఆర్ ప్రభుత్వం స్వాగతించింది. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం తీర్మానాన్ని వ్యతిరేకించింది. మంత్రివర్గ నిర్ణయాన్ని ఉపసంహరించాలని జగన్మోహన్‌రెడ్డి ప్రధానికి లేఖరాశారు. కృష్ణానది వివాదం నాలుగు రాష్ట్రాలకు చెందింది. నదీజలాల పంపకంకోసం ఏర్పడిన ట్రిబ్యునల్‌లో నాలుగురాష్ట్రాలకు సంబంధించి ఉండాలి. దాన్ని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు పరిమితంచేసిన కేంద్రం నిర్ణయం సరైందికాదు.*

**బొల్లిముంత సాంబశివరావు**

దేశానికి నీటిపారుదల రంగం అత్యంత కీలకమైనది. దేశంలో ఉన్న ముఖ్యమైన నదులు అంతరాష్ట్ర స్వభావం కలిగినవి కావడంతో రాష్ట్రాల మధ్య నీటి పంపకంలో తగవులు ముందుకువస్తున్నాయి. వీటిని తీర్చవలసిన కేంద్ర ప్రభుత్వం ఆ తగవులను పెంచుతున్నదే తప్ప పరిష్కారం చేయడం లేదు. కృష్ణానదీ జలాల పంపకంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల మధ్య నిత్యతగవులుగా మార్చింది. ఈ నెల ఆరున కేంద్ర మంత్రివర్గం తెలుగు రాష్ట్రాలకు కృష్ణానీటి పంపకాల వివాదాల పరిష్కార బాధ్యతను ట్రిబ్యునల్‌కు అప్పగించడం అందులో భాగం మాత్రమే. భారతదేశంలోని గంగ, బ్రహ్మపుత్ర, గోదావరి నదుల తర్వాత కృష్ణానది పెద్దనది. ఇది మహారాష్ట్ర, కర్ణాటక నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రాల సరిహద్దుగా ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపకాల విభేదాలు ఏర్పడ్డాయి. రాష్ట్రాల మధ్య నీటి పంపకం కోసం ఆనాటి కేంద్ర ప్రభుత్వం 1969 ఏప్రిల్‌లో ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. కృష్ణా నీటి లభ్యతపై సమగ్ర పరిశీలన చేసి, దాని అనుబంధ రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకుని 1973 మేలో ప్రభుత్వానికి బచావత్ ట్రిబ్యునల్ నివేదిక అందించింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం 1976లో దాన్ని ప్రకటించింది. అదనంగా వచ్చే నీటిని కూడా దృష్టిలో పెట్టుకుని మహారాష్ట్రకు 585, కర్ణాటకకు 734, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టిఎంసిలను బచావత్ ట్రిబ్యునల్ కేటాయించింది. నదిలో మిగులు జలాలను 330 టిఎంసిల అంచనా వేసి, అందులో 25 శాతం మహారాష్ట్రకు, 50 శాతం కర్ణాటకకు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 25 శాతం పేర్కొంది. మిగుల జలాల పంపిణీ విషయంలో రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం లేకపోతే పార్లమెంటులో జోక్యం చేసుకుని నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. 1976 నాటికి మిగులు జలాల తీర్పును కేంద్రం ఆమోదించకపోవడంతో తాత్కాలికంగా ఆంధ్రప్రదేశ్‌కు మిగులు జలాలపై హక్కు కల్పించారు. బచావత్ ట్రిబ్యునల్ నీటి పంపిణీ గడువు ముగియడంతో దాన్ని పొడిగించకుండా బచావత్ ట్రిబ్యునల్ ఉండగానే, జస్టిస్ బ్రిజేష్‌కుమార్ అధ్యక్షులుగా, జస్టిస్ ఎస్పి శ్రీవాస్తవ, ఇతర సభ్యులుగా 2004 ఏప్రిల్‌లో కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు. దీనిపేరు కృష్ణా వాటర్‌డిస్ప్యూట్ ట్రిబ్యునల్. దీన్నే బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ అని పిలిచారు. ఈ ట్రిబ్యునల్ 2007 జులైలో పని ప్రారంభించి మూడు రాష్ట్రాల వాదనలు విన్న తర్వాత మొదటి ట్రిబ్యునల్ కేటాయింపును కొనసాగిస్తూనే 75 శాతం, 65శాతం మధ్య ఉన్న 448 టిఎంసిల్లో మహారాష్ట్రకు 81 టిఎంసిలు, కర్ణాటకకు 177 టిఎంసిలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 190 టిఎంసిలను అంతకుముందు కేటాయింపులు అదనంగా కేటాయిస్తూ 2010లో తీర్పును వెలువరించింది. ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌కు 1001, కర్ణాటకకు 911, మహారాష్ట్రకు 666 టిఎంసిలుగా పేర్కొంది. ఆల్మట్టి ఆనకట్ట ఎత్తున 524 అడుగులకు పెంచుకోవడానికి కర్ణాటక ప్రభుత్వానికి అనుమతించింది. దీన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యతిరేకించి సుప్రీం కోర్టులో స్పెషల్ పిటిషన్ దాఖలు చేసింది. ఆనకట్ట ఎత్తు పెంచడం వలన అది నిండిన తర్వాతనే దిగువకు నీరు విడుదల అవుతుందని, వర్షాభావ పరిస్థితి ఏర్పడితే నీటి సమస్య రాష్ట్రంలోనే తీవ్రంగా ఉంటున్నది. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ కూడా బ్రిజేష్ ట్రిబ్యునల్ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. 2014లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య నదీజలాల సమస్య ముందుకు వచ్చింది. ఈ వివాదం గత విభేదాలనేపథ్యంలో వచ్చినవే. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణం, కుడి, ఎడమ కాల్వల నిర్మాణం, వాటికి నీటి విడుదల విషయాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందనే వాదనను ఆ ప్రాంతనాయకులు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడే ముందుకు తెచ్చారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కూడా వీటినేకెసిఆర్



చెబుతూ వచ్చారు. ఫలితంగా తెలంగాణ ప్రజల్లో విద్వేషబీజం నాటుకుంది. రాష్ట్ర విభజన తర్వాత ఉమ్మడి రాష్ట్రానికి ముందు నుంచి ఉన్న 811 టిఎంసిల నీటిని ఎపికి 512 టిఎంసిలు, తెలంగాణకు 299 టిఎంసిలు పంపకం చేయడం జరిగింది. ఇది తాత్కాలిక సర్దుబాటు మాత్రమే. ఆంధ్రాకు ఎక్కువ నీటిని కేటాయింపు రావడానికి దిగువన ఉండటం వంటి కారణాలు కారణంగా ఉన్నాయి. ఇంతకుముందు ట్రిబ్యునల్ తీర్పుల్లో తెలంగాణ లేదు కాబట్టి, దానివాదన వినేందుకు కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని తెలంగాణ కోరుతున్నది. దానికోసం 2014లో కేంద్రానికి లేఖ రాసింది. కేంద్రం మాత్రం పాత ట్రిబ్యునల్‌కు రెండు సంవత్సరాలను పొడిగించింది. తిరిగి కేటాయింపుల కొత్తగా చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసింది. దీనికి కర్ణాటక, మహారాష్ట్ర ఒప్పుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ఎపి, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన కృష్ణారివర్ మేనేజ్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేసింది. కృష్ణానది నీటి జలాలను నాలుగు రాష్ట్రాలకు సంబంధించిన సమస్య. వివాదాలు కూడా ఆ పరిధిలోనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డులో నాలుగు రాష్ట్రాలు ఉండాలి. మహారాష్ట్ర, కర్ణాటకను మేనేజ్‌మెంట్ బోర్డునుంచి మినహాయించటమంటే వాటిని వివాదం నుండి తప్పించడమే. తెలంగాణ, ఎపిలు వివాదంలో కూరుకుపోయేటట్లు చేయడమే. ఆచరణలో అదే జరిగింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి తగవులు ప్రారంభమైనాయి. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ ఏర్పడినా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైంది. అప్పుడప్పుడు సమావేశమై అవసరాలకు రెండు రాష్ట్రాలకు ఎంత నీరు విడుదల చేయాలనే నిర్ణయాలు తప్ప సమస్య పరిష్కారంవైపు బోర్డు వెళ్లలేదు. బోర్డు ఏర్పాటు వలన రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు ఎక్కువ అయ్యాయి. అనేక సార్లు రెండు రాష్ట్రాల ప్రజల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. బోర్డు, సమావేశం ఏర్పాటు చేసినా తెలంగాణ నీటిపారుదల ఇంజినీర్లు, ఆంధ్రా ఇంజినీర్లతో మాట్లాడటానికే అంగీకరించని పరిస్థితులు ఏర్పడ్డాయి. కృష్ణారివర్ మేనేజ్‌మెంట్‌బోర్డును పక్కన పెట్టిరెండు రాష్ట్రాలు నీటి పథకాలను ప్రకటించడం ప్రారంభించాయి. కరవు ప్రాంతమైన రాయలసీమప్రాంతానికి నీరు అందించేందుకు ఎపి ప్రభుత్వం, ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రకటించిన పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకవిస్తరణ, సంగమేశ్వర, హంద్రీనీవా పథకాలపూర్తికి నిర్ణయించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మహబూబ్‌నగర్‌జిల్లాలో కల్వకుర్తి ప్రాజెక్టు, పాలమూరు- రంగారెడ్డి భక్తరామదాసు, మిషన్‌భగీరథ, నెట్టెంపాడుప్రాజెక్టుల నిర్మాణం గురించి మాట్లాడుతున్నది. కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి అపెక్స్ కౌన్సిల్ అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నాయి. కొత్తట్రిబ్యునల్ ఏర్పాటుచేసి నీటి పంపకం చేయాలని, పాత పంపకాలను పక్కన పెట్టి 50:50 శాతం నీటి కేటాయింపులు చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తూ ఉన్నది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దీన్ని వ్యతిరేకించింది. ఈ నేపథ్యంలో ప్రధాని అధ్యక్షతన జరిగిన మంత్రివర్గసమావేశంలో తెలుగు రాష్ట్రాలమధ్య కృష్ణాజలాల పంపిణీ పరిష్కార బాధ్యతను ట్రిబ్యునల్-2కు అప్పగించడం జరిగింది. విభజనచట్టంలోని సెక్షన్ 5(1)నియమించిన తేదీనుంచి 10 సంవత్సరాలకుమించని కాలానికి నిర్ణయంకింద తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న కృష్ణాజలాల వివాదాల పరిష్కార ట్రిబ్యునల్ విభ జన సెక్షన్‌లోని సెక్షన్ 89కి లోబడి ఈ బాధ్యత అప్పగించినట్లు మంత్రివర్గం పేర్కొంది. ఈ ట్రిబ్యునల్ చట్టపరమైన అభిప్రాయాల ను సేకరించడంతోపాటు అంతరాష్ట్ర నదీజలాల చట్టం1956 సెక్షన్ (3)కి లోబడి పరిష్కారం చేస్తుందని చెప్పింది. తెలంగాణ ప్రతిపాదనను ఆమోదించకుండా ట్రిబ్యునల్-1ప్రకారమే నీటి పంపకాలు జరుగుతాయని చెబుతూ వచ్చిన కేంద్రప్రభుత్వం ఆకస్మాత్తుగా కృష్ణాజలాల పరిష్కార బాధ్యత కృష్ణావాటర్ డిస్ట్రిబ్యూట్ ట్రిబ్యునల్-2కి అప్పగించడంలో దాగిఉన్న మర్మమేమిటి? మరి కొద్ది రోజుల్లో తెలంగాణతోపాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో బిజెపి గెలుపు కష్టంగా మారింది. బిఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణానీటి పంపకాల్లో తెలంగాణకి అన్యాయం జరుగుతున్నదని, న్యాయం జరగాలంటే కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి పునర్‌పంపిణీ చేయాలని పదేపదే డిమాండ్ చేస్తుంది. ఇది తెలంగాణ ప్రజలపై ప్రభావం చూపుతుందనే భయంతోనే కేంద్రప్రభుత్వం వివాదపరిష్కారాన్ని ట్రిబ్యునల్-2కి అప్పగించి లాభం పొందటమే ధ్యేయంగా పెట్టుకుంది. కేంద్రమంత్రివర్గ తీర్మానాన్ని కెసిఆర్ ప్రభుత్వం స్వాగతించింది. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం తీర్మానాన్ని వ్యతిరేకించింది. మంత్రివర్గ నిర్ణయాన్ని ఉపసంహరించాలని జగన్మోహన్ రెడ్డి ప్రధానికి లేఖ రాశారు. కృష్ణానది వివాదం నాలుగు రాష్ట్రాలకు చెందింది. నదీజలాల పంపకం కోసం ఏర్పడిన ట్రిబ్యునల్‌లో నాలుగు రాష్ట్రాలకు సంబంధించి ఉండాలి. దాన్ని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు పరిమితం చేసిన కేంద్రం నిర్ణయం సరైందికాదు. ●

# దేశ ఆర్థిక వ్యవస్థపై చమురు ధరల ప్రభావం

**మోటె చిరంజీవి**


కేంద్రంలో బిజెపి ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ ధరల విషయంలోనూ ఎన్నికల సమయంలో తగ్గించడం తర్వాత పెంచడం జరుగుతుంది. మా ఇంటికి వస్తే ఏంతెస్తావ్, మీ ఇంటికి వస్తే ఏమిస్తావ్ అన్నరీతిలో వ్యవహరిస్తుంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుతున్న దశలోనూ ఆ ఉపశమనాన్ని ప్రజలకు కలిగించకపోవడం దారుణం. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో చమురు ధరలు రికార్డుస్థాయిలో పెరిగినందున ఆయిల్ కంపెనీలకు నష్టాలు వచ్చాయని, ఆ నష్టాలను పూడ్చుకోవాల్సి ఉన్నందున ధరలేమి తగ్గవు అని చావు కబురు చల్లగా చెప్పినట్లుగా చెబుతుంది కేంద్ర ప్రభుత్వం. యుద్ధంవేళ రష్యా మనకు తక్కువ ధరకే చమురు ఇచ్చినందున ఆయిల్ కంపెనీలు లాభపడ్డాయి. కానీ ఈ విషయాన్ని కావాలనే దాచిపెట్టింది కేంద్రం. అంతర్జాతీయ విపణిలో క్రూడాయిల్ ధరలు ఒకే స్థాయిలో స్థిరంగా ఉన్న పరిస్థితుల్లో ఉత్పత్తికి మరింతగా కోత విధించేందుకు రెడీఅయ్యాయి. చాలాకాలం వరకు నిలకడగా ఉన్న చమురు ధరలు పెంచేందుకు ఉత్పత్తిలో మరింత కోత విధించడమే ప్రధాన అంశం. చమురు ఉత్పత్తి దేశాలైన సౌదీ అరేబియా, రష్యా, ఒపెన్ ఇతర దేశాలతో సంప్రదింపులు జరిపినా కూడా చమురు ధరలు తగ్గడం లేదు. వీయన్నా కేంద్రంగా పనిచేస్తున్నటువంటి 23 సభ్య దేశాల ఒపెక్ ఈ విషయంలో మిశ్రమ సంకేతాలను ఇస్తుందని, మాంద్యంలో ఉన్న ప్రపంచ ఆర్థికవ్యవస్థ ఎప్పటికీ పుంజుకొని ఆయా దేశాలకు చెందినటువంటి ట్రావెల్ రంగం, ఇతర పరిశ్రమలు, ఆయిల్ సరఫరా కోసం పరుగులు తీస్తూనే ఉన్నాయి. 20 లక్షల బ్యారెళ్ల ఉత్పత్తి కోత విధించిన తర్వాత కూడా చమురు ధరలు తగ్గుతూనే వస్తున్నాయి. అంతకుముందు ఏప్రిల్‌లో సౌదీసహా పలు ఒపెక్ దేశాలు రోజుకు 11.6కోట్ల బ్యారెళ్ల చమురు ఉత్పత్తి కోత అమలు చేశాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 87 డాలర్లకు వెళ్లిన ఆ తర్వాత క్రమంగా దిగివస్తూ ప్రస్తుతం 75 డాలర్ల వద్ద ఉంది. తాజాగా జులైలో క్రూడ్ ఉత్పత్తిని రోజుకు 10 లక్షల బ్యారెళ్ల వరకు తగ్గిస్తున్నట్లు సౌదీ అరేబియా తెలిపింది. ఇదిలా ఉంటే మరొకవైపు అమెరికాలో క్రూడాయిల్ ధర 70 డాలర్ల కన్నా దిగువకు రావడం ఆ దేశానికి కలిసి వచ్చింది. అలాగే యూరోపియన్ యూనియన్‌కు చెందినటువంటి 20 దేశాల్లో కూడా ద్రవ్యోల్బణం కాస్తంత అదుపులో ఉందని దానికి తోడు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ గత యేడాది భారీ నిల్వలు విడుదల చేసిన అనంతరం ఇటీవల ఆ నిల్వలను తిరిగి భర్తీ చేశారు. దీనివల్ల ఒపెక్ కోతల గురించి అమెరికన్ అధికారులు ఏమి కలత చెందవద్దని అన్నారు. దేశ ఆర్థికవ్యవస్థ భిన్నకోణంలో మార్చడానికి తలపెట్టినటువంటి అభివృద్ధి, ప్రాజెక్టులకు నిధులు సమకూరాలంటే ఆయిల్ ధరలు నిలకడగా గరిష్ట స్థాయిలో ఉండాలని సౌదీ భావిస్తుంది. తన వ్యాయా కట్టుబాట్లని తీర్చాలంటే సౌదీకి బ్యారెల్ ఆయిల్ ధర 80నుంచి 90 డాలర్లు ఉండాలని ఐఎంఎఫ్ అంచనా. ఆయిల్ ధరల క్షీణతపై ఎలాంటి ఊహాగానాలు వదిలిన స్పెక్యులేటర్ల భరతం పడతామని అబ్దుల్ జీజ్ బిన్ సల్మాన్ గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఇది ఇలా వుంటే రష్యా మాత్రం ఇండియా, చైనా, టర్కీ వంటి కొత్త కస్టమర్లను ఆకర్షించేందుకు క్రూడాయిల్ ధర తక్కువగా ఉండాలనే భావి స్తుంది. ఏదిఏలావున్నా ఒపెక్ ప్లస్ దేశాలపై భిన్న రకాల ఒత్తిడులు వస్తున్నాయన్నమాట వాస్తవం. భారత్‌కు సరసమైన ధరలకు రష్యా నుంచి క్రూడాయిల్ సరఫరా అవుతుంది. మే నెలలో మరో రికార్డును నమోదు చేసింది. రష్యన్ క్రూడాయిల్ దిగుమతులు సౌదీ అరేబియా, ఇరాక్, యూఏఈ అమెరికా దేశాల నుంచి ఉమ్మడిగా కొనుగోలు చేస్తున్న క్రూడాయిల్ పరిమాణాన్ని పెంచాయి. మే నెలలో రష్యా నుంచి భారత్‌కు రోజుకు 19.6 కోట్ల బ్యారెళ్ల చమురు సరఫరా అయినట్టు గణాంకాలు తెలుపుతున్నాయి. ఏప్రిల్‌లో నమోదు చేసిన రికార్డును ఇది దాటిపోయింది. 2021 ఫిబ్రవరి తర్వాత నమోదైన కనిష్టస్థాయి చూసినట్లయితే సౌదీ అరేబియా నుంచి 5.6 లక్షల టన్నులకు పడిపోయింది. దేశంలో ఒకరాష్ట్రంలో ఒక్కో రేటుతో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. దీనిద్వారా సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ ఉత్పత్తి కోతకు ఒపెక్ దేశాలు అన్నీ కూడా చమురు ధరలు మళ్లీ పెరుగుతాయని అంటున్నారు విశ్లేషకులు. చమురు ధరలు పెరగడం వల్ల రవాణా సౌకర్యానికి ఇబ్బంది కలుగుతుంది. అనేక పరిశ్రమ లకు చమురు ప్రధాన ఇన్‌పుట్. ముడి చమురు ధరలు పెరిగినప్పుడు సహజంగా ఇన్‌పుట్ ఖర్చులు, మొత్తం ఉత్పత్తి ఖర్చులు కూడా పెరుగుతాయి. ●

# వ్యాపారంగా మారుతున్న ఎన్నికలు!

**గడీల సుధాకర్ రెడ్డి**

ఐదేళ్లకోసారి అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలు ఠంచనుగా వస్తూనే ఉన్నాయి. కానీ రానురాను అసెంబ్లీ, పార్లమెంటు సభ్యులంతా ధనికుల కుటీరాలుగా మారిపోయి ప్రజా శ్రేయస్సుకై ఉపయోగించాల్సిన ధనమంతా ఎన్నికల్లో గెలవడానికి కోట్ల రూపాయలు వృథాఖర్చు చేసే అత్యంత నీచ, దుష్టసంస్కృతి పాతుకుపోవడం ప్రపంచ దేశాలలో భారతదేశ ఎన్నికల విధానం ప్రజాస్వామ్యం పేరిట ధనస్వామ్యంగా మారి అభాసుపాలు అవుతుంది. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజా సమస్యలను నయాపైస మందం పట్టించుకోకపోగా ప్రజావ్యతిరేక విధానాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మరింత దిగజార్చే విధానాలు అవలంబిస్తూ వస్తున్నారు. తత్ఫలితంగా అన్నదాతల విద్యార్థుల ఆత్మహత్యలు, బలవన్మరణాలు, సంసారాలను వెళ్లదీయలేని పరిస్థితుల్లో అనేక ఆత్మహత్యలు నిత్యకృత్యమైనా ఏఒక్క పార్టీ నాయకుడు చిత్తశుద్ధితో ప్రజాసమస్యలను తీర్చడానికి ప్రయత్నించుకోగా ప్రజల పాలిట గుదిబండలాగా రకరకాల ప్రత్యక్ష పరోక్ష పన్నుల ద్వారా సగటు మనుషులను పట్టి పీడించడమే నిత్యకృత్యమైపోతుంది. ప్రజాచైతన్యం కొరకై కృషి చేసే సామాజికవేత్తలను, మేధావులను, కవులను, రచయితలను, లాయర్లను అక్రమ కేసులు బనాయించి జైళ్లకి పంపుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఫాసిస్ట్ పాలనకు దారివేస్తున్నారు. ఎన్నికల్లో దుబారాగా ఖర్చు పెట్టిన ధనానికి పదింతలు, వందింతలు వెయ్యింతలు దండుకోడానికి చేయకూడని అవినీతి పనులెన్నో చేస్తూ సహజ వనరులన్నీ కార్పొరేట్ల వశం చేస్తూ మానవ సమాజానికి చేయకూడని కీడెంతో చేస్తున్నారు. అభివృద్ధి అనే పదాన్ని మాత్రం నిరంతరం మూడు దశాబ్దాలుగా ఊదరకొడుతూనే ఉన్నారు. వీళ్ల దృష్టిలో బహుళజాతి కంపెనీల వ్యాపార విస్తరణనే, కార్పొరేట్ల అభివృద్ధే, పెట్టుబడిదారుల అభివృద్ధే దేశాభివృద్ధి. దేశమంటే సాధారణ ప్రజలు కాదు. దేశమంటే కార్పొరేట్లు. వాళ్ల కంపెనీలు. వాళ్ల నిరర్థక వస్తుసామాగ్రి అమ్మకాలు. దేశంలో నిరుద్యోగం పతాక స్థాయికి చేరింది. వ్యవసాయానికి తగిన ప్రోత్సాహం లేక కునారిల్లిపోతుంది. ప్రభుత్వరంగ పరిశ్రమలను మూసివేసినారు. ప్రకృతి గుండెలో విష రసాయనాలను నింపే ఫార్మా కంపెనీలు మాత్రం విపరీతంగా ప్రభుత్వ రాయితీలతో పురుడుపోసుకుంటున్నాయి. ఇదే అభివృద్ధికి సూచికనా? ఇంతలా ఫార్మాకంపెనీల పెరుగుదల అవసరమా? పచ్చటి వైవిధ్యభరితమైన పంటచేళ్లను అధిక దిగుబడుల పేరుతో, హరిత విప్లవం పేరుతో వరిపత్తి పంటలకే పరిమితం చేస్తూపంటల్లో మోనో కల్చర్‌ను వృద్ధి చేయడమే రోగకారక రసాయనపూరిత పంటల వ్యవసాయమే అభివృద్ధికి సూచనా? ఏది అసలైన అభివృద్ధి? ఓటర్లను ప్రజాసంక్షేమ పథకాల పేరున రకరకాల పింఛన్లు, వగైరా పథకాలతో మభ్యపెట్టి భిక్షగాళ్లుగా చేస్తూ అడుక్కుతినే వ్యవహారాన్ని పెంపొందించడం న్యాయమేనా? స్వయం సమృద్ధి ఏ ఒక్క ప్రణాళిక చేయకపోవడం మన ప్రజాస్వామ్య వ్యవస్థలోని నిండుడొల్లతనాన్ని సూచిస్తుంది. ప్రజాస్వామ్యం పేరున పోలీసు వ్యవస్థను తమ హస్తగతల్లో ఉంచుకుని ప్రజలను మేధావులను ప్రశ్నించే వాళ్లను అణచివేయడమే అభివృద్ధా? దేశ యువత అంతా ఉపాధి పేరున విదేశాలకు తరలి వెళ్లడమే అభివృద్ధా? ఇదెక్కడి అభివృద్ధి? ఇంకెంత కాలమీ కుహనా అభివృద్ధి? స్వాతంత్ర్య సమరయోధుల జన్మదినాలు, వర్ధంతులు ఠంచనుగా జరుపుకుంటూ రావడమేనా ప్రజాస్వామ్యం? మసిబూసి మారెడు గాయలు చేయడమే ఎన్నికల విధానమా? ఎందుకీ ఎన్నికల దుబారా ఖర్చులు? ఎందుకీ ఆడంబరాలు? మద్యం, మనీ పంపకాల దుష్టాచార రాజకీయాలకు స్వస్తి చెప్పలేరా? ఎన్నికల్లో చేసే దుబారా ఖర్చుని ప్రతిపౌరుడు స్వయం సమృద్ధి కొరకు ఖర్చు చేయలేరా? విద్య, వైద్య వ్యవస్థలను పూర్తిస్థాయిలో పబ్లిక్ సెక్టార్‌లోకి తేకపోవడానికి కారణం ఏమిటి? ఓటర్లను రకరకాల ప్రలోభాలకు గురిచేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఇంకెంతకాలం అపహాస్యం చేస్తారు? అన్ని రంగాల్లో దేశాన్ని ప్రపంచస్థాయిలో హీనదీనస్థితికి దిగజార్చే రాజకీయాలు ఇంకెన్ని రోజులు కొనసాగిస్తారు? ఇది న్యాయమేనా? ఎంతసేపూ ఎన్నికలలో ఓటర్లను వివిధ ప్రలోభాలకు గురిచేస్తూ వక్రమార్గాల్లో ఎన్నికల్లో గెలిచిన తర్వాత అడ్డతోవలో ఎన్నికల్లో ఖర్చు చేసిన దానికి పదింతలు, వందింతలూ వీలైతే వేయింతలు సంపాదించుకోవడానికి అర్రులు చాటడమంటే ఎన్నికలు ఏమైనా వ్యాపారమా? విదేశీ పాలనకంటే స్వదేశీ పాలన కొంచమైనా మెరుగు అని చెప్పడానికి ఇసుమంతైనా కృషి జరుగుతుందా? అన్నీ ప్రైవేట్ రంగానికే అప్పగిస్తే ఎన్నికలవ్యాపారంలో ఏదో ఒకరోజు రాజకీయ రంగాన్ని ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడి శక్తులకు గుండు గుత్తగా ధారాదత్తం చేయవలసిన దారుణ పరిస్థితి దాపురించకపోదని గుర్తెరగాలి. ప్రజలవలన, ప్రజల చేత ప్రజలకొరకు పాలననుఅపహాస్యం చేసే ధోరణినివదలి స్వచ్ఛహృదయంతో స్వచ్ఛమైన పాలన ద్వారా నీతి నిజాయితీకి పెద్దపీట వేస్తూ ప్రైవేట్‌రంగ గుప్పిట్లోని వ్యవస్థలన్నింటిని మళ్లీ పబ్లిక్ రంగంలోకి తెస్తేనే అసలైన ప్రజాస్వామ్య ప్రతిష్టను నిలిపినట్లవుతుంది. ప్రజలను స్వేచ్ఛగా బతకనిస్తేనే ప్రజాస్వామ్యం. మేధావుల అభిప్రాయాలను గౌరవించని ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యంకాదని గుర్తెరగాలి. ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అత్యంత మానవీయ దేశంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు వేయాలి. అప్పుడే దేశంలో సుఖశాంతులు వర్ధిల్లుతాయి. ఇతర దేశాలు మన దేశానికి ఉపాధి కొరకువచ్చే ప్రణాళికలుచేయాలి. కావాల్సింది స్వార్థరహిత పాలన. అధిక ఆస్తులను జాతికంకితం చేసి మహాత్మాగాంధీలాగా ఇతర స్వాతంత్ర్య సమర యోధుల్లాగా నిరాడంబర జీవితాలకు భారతదేశ పార్లమెంట్‌సభ్యులు, వివిధ అసెంబ్లీల్లోని శాసన సభ్యులు అలవాటుపడితే ప్రపంచంలోనే అగ్రగామిగా దేశాభివృద్ధి నిలిచిపోవచ్చు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తి ప్రధానంగా పాలన జరగాలి. ఎన్నికలు వ్యాపారం కాకూడదు. ●

# ఇద్దరు భారతీయ అమెరికన్లకు అగ్రరాజ్య అత్యున్నత శాస్త్రీయ అవార్డులు



**వాషింగ్టన్, అక్టోబరు 25:** శాస్త్ర, సాంకేతిక రంగాల్లో చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఇద్దరు భారతీయ–అమెరికన్ శాస్త్రవేత్తలకు అమెరికా అత్యున్నత శాస్త్రీయ అవార్డులు వరించాయి. అశోక్ గాడ్గిల్‌కు ప్రతిష్ఠాత్మక 'నేషనల్ మెడల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్), సుబ్ర సురేశ్‌కు 'నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్' పురస్కారాలు దక్కాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈ అవార్డులతో వారిని సత్కరించారు. 1950లో ముంబైలో పుట్టిన అశోఖన గాడ్గిల్, ముంబై విశ్వవిద్యాలయం, ఐఐటి కాన్పూర్‌ల నుంచి భౌతిక శాస్త్రంలో డిగ్రీలు పొందారు. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి చేశారు. 1980లో లారెన్స్ బర్కిలీ నేషనల్ లాబొరేటరీలో పనిచేసి రిటైరయ్యారు. కాలిఫోర్నియా యూనివర్సిటీలోని సివిల్, పర్యావరణ ఇంజినీరింగ్ విభాగంలో గౌరవ ప్రొఫెసర్‌గా ఉన్నారు. తక్కువ వ్యయంతో కూడిన సురక్షిత తాగునీటి సాంకేతికతలు, సమర్థవంతమైన ఇంధన స్టవ్‌లు, విద్యుత్తు దీపాల అభివృద్ధిలో కృషి చేశారు. ఆయన పరిశోధనా ఫలాలు 10 కోట్లకుపైగా ప్రజలకు మేలు చేశాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు జీవనాధార వనరులను అందించినందుకుగానూ గాడ్గిల్‌కు ఈ అవార్డును అందించినట్లు వైట్ హౌస్ తెలిపింది. ముంబైకి చెందిన సుభ్ర సురేశ్ 1956లో జన్మించారు. ఐఐటి మద్రాస్‌లో బీటెక్, లోవా స్టేట్ యూనివరిసటీ నుంచి మాస్టర్స్ ఎంఐటి నుంచి మెకానికల్ ఇంజినీరింగ్‌లో పిహెచ్‌డి పూర్తిచేశారు.

1983లో బ్రౌన్ యూనివరిసటీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో అతి పిన్న వయస్కుడైన ఫ్యాకల్టీ సభ్యుడిగా చేరారు. అనంతరం నేషనల్ సైన్స్ ఫౌండేషన్ (ఎన్ఎస్ఎఫ్)కు డైరెక్టర్ అయ్యారు. ఈ బాధ్యతలు చేపట్టిన తొలి ఆసియా–అమెరికన్ సురేశ్ కావడం విశేషం. 2023లో బ్రౌన్ యూనివర్సిటికీ తిరిగి వచ్చారు. ఇంజినీరింగ్, ఫిజికల్ సైన్సెస్, లైఫ్ సైన్సెస్‌లో చేసిన పరిశోధనలు, ముఖ్యంగా మెటీరియల్ సైన్స్‌లో అధ్యయనానికి గుర్తింపుగా ఆయన 'నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్'ను అందుకున్నారు.

# హమాస్ ఉగ్రవాదులపైకి ఇజ్రాయెల్ అత్యాధునిక ఆయుధాలు!

**జెరూసలెం, అక్టోబరు 25:** హమాస్ ఉగ్రవాదులపై యుద్ధంలోకి ఇజ్రాయెల్ తన అమ్ములపొది నుంచి అత్యాధునిక ఆయుధాలను బయటకు తీస్తోంది. ఇప్పటివరకు ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ గురించి మాత్రమే మనకు తెలుసు. తాజాగా ఐరన్ స్టింగ్ అనే అత్యాధునిక ఆయుధ వ్యవస్థను కూడా రంగంలోకి దించింది. గాజాపట్టీలో జనావాసాల మధ్య నుంచి రాకెట్లను ప్రయోగించే లాంచర్లను ధ్వంసం చేయడానికి దాదాపు పదిరోజులక్రితమే ఐరన్‌స్టింగ్ అనే ఆయుధాన్ని వాడటం మొదలుపెట్టింది. ఈ విషయాన్ని స్వయంగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ తన వెబ్‌సైట్ ఐడిఎఫ్.ఐఎల్‌లోనే ప్రకటించింది. తొలిసారి కదనరంగంలోకి ఈ ఆయుధాన్ని తీసుకొచ్చినట్లు పేర్కొంది. ఇటీవలే ఐరన్ స్టింగ్ దాడులకు సంబంధించిన చిత్రాలను ఆ దేశ వాయుసేన పోస్టు చేసింది. యుద్ధాల్లో వాడేందుకు ఐరన్ స్టింగ్ పేరిట 120 ఎంఎం మోర్టార్ ఇజ్రాయెల్ తయారు చేసింది. కాకపోతే దీనికి గైడెడ్ వ్యవస్థ ఉంది. దీనిని స్టీల్ స్టింగ్ అని కూడా పిలుస్తారు. అత్యంత కచ్చితత్వంతో టార్గెట్‌ను ధ్వంసం చేస్తుంది. ఇది భూతల ఆపరేషన్ల స్వరూపాన్నే పూర్తిగా మార్చేస్తుంది. దీనిని గేమ్ ఛేంజర్‌గా ఐడిఎఫ్ భావిస్తోంది. హమాస్ రాకెట్ లాంచర్లు, సొరంగాలపై ఇది తమకు పైచేయి సాధించి పెడుతుందని చెబుతోంది. సాధారణ మోర్టార్ గుండును పేల్చినప్పుడు అది లక్ష్యానికి కొంత అటూఇటుగా తాకుతుంది. ఈ క్రమంలో సాధారణ పౌరులు, పౌర నిర్మాణాలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. కానీఐరన్‌స్టింగ్‌లోని గైడెడ్ వ్యవస్థతో శత్రుస్థావరాలను లేదా వారికి చెందిన వ్యవస్థలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించడానికి ఇది అనువుగా ఉంటుంది. హమాస్, ఇజ్రాయెల్ యుద్ధంలో సామాన్య ప్రజల మరణాలను వీలైనంత వరకు తగ్గించేందుకు ఐరన్ స్టింగ్‌లను రంగంలోకి దించింది. ముఖ్యంగా మానవకవచాలను వాడే హమాస్‌ను ఎదుర్కోవడానికి ఇదే మెరుగైన ఆయుధమని గ్రహించింది. ఇజ్రాయెల్ సైన్యంలోని అత్యుత్తమ దళాల్లో ఒకటైన సైరెట్ మాగ్లాన్ ప్రస్తుతం ఐరన్ స్టింగ్‌లను వాడుతున్నట్లు ఆ దేశ వాయుసేన ద్వారా తెలిసింది. అత్యాధునిక సాంకేతిక ఆయుధాలను వాడి శత్రువులకు అత్యంత సమీపంలో నుంచి పోరాడటం ఈ గ్రూపు ప్రత్యేకత. దీనిని యూనిట్ 212 అని కూడా అంటారు. ఇది ఐడిఎఫ్ కమాండో బ్రిగేడ్‌లో భాగం. మాగ్లాన్ అంటే పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకోవడం తెలిసిన పక్షి అని అర్థం. 1986లో ఈ గ్రూప్‌ను స్థాపించినా దీని వివరాలు 2006 వరకు గోప్యంగానే ఉంచారు. ఇజ్రాయెల్ మాజీ ప్రధాని నెఫ్తాలి బెన్నెట్ కూడా ఒకప్పుడు ఈ విభాగంలో సభ్యుడే. తాజాగా హమాస్‌పై యుద్ధంలో ఈ గ్రూపు అక్టోబర్ 7వతేదీన జరిగిన బ్యాటిల్ ఆఫ్ జికిమ్‌లో పాల్గొన్నట్లు ఐడిఎఫ్ వీడియోను బట్టి తెలుస్తోంది. సంప్రదాయ మోర్టార్‌తో ఒక్క రౌండ్‌తో లక్ష్యంపై దాడి చేయడం కొంచెం కష్టం. కానీ ఐరన్ స్టింగ్‌లోని గైడెడ్ మోర్టార్‌తో ఒకే రౌండ్‌తో అనుకున్న టార్గెట్‌ను ఛేదించవచ్చు. ఫలితంగా అదనపు రౌండ్ల ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. అంతేకాదు. అత్యంత ఖచ్చితత్వంతో జరిగే దాడి చూసి శత్రువు బెంబేలెత్తుతాడు. దీంతో ప్రత్యర్థి గ్రూపు మానసికంగా కుంగి, గందరగోళానికి గురవుతుంది.



## 'పౌర మరణాలు ఆందోళనకరం'! ప్రత్యేక చర్చలకు భారత్ పిలుపు

ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం కారణంగా పశ్చిమాసియాలో క్షీణిస్తున్న భద్రతా పరిస్థితులు, పెద్దఎత్తున ప్రాణ నష్టంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. శాంతి స్థాపనకు అవసరమైన పరిస్థితులను సృష్టించేందుకు, హింసను విడనాడి ప్రత్యక్ష చర్చలను పునః ప్రారంభించేందుకు ఇరు పక్షాలు ముందుకు రావాలని పిలుపునిచ్చింది. పశ్చిమాసియాలో పరిస్థితులపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యుఎన్ఎస్‌సి)లో ప్రత్యేక చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితిలో భారత ఉప శాశ్వత ప్రతినిధి ఆర్.రవీంద్ర మాట్లాడుతూ, ఇజ్రాయెల్–పాలస్తీనా సమస్యకు చర్చలతో కూడిన ద్విదేశ పరిష్కారానికి భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. అదే సమయంలో ఇజ్రాయెల్ భద్రతా సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇరుపక్షాల దాడుల్లో పౌర మరణాలు ఆందోళనకరమని, ప్రజలకు ముఖ్యంగా మహిళలు, చిన్నారులకు రక్షణ కల్పించాలన్నారు. గాజాలో మానవతా సంక్షోభానికి తెరదించాలని విజ్ఞప్తి చేశారు. గాజా ప్రజలకు మానవతా సాయం అందించేందుకు ప్రపంచ దేశాలుచేస్తున్న ప్రయత్నాలను భారత్ స్వాగతించింది. తమ దేశం తరపున ఔషధాలు, పరికరాలు సహా 38 టన్నుల సామగ్రిని చేరవేసినట్లు రవీంద్ర వెల్లడించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో పాలస్తీనాకు మానవతా సాయం కొనసాగిస్తామన్నారు. ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత, సమాచార సాంకేతికత తదితర రంగాలతో కూడిన ద్వైపాక్షిక అభివృద్ధి భాగస్వామ్యం ద్వారా పాలస్తీనా ప్రజలకు భారత్ తన మద్దతు అందిస్తూనే ఉంటుందని తెలిపారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో కశ్మీర్ అంశాన్ని ప్రస్తావన తెచ్చి పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధి చాటుకుంది. అయితే పాక్ వ్యాఖ్యలను స్పందించడానికి కూడా అనర్హమైనవిగా పరిగణిస్తున్నట్లు, సమాధానం ఇచ్చి వాటికి గౌరవాన్ని తీసుకురాలేమని భారత ప్రతినిధి ఆర్.రవీంద్ర దీటుగా బదులిచ్చారు.

## ఇజ్రాయెల్ సొంత నిర్ణయాలు తీసుకోగలదు: బైడెన్



హమాస్ మిలిటెంట్లతో పోరాడుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా మరోసారి తన మద్దతు ప్రకటించింది. అలాగే ఇజ్రాయెల్ సొంతంగా నిర్ణయాలు తీసుకోగలదని అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించారు. భూతల దాడుల్ని వాయిదా వేయాలని మీరు ఇజ్రాయెల్‌ను కోరుతున్నారా? అని అడిగిన ప్రశ్నకు బైడెన్ నుంచి ఈ మేరకు సమాధానం వచ్చింది. గాజాపై భూతల దాడులను ప్రస్తుతం వాయిదా వేయాలని బైడెన్ యంత్రాంగం ఇజ్రాయెల్‌కు సూచించినట్లు యుఎస్ అధికారులను ఉటంకిస్తూ పలు కథనాలు వెలువడ్డాయి. ఈ దాడుల్ని వాయిదావేయడం వల్ల బందీలను విడిపించేందుకు ప్రాంతీయ శక్తులతో చర్చించడానికి తమకు మరింత సమయం లభిస్తుందని పేర్కొన్నట్లు తెలిపాయి. ఇదిలా ఉండగా, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ గాజా సరిహద్దులో సైన్యం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా భూతల దాడులపై తమ దృష్టి ఉందని వెల్లడించారు.' తదుపరి అంకానికి మేం సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు.



## హమాస్ కమాండర్ ముబాషర్ హతం: ఐడీఎఫ్

ఇజ్రాయెల్ రక్షణ దళాలు ఇవాళ మరో అటాక్ చేశాయి. ఆ దాడుల్లో నార్త్ ఖాన్ యూనిస్ బెటాలియన్‌కు చెందిన కమాండర్ తైసిర్ ముబాషర్ హతమయ్యాడు. గతంలో హమాస్ నేవీ దళానికి ముబాషర్ హెడ్‌గా చేశాడని ఐడీఎఫ్ తెలిపింది. హమాస్ ఉగ్రవాద గ్రూపుకు చెందిన వెప్ మాన్యుఫ్యాక్చరింగ్ సెంటర్‌లో అనేక కీలక పదవులను అతడు చేపట్టాడు. మిలటరీ ముబాషర్‌కు విస్తృతమైన అనుభవం ఉందని, కమాండర్‌గా ఉగ్రదాడులకు ప్లాన్ వేశాడని ఐడీఎఫ్ ఓ ప్రకటనలో పేర్కొన్నది. 2002లో అజ్మీనా ప్రీ మిలిటరీ అకాడమీలో జరిగిన పేలుడుకు ప్రధాన సూత్రధారి ముబాషర్ అని ఐడీఎఫ్ తెలిపింది. 2005లో గాజా స్ట్రిప్ వద్ద జరిగిన దాడులకు సూత్రదారి అని ఐడీఎఫ్ వెల్లడించింది.



# రాముడిని ఇంకా ఎన్నిసార్లు వాడుకుంటారు?

## ప్రధాని మోడీపై కపిల్ సిబాల్ విమర్శలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 25:** రాజకీయ లబ్ధి కోసం శ్రీరాముడిని బిజెపి వాడుకుంటోందని కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబాల్ విమర్శించారు. రాముడిని వాడుకుంటున్నారే కాని రాముడిలో ఉన్న సద్గుణాలు బిజెపిలోప మాత్రం కనిపించడం లేదన్నారు. ఇంకెంతకాలం రాముడిని వాడుకుంటారని ప్రధాని మోడీని ఉద్దేశించి సిబాల్ ప్రశ్నించారు. త్వరలోనే అయోధ్యలోని రామాలయంలోకి శ్రీరాముడు రాబోతున్నాడని, వచ్చే శ్రీరామ నవమికి ఆలయంలో జరిగే పూజలు ప్రపంచానికి ఆనందాన్ని కలిగిస్తాయని మోడీ ట్వీట్ చేశారు. సమాధానంగా కపిల్ సిబాల్ రాముడిలోని కరుణ, ప్రేమ, విధేయత, ధైర్యసాహసాలు, శౌర్యం మీలో కనిపించవని ఆయన సద్గుణాలను మీరెందుకు స్వీకరించరని ప్రశ్నించారు.

# 14మంది చిన్నారులకు హెచ్ఐవి , హెపటైటిస్ రక్తమార్పిడిలో నిర్లక్ష్యంపై విమర్శలు

**న్యూఢిల్లీ,అక్టోబరు 25 :** రక్తమార్పిడి చేసే సమయంలో నిర్లక్ష్యం14 మంది చిన్నారుల జీవితాలను ప్రమాదంలో పడేసింది. కలుషిత రక్తం ఎక్కించడం వల్ల వారికి హెచ్ఐవీ,హైపటైటిస్, బి.సీ సోకినట్లు తేలిపింది. ఉత్తరప్రదేశ్‌లోకి కాన్పూర్‌కు చెందిన లాలా లజపతిరాయ్ ఆసుపత్రిలో ఈఘటన వెలుగులోకి వచ్చింది. దీనిపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది.ఆ 14 మంది చిన్నారులు తలసేమియాతో బాధపడుతున్నారు. వారికి ఎప్పటికప్పుడు రక్తమార్పిడి చేయించుకుంటున్నావారిలో ఏడుమందికి హైపటైటిస్ బీ,ఐదుగురికి హైపటైటిస్ సీ, ఇద్దరికి హెచ్ఐవీ సోకినట్లు వైద్యులు గుర్తించారు. ఆ పిల్లలంతా ఆరు నుంచి 16 ఏళ్ల మధ్య వయసు వారే. ఇప్పటికే తల సేమియాతో బాధపడుతోన్న వీరిలో ఈ వైరస్‌లు మరింత ఇబ్బంది పెడతాయని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'మన ఆరోగ్య వ్యవస్థను డబుల్ ఇంజన్ ప్రభుత్వం మరింత ఆనారోగ్యంగా మార్చింది. తల సేమియాతో బాధపడుతోన్న14 మంది చిన్నారులకు కలుషితమైన రక్తం ఎక్కించిన ఘటన ఉత్తరప్రదేశ్‌లో వెలుగులోకి వచ్చింది.

ఇంతటి దారుణమైన నిర్లక్ష్యవైఖరి సిగ్గు చేటు.దసరా సందర్భంగా పది తీర్మానాలు చేసుకోవడం గురించి ప్రధాని మోడీ మాట్లాడారు.కానీ ఆయన ఎన్నడైన బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాల జవాబుదారీ గురించి ఆలోచించారా? అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే విమర్శించారు. ఆ పిల్లలంతా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారు. వీరికి అత్యవసర సమయాల్లో పలు ప్రవైటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రక్తం ఎక్కించారని మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఇన్ఫెక్షన్లు సోకడానికి కారణాలు గుర్తిస్తున్నట్లు కాన్పూర్ వైద్యాధికారులు వెల్లడించారు.

# ఐక్యరాజ్యసమితి చీఫ్ గుటెరస్ వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ ఆగ్రహం

## రాజీనామా చేయాలని డిమాండ్



**జెరూసలెం, అక్టోబర్ 25:** ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్‌పై ఇజ్రాయెల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. గాజాలో అంతర్జాతీయ మానవతా చట్టాల ఉల్లంఘన జరుగుతోందనే విషయం క్లియర్‌గా కనపడుతోందని అన్నారు. అంతర్జాతీయ మానవతా చట్టాలకు ఏ ఆయుధ పోరాటం కూడా ఎక్కువ కాదని చెప్పారు. హమాస్ చేసిన దాడులు ఒక్కసారిగా జరిగినవి కాదని,గత 56 ఏళ్లుగా పాలస్తీనియన్లు దారుణమైన ఆక్రమణను అనుభవిస్తున్నారని చెప్పారు.ఇజ్రాయెల్ వెంటనే కాల్పులను విరమించాలని అన్నారు. గుటెరస్ చేసిన వ్యాఖ్యలపై అక్కడే ఉన్న ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కోహెన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుటెరస్‌పై వేలెత్తి చూపుతూ ఆయనపై మండిపడ్డారు. మిస్టర్ సెక్రెటరీ జనరల్, మీరు ఏ ప్రపంచంలో బతుకుతున్నారని ప్రశ్నించారు. హమాస్ చేసిన సింగిల్ అటాక్‌లో తమ దేశానికి చెందిన ఎంతో మంది పిల్లలతో పాటు అనేక మంది ప్రాణాలుకోల్పోయారని అన్నారు. గాజా ఆక్రమణ కోసమే ఈ దాడులు అనే వ్యాఖ్యలపై కోహెన్ స్పందిస్తూ 2005లో పాలస్తీనీయులకు గాజాను చివరి మిల్లీమీటర్ వరకు ఇజ్రాయెల్ అప్పగించిందని చెప్పారు. మరోవైపు, ఐక్యరాజ్యసమితిలో ఇజ్రాయెల్ రాయబారి గిలాడ్ ఎర్డాన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ గుటెరస్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మిలిటెంట్లు చేసిన దాడిలో కనీసం 1,400 మంది చనిపోయారు. 220 మందికి పైగా ప్రజలను బందీలుగా తీసుకెళ్లారు. దీంతో గాజాస్ట్రిప్‌పై ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు దిగింది. ఇప్పటి వరకు కనీసం 5,700 మంది పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ దాడుల్లో హతమయ్యారు.

# గాజాపై దండయాత్రకు సిద్ధమే: ఐడిఎఫ్ చీఫ్

**జెరూసలెం,అక్టోబరు 25 :** గాజాపై దండయాత్రకు తాము సిద్ధంగా ఉన్నామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ మరోసారి వెల్లడించింది. ఇజ్రాయెల్ హమాస్ మధ్య జరుగుతోన్న పోరు ప్రస్తుతం తగ్గు ముఖం పట్టే అవకాశాలు కనిపించడం లేదు. హమాస్ ఉగ్రవాదుల చెరలో బందీలను కాపాడే విషయంలో ఇజ్రాయెల్ కఠినంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో గాజాపై భూతల దాడులకు సిద్ధమైన టెల్ అవీవ్.. సరిహద్దు ప్రాంతంలో భారీ స్థాయిలో యుద్ధ ట్యాంకులను మోహరించింది. ఈ నేపథ్యంలో గాజాపై దండయాత్రకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ మరోసారి స్పష్టం చేసింది.

'ఒక మాట స్పష్టంగా చెప్పదలచుకున్నా గాజాపై దండయాత్రకు సిద్ధంగా ఉన్నాం. గాజాలో చొరబాటుకు సరైన సమయం కోసం వేచి చూస్తున్నాం. ఇందుకోసం దేశాధినేతలతో సమన్వయంతో పనిచేస్తున్నాం' అని ఇజ్రాయెల్ డిఫెన్స్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ హెర్జి హాలేవీ పేర్కొన్నారు. సరిహద్దు ప్రాంతంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. శత్రువుపై దాడి చేయడానికి ప్రతి నిమిషాన్ని వ్యూహాత్మకంగా వినియోగించుకున్నట్లు చెప్పారు.అటు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహూ కూడా తదుపరి పోరుకు సిద్ధంగా ఉన్నామంటు వ్యాఖ్యానించారు. ఇలా గాజా దండయాత్ర అనివార్యమని ఇజ్రాయెల్ భావిస్తున్న తరుణంలో అమెరికా మరోసారి స్పందించింది. గాజాపై భూతల దాడుల అంశంపై మాట్లాడిన అమరికా అధ్యక్షుడు జోబైడెన్ .. ఈ విషయంలో ఇజ్రాయెల్ స్వయంగా నిర్ణయాలు తీసుకోగలదని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే, గాజా వాసులు హమాస్ ఉగ్రవాదుల ఉనికిని తమకు తెలియచేయాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ కోరింది. అలా చెప్పిన వారికి ప్రైజ్‌మనీని అందజేస్తామని ప్రకటించింది. ఉగ్రవాదుల ఉనికి చెప్పిన వారి వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ బహిర్గతం కానివ్వబోమని, చెప్పిన వారికి వారి ఇంటికి రక్షణ కల్పించే బాధ్యత ఇజ్రాయెల్ తీసుకుంటుందని హామీ ఇచ్చింది. మీరు ప్రశాంతంగా బతకడంతోపాటు మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఈ మానవతా సహాయాన్ని చేయాలని గాజా వాసులను కోరింది.



# 'ఈ డిగ్రీపట్టాదారు దేశాన్ని అమ్మేస్తారు': మహువా 'నకిలీ డిగ్రీ' విమర్శలపై దూబే కౌంటర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** తృణమూల్‌కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రా రాజకీయంగా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. తనపై ఆరోపణలు చేస్తోన్న బిజెపి ఎంపి నిషికాంత్ దూబేవి నకిలీ డిగ్రీలని మహువా విమర్శించగా, దూబే వాటికి దుబులిచ్చారు. మొయిత్రా తీసుకొని పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగారా? లేదా? అన్నదే ఇక్కడి ప్రశ్న అన్నారు.' పార్లమెంట్ ప్రొటోకాల్, జాతీయ భద్రత, ఎంపీ ప్రవర్తన, అవినీతి వంటి వాటి గురించి ఇక్కడ ప్రశ్నలున్నాయి. దుబాయ్‌లో ఆమె పార్లమెంట్ ఐడీ ఇతరులు ఉపయోగించారా? డబ్బు తీసుకొని పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగారా? విదేశీ ప్రయాణాలకు ఖర్చులు ఎవరు భరించారు? ఆ ప్రయాణాల కోసం లోక్‌సభ స్పీకర్, విదేశాంగ శాఖ అనుమతులు తీసుకున్నారా? వంటి ప్రశ్నలకు ఆమె సమాధానం చెప్పాలి. ఈ ప్రశ్నలు అదానీ, డిగ్రీ, దొంగతనం గురించి కాదు. డిగ్రీ హోల్డర్ దేశాన్ని అమ్మేస్తారు. డబ్బు కోసం ఆమె తన మనస్సాక్షిని అమ్ముకున్నారు' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనవి నకిలీ డిగ్రీలంటూ మహువా చేసిన విమర్శలను గతలోనే దూబే ఖండించారు. అదానీ గ్రూప్‌ను, ప్రధాని మోడీని లక్ష్యంగా చేసుకునేందుకు ప్రముఖ వ్యాపారవేత్త దర్శన్ హీరానందానీ నుంచి మహువా రూ.2 కోట్లతో పాటు ఖరీదైన బహుమతులు తీసుకున్నారని ఇటీవల దూబే ఆరోపించారు. మహువా భారత్‌లోనే ఉండగా, ఆమె లోక్‌సభ ఐడీని దుబాయ్ నుంచి మరొకరు వినియోగించారంటూ బాంబు పేల్చారు. వెంటనే ఆమెను సస్పెండ్ చేయాలని కోరుతూ, లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాశారు. ప్రస్తుతం ఈ వ్యవహారం లోక్‌సభ నైతిక విలువల కమిటీ వద్దకు చేరింది. అలాగే దీనిపై లోక్‌పాల్‌కు ఫిర్యాదు చేసినట్లు దూబే ఇప్పటికే వెల్లడించారు.



# డివైడర్‌ను ఢీకొట్టిన మాజీ సీఎం కారు.. రావత్‌కు స్వల్పగాయాలు

**సిమ్లా,అక్టోబరు 25 :** కాంగ్రెస్ సీనియర్ నేత, ఉత్తరాఖండ్ మాజాముఖ్యమంత్రి హరీశ్ రావత్ కారు డివైడర్‌ను ఢీకొట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేత ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి హరీశ్ రావత్‌కు పెను ప్రమాదం తప్పింది.ఉదమ్ సింగ్ నగర్ జిల్లాలో ఆయన కారు రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో రావత్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మంగళవారం రాత్రి కొందరు కార్యకర్తలతో కలసి ఆయన హల్ద్వానీ కాశీపుర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. బజ్‌పూర్ రైల్వే క్రాసింగ్ సమీపంలో ఓ వాహనాన్ని ఓవర్ టేక్‌చేసేందుకు ప్రయత్నించే క్రమంలో హరీశ్‌రావత్ కారు డ్రైవర్ వాహనం పై నియంత్రన కోల్పోవడంతోఈ ప్రమాదం చోటు చేసుకుంది. మరోవైపు ఇదే విషయాన్ని హరీశ్ రావత్ తన ఎక్స (ట్విటర్‌లో )ఖాతాలో షర్ చేసుకున్నారు. కారు డ్రైవర్ డివైడర్‌ను ఢీకొట్టిన ఘటనలో తనక స్వల్పగాయాలైనట్టు పేర్కొన్నారు. ఎవరూ ఆందోళ చెందాల్సిన అవసరం లేదన్నారు. తనతో ప్రయాణించిన వారూ క్షేమంగా ఉన్నారన్నారు.



# దేశంలో కరోనా తాజా కేసులు - 14

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 14 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,075కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,551మంది కోలుకోగా 231 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,293కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,831కి చేరగా, 80,23,241 మంది వరకు కోలుకున్నారు. 1,48,562 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,381కి చేరింది.అందులో 68,35,319 మంది కోలుకున్నారు. 72,04 3మంది మరణించారు.

# మరో ఇద్దరు మంత్రులపై జిన్‌పింగ్ వేటు కారణాలపై నోరు మెదపని బీజింగ్!

**బీజింగ్, అక్టోబరు 25:** రెండు నెలలుగా కనిపించకుండా పోయిన రక్షణ శాఖ మంత్రి జనరల్ లీ షాంగ్‌ఫూను చైనా ప్రభుత్వం పదవి నుంచి సాగనంపిన విషయం విదితమే. అయితే కేవలం అతడే కాకుండా ఆర్థిక శాఖ మంత్రి లియు కున్ శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి వాంగ్ జిగాంగ్‌లపైనా జిన్‌పింగ్ ప్రభుత్వం వేటు వేసింది. వీరిద్దరి ఉద్వాసనకు గల కారణాలను వెల్లడించలేదు. దీంతో ఒకేసారి ముగ్గురు మంత్రులను తొలగించినట్లయింది. లియు కున్ స్థానంలో లాన్ ఫోవాన్, జిగాంగ్ స్థానంలో యిన్ హెజున్‌లకు బాధ్యతలు అప్పగించినట్లు చైనా అధికారికంగా ప్రకటించినట్లు ఒక కథనం తెలిపింది. ఇదిలా ఉండగా, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మూడోసారి అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచి చాలా మంది పారిశ్రామికవేత్తలు, మంత్రులు అదృశ్యమవుతున్నారు. ఈ యేడాది మేలో నాటి విదేశాంగ మంత్రి కిన్ గాంగ్ ఇలానే మాయమయ్యారు. తర్వాత కొన్ని రోజులకు ఆయన్ను పదవి నుంచి తప్పించి, ఆ బాధ్యతలను అంతకుముందు నిర్వహించిన వాంగ్ యీకే అప్పగించారు. ఈ యేడాది మార్చిలో రక్షణ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జనరల్ లీ షాంగ్‌ఫూ కూడా ఆగస్టు 29 తర్వాత అదృశ్యమయ్యారు. ఆయన్నూ పదవి నుంచి తొలగించినట్లు కొన్ని కథనాలు వెల్లడయ్యాయి.

# సుశీల్‌కుమార్ షిండే రాజకీయాలకు గుడ్‌బై

**న్యూఢిల్లీ,అక్టోబరు 25 :** 2024లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. మహారాష్ట్రాకు చెందిన ఓ సీనియర్ నేత కీలక ప్రకటన చేశారు. క్రియాశీల రాజకీయాలనుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.మహారాష్ట్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీకిచెందిన సీనియర్ నేత సుశీల్ కుమార్ షిండే రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రటించారు. ప్రస్తుతం ఆయన వయసు 82 ఏళ్లు అయితే, రాజకీయాల నుంచి తప్పుకున్నప్పటికీ పార్టీకి అవసరమైనప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ మేరకు నేషనల్ ఛానెల్‌తో షిండే మాట్లాడుతూ .. నేను రాజకీయాల నుంచి తప్పుకున్నప్పటీ పార్టీకి అవసరమైనప్పుడల్లా అందుబాటులోనే ఉంటాను. రెండేళ్ల క్రితమే ఈనిర్ణయం తీసుకున్నాను. ఇక రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సోలాపూర్ నియోజకవర్గం నుంచి తన కూతురు ప్రణితి షిండే పోటీ చేయాలని కోరుకున్నట్లు తెలిపారు.ఏనేను సోలాపూర్ నుంచి పోటీ చేసేవాడవినని.. ఇప్పుడు ఆస్థానం నుంచి నా కూతురు ప్రణితి షిండేపోటీ చేయాలనేది నా కోరిక.

ఇదే విషయాన్ని పార్టీ దృష్టికి కూడా తీసుకెళ్లాను. అయితే,చివర్లో ఎవరు పోటీ చేయలనేది ఢిల్లీ కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయిస్తుంది. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫలా స్థానం నుంచి పోటీ చేయాలన్న తమ కోరికను వ్యక్తం చేస్తున్నాన్ను. అనిచెప్పుకొచ్చారు. కాగా షిండేకూతురు 42 ఏళ్ల ప్రణతికి షిండే ప్రస్తుతం రాజకీయాల్లో ఉంది. ఆమె ఇప్పటికే సోలాపూర్‌సిటీ నుండి సిటీ సెంట్రల్ అసెంబ్లీ స్థానం నుంచి మూడుసార్లు శాసనసభ్యురాలుగా ఎన్నికయ్యారు.



# కేంద్ర సర్కారు కేవలం ఆ ఇద్దరు వ్యాపారవేత్తలను అభివృద్ధి చేస్తుంది: ప్రియాంకాగాంధీ

**న్యూఢిల్లీ,అక్టోబరు 25 :** కేంద్ర ప్రభుత్వం కేవలం ఇద్దరు వ్యాపారులను అభివృద్ధి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఎద్దేవా చేశారు. విమానాశ్రయాలు, ఓడరేవులు, ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ సర్కారు వాళ్లకే ధార దత్తం చేస్తుందోని ఆమె విమర్శించారు. దేశంలో బడా వ్యాపారులైన గౌతమ్ ఆదానీ, ముకేశ్ అంబానీల పేర్లను నేరుగా ప్రస్తావించకుండా వాళ్లను ఉద్దేశించి ప్రియంకాగాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. కానీ, ఈ ప్రభుత్వం నుంచి లబ్ది పొందుతున్న ఆ ఇద్దరు బడా వ్యాపారుల గాని, కేంద్ర సర్కారు గానీ నిరుద్యోగుల కోసం ఎలాంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించడం లేదని ప్రియాంక గాంధీ ఆరోపించారు. వాళ్లకో లక్ష్యం, ప్రణాళిక అనేవి బొత్తిగా లేకుండా పోయాయని ఆమె విమర్శించారు. మోడీ ముల్లె ఖాళీగా ఉన్నదని, కానీ ఆయన మాత్రం అనుచిత హామీలతో ఊదరగొడుతున్నారని మండిపడ్డారు. ప్రధాని మోడీ మహిళా రిజర్వేషన్ గురించి మాట్లాడారని, కానీ అది పదేళ్ల తర్వాత అమలవుతుందని ప్రియాంక గాంధీ తెలిపారు.ఆయన కుల గణన ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఈస్టర్న్ రాజస్థాన్ కెనాల్ ప్రాజెక్టు గురించి హామీ ఇచ్చిన కేంద్రం.. ఇప్పటి వరకుఆ ప్రాజెక్టు కోసం చేసేందేమీ లేదని ఎద్దేవా చేశారు. బీజేపీ ఇచ్చిన హామీలను తుంగలోతొక్కుతోందని , కానీ , కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిందని చెప్పారు.



# అమ్మఒడి, విద్యాదీవెనలే సామాజిక సాధికారత అంటేఎలా?



### - చంద్రబాబు దళితులకు పెట్టిన 27 పథకాలు అమలు కావటం లేదని ఏ నాయకుడైనా సిఎంకు తెలిపారా? - మీడియా సమావేశంలో మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు సూటి ప్రశ్న

**అమరావతి, అక్టోబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ పాలనలో ఐదుగురు మంత్రులున్నా దళితులకు ఉపయోగం లేదని మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు ధ్వజమెత్తారు. జగన్ పాలనలో 27 మంది దళిత ఎమ్మెల్యేలున్నా దళితుల బాగుకోసం ఏవిధంగానూ సహకరించటం లేదని అన్నారు. బుధవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆనంద్‌బాబు మీడియాతో మాట్లాడారు.. జగన్‌రెడ్డి ప్రభుత్వం సామాజిక సాధికార బస్సు యాత్రలు దేనికి చేస్తుందో అర్థం కావటం లేదన్నారు. రీజనల్ వారీగా చేస్తున్నారని, దీని వల్ల ఉపయోగమేంటని ప్రశ్నించారు.. అసలు జగన్‌కు సామాజిక సాధికారత అంటే అర్థం తెలుసా అని ప్రశ్నించారు. దళిత మంత్రులు, నాయకులకు ఇన్నాళ్లు సామాజిక సాధికారత గుర్తుకురాలేదా? అని నిలదీశారు.. గతంలో దేశంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని , అంతరానితనం అస్పృశ్యతల మధ్య కొట్టుమిట్టాడుతుంటే బిఆర్ అంబేద్కర్ వారికి రాజ్యాంగం ప్రకారం ప్రత్యేక హక్కులు , రాయితీలు, రిజర్వేషన్లు కల్పించారని అనాననరు. కేంద్రంలో గానీ, రాష్ట్రంలోగానీ, అధికారంలోకి వచ్చేప్రభుత్వాలు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను దళితులు, గిరిజనులకు కల్పిస్తూ వచ్చారన్నారు. అణగారిన వర్గాలను ఉన్నత వర్గాలతో సమానంగా చేయటమే సాధికారత అని అన్నారు . వైకాపా ప్రభుత్వంలో సామాజిక సాధికారత లేదన్నారు. వైకాపా ప్రభుత్వం సాధికారత సాధించే దిశగా ఎపుడూ పోలేదన్నారు. అందుకు ఏ ఒక్క పథకం అమలు చేయలేదని దుయ్యబట్టారు. సామాజిక న్యాయాన్ని అటకెక్కించారని ఆరోపించారు. అనాధిగా వస్తున్న పథకాలను రద్దుచేసిందన్నారు.

**టిడిపి హాయాంలో బెస్ట్ అవైలబుల్ స్కూళ్లద్వారా 70 వేల మందికి లబ్ధి:** బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ద్వారా నాలుగేళ్లలో 70వేల మంది విద్యార్థులకు కార్పొరేట్ స్కూళ్లలో చదువుకోవటానికి అవకాశం కల్పించామని, ఈ ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూళ్లను రద్దుచేసిందన్నారు. రద్దు చేసినందుకు హైకోర్టుకువెళ్లామని, ఈ పథకాన్ని పునరుద్ధరించాలని హైకోర్టు ఆర్డర్ వేసిందన్నారు.. దాదాపు 4 వందల కోట్లు తాగునీటి పథకానికి సబ్ ప్లాన్ నిధులు వెచ్చించామని తెలిపారు.. రూ.16 వందల కోట్లు సిసి రోడ్లకు ఖర్చుపెట్టామన్నారు..4లక్షల మందికి ఎస్సీ కార్పొరేషన్ బ్యాంకు లింక్‌డ్ స్కీములను అందించామన్నారు. చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన 27 పథకాలను రద్దుచేస్తే మాట్లాడే దమ్ము, ధైర్యం నేటి వైకాపా మంత్రులకు, ఎమ్మెల్యేలకు లేకపోయిందన్నారు. భూమిలేని దళితులకు వేల ఎకరాలుకొనిచ్చింది తెదేపా ప్రభుత్వమే అని అన్నారు.. ఆ భూముల్ని నేడు వైకాపా ప్రభుత్వం లాక్కుందన్నారు.

**ఎమ్మెల్సీ అనంతబాబు మర్డర్ చేసినా ..ఆయనకు రెడ్ కార్పెట్:** వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు తన వద్ద డ్రైవర్‌గా పనిచేసిన సుబ్రహ్మణ్యం అనే దళితుడిని చంపేసి శవాన్ని తీసుకెళ్లి డోర్ డెలివరీ చేస్తే మొక్కుబడిగా పార్టీనుంచి సస్పెండ్ చేశామని చెప్పి, రాచమర్యాదలతో జైలు నుంచి తీసుకొచ్చారన్నారు.. అతనికి రెడ్‌కార్పెట్ పరిచారని అన్నారు.. సిఎం నిర్వహించే లెజిస్లేచర్ పార్టీ సమావేశాల్లో తూర్పుగోదావరి జిల్లాలో సిఎంనిర్వహించిన సమావేశాల్లో చెట్టాపట్టాలేసుకుని తిరిగారని విమర్శించారు.

**ఇసుక మాఫియాను ప్రశ్నించినందుకు వరప్రసాద్‌కు శిరోముండనం :** ఇసుక మాఫియా గురించి ప్రశ్నించాడని వరప్రసాద్ అనే దళితుడిని పోలీసు స్టేషన్‌లో శిరోముండనం చేశారని దుయ్యబట్టారు.. సిఎం సొంత జిల్లాలో నాగమ్మను హత్యచేస్తే అడగటానికి వెళ్లిన టిడిపి నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టు కేసులు పెట్టారని అన్నారు.. మీ ప్రభుత్వం సాధికారత గురించి మాట్లాడటమా? అని నిలదీశారు..

నాలుగు దళిత నియోజకవర్గాల మధ్య ఉన్న రాజధాని అమరావతిని నిర్వీర్యం చేసి నిస్తేజం చేశారన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులు ఆందోళన చేస్తుంటే వారి చేతులకు బేడీలు వేసి నడిపించారని విమర్శించారు.. పైగా వారిపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారని ఆరోపించారు.

# సామాజిక సాధికారిక బస్సు యాత్రను విజయవంతం చేద్దాం

### - ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు జగనన్న ప్రభుత్వం చేసిన మేలును వివరించేందుకు- వైఎస్సార్సీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో** రేపటి దినం శింగనమల నియోజకవర్గం నుంచి ప్రారంభం కానున్న సామాజిక సాధికారిక బస్సు యాత్రకు వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే పద్మావతి పిలుపునిచ్చారు. బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని డా.బిఆర్.అంబేద్కర్ సర్కిల్‌లో జరగనున్న బస్సు యాత్ర సభా స్థలాన్ని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. నాలుగున్నరేళ్లలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు జరిగిన అభివృద్ధి, సంక్షేమాలపై ఉత్తరాంధ్రలో ఇచ్ఛాపురం, కోస్తాంధ్రలో తెనాలి, రాయలసీమలో శింగనమల నుంచి ప్రారంభం కానుందన్నారు. ఈ బస్సు యాత్ర శింగనమల నుంచి ప్రారంభమై బుక్కరాయసముద్రం చేరుకొని డా.బిఆర్.అంబేద్కర్ సర్కిల్ దగ్గర సాయంత్రం 3 గంటలకు బహిరంగ సభ ఉంటుందన్నారు. వైసీపీ అధిష్టానం మేరకు జరిగే బహిరంగ సభకు డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మంత్రి గుమ్మనూరు జయరాం, ఎంపి నందిగం సురేష్, నెల్లూరు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎంపి తలారి రంగయ్య, జిల్లా ఇన్‌చార్జ మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి హాజరవుతారన్నారను. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు గత టిడిపిలో పాలనలో నారా చంద్రబాబునాయుడు పనితీరును, వైఎస్‌ఆర్‌సిపి వచ్చిన నాలుగేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలును ప్రజలకు వివరించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,



బస్సు యాత్ర సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, స్థానిక నాయకులు

ప్రజాప్రతినిధులు, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట పట్టణంలో రూ.24 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

### - కానీ పారిశుద్ధ్య నిర్వహణ దుర్భరం

### -శానిటరీ సిబ్బందిని హెచ్చరించిన చైర్మన్ రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణం ఉభయ తెలుగు రాష్ట్రాలకు సరిహద్దు పట్టణంగా ఉండగా తాము అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే రూ.24 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు చేసినా పారిశుద్ధ్య నిర్వహణ తీరుపై ప్రజల నుండి అనేక ఫిర్యాదులు అందుతున్నాయని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర విచారం వ్యక్తంచేశారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య విభాగం సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ పరిపాలన పరంగా మంచి పేరు తెచ్చుకోవాలని, అభివృద్ధి పనులు వేగవంతంగా చారిత్రాత్మకంగా నిర్వహించాలని తాము చేస్తున్న ప్రయత్నానికి ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను తోడ్పాటు నందిస్తున్నారని అన్నారు. అయితే పారిశుద్ధ్య విభాగంలో సిబ్బంది బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తున్నందున ప్రజల నుండి ప్రతి నిత్యం ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. స్వచ్ఛజగ్గయ్యపేట ప్రధానమైన అంశమని, ఇక నుండి సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా క్రమశిక్షణా చర్యలు కఠినంగా తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన అన్ని హంగులు, సదుపాయాలను కౌన్సిల్ ద్వారా కల్పించామన్నారు. ట్రాక్టర్లు, ఆటోలు అని వార్డులకు సరిపోయేవిధంగా ఏర్పాటుచేసినా పారిశుద్ధ పనుల నిర్వహణలో లోపాలు ఎందుకు తలెత్తుతున్నాయో గమనించాలన్నారు. మన ఇంటిని మనం ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటామో అలాగే పట్టణాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచేవిధంగా పనులు చేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. కాగా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ నాగమల్లేశ్వరరావు, శానిటరీ అధికారి కొండూరి దుర్గాప్రసాదు, వైఎస్‌ర్‌సిపి నాయకులు టి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ శానిటరీ సిబ్బందికి సూచనలిస్తున్న చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

# ఎపిఎస్‌ఆర్టీసి పార్శిల్ సేవలతో పాటు డోర్‌డెలివరి సదుపాయం

**విజయవాడ,అక్టోబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఏపీఎస్‌ఆర్టీసీ) పార్శిల్‌సేవలను సుదీర్ఘకాలం నుంచి అందిస్తోంది.తాజాగా ఈ సదుపాయంతో పాటు డోర్‌డెలివరీ సేవలను అందుబాటులో తీసుకుని వస్తోంది.ఈ విషయాన్ని సంబంధిత విభాగాధికారి షేక్ అజ్మతుల్లా తెలిపారు.పార్శిల్ బుక్ చేస్తే ఏపీ పరిధిలోని 84 ప్రధాన నగరాలు.పట్టణాల్లో ఎక్కడైనా (10 కిలో మీటర్ల పరిధిలోని) డోర్ డెలవరి సదుపాయం ఉంటుందని వివరించారు. హైదారాబాద్ నుంచి ఏపీలోని 84 నగరాల్లో ఎక్కడికైనా డోర్‌డెలవరి సదుపాయం ఉంది.హైదారాబాద్‌లో మాత్రం డోర్ డెల్‌వరీ సదుపాయం లేదని, కేవలం బుక్ చేసుకునేందుకు మాత్రమే అవకాశం ఉందని ఆజ్మతుల్లా తెలిపారు.హైదారాబాద్‌లో నగరంలో మొత్తం 64 బుకింగ్ ఏజెన్సీలు అందుబాటులో ఉన్నాయన్నారు.అక్టోబరు 26 నుంచి నవంబరు 25 వరకు డోర్ డెలవరి మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఒక కేజీ పార్శిల్‌కు డోర్ డెలివరి చార్జి రూ.15 ,ఆరు కిలోల వరకు రూ.30, 10కేజీల వరకు రూ.36,25 కిలోల వరకు రూ.48,25 కిలోల నుంచి 50 కిలోల వరకు రూ.59గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 7993081100 ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

# చంద్రగ్రహాణం: స్వయంభువుకు శాంతి అభిషేకం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 25 ప్రభాతవార్త** చంద్రగ్రహణం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.రాష్ట్రంలోని దేవాలయాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయంలోపూజా విధానాలు ప్రత్యేకంగా ఉంటాయి. గ్రహణాల సందర్భంగా రాష్ట్రంలోని అన్ని ఆలయాలను మూసివేస్తే శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వయంభువుకు' శాంతి అభిషేకాలు' నిర్వహించటం ఆనవాయితీ.ఈ నేపథ్యంలో ఈ నెల 28 శనివారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడ నున్నట్లు ఖగోళ శాస్త్రజ్ఞులు ప్రకటించారు. పౌర్ణమి రోజు వచ్చే ఈ గ్రహణం అర్థ రాత్రి దాటిన తరువాత ఏర్పడుతుందని ఆలయ పౌరోహితులు అర్థగిరి స్వామి బుధవారం వివరించారు. ఆ రోజు అర్థరాత్రి దాటిన తరువాత ఆలయాన్ని తెరచి ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశునికి శాంతి అభిషేకాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఆయన అందించిన సమాచారం మేరకు శనివారం రాత్రి ఉదయం ఆదివారం 12.30గంటలకు గ్రహణం ప్రారంభం అవుతుందని ఈ సందర్భంగా మధ్య కాలంలో స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తామని వివరించారు.అంటే రాత్రి 1.30గంటలకు సంకల్పం చేయబడుతుందన్నారు.

**విభిన్న సంప్రదాయం:** గ్రహణాల సందర్భంగా దేవాలయాలను మూసివేయటం గ్రహణం వీడిన తరువాత శుద్ధి చేయటం,పూజలు నిర్వహించటం ఆనవాయితీ.అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో భిన్న రీతిలో ఆచార వ్యవహారాలుంటాయి.ఈ ఏడాది వచ్చే చివరి గ్రహణం చంద్రగ్రహణం కావటంతో శనివారం రాత్రి ఏకాంత సేవ వరకు సేవలు యథాతథంగా నిర్వహించబడుతుందని వివరించారు. రాత్రి 1.30గంటలకు స్వామి అమ్మవార్ల అభిషేకాలు నిర్వహించిన తరువాత ఆలయాన్ని మూసివేసి ఆదివారం వేకువ జామున శుద్ధి చేసి యథాతథంగా భక్తులను సేవలకు అనుమతించనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.



**అర్చకులతో చర్చలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆచార వ్యవహారాలకు సంబంధించి గ్రహణ కాల పూజలకు సంబంధించి ఆలయ అర్చకులు డాక్టర్‌స్వామినాథన్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామి ప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్‌తో చర్చించామని ఇఒ కె వి సాగర్‌బాబు వివరించారు. ఇక్కడి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు సంబంధించి సుదీర్ఘంగా చర్చించిన మీదట శనివారం అర్థరాత్రి దాటిన తరువాత గ్రహణ కాలంలో శాంతి అభిషేకాలు నిర్వహించినట్లు ఇఒ సాగర్‌బాబు వివరించారు.

**గ్రహణ కాల శాంతాభిషేకం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే గ్రహణ కాలాభిషేకంను శాంతి అభిషేకంకు సంబంధించిన వివరాలను ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వివరించారు.సాధారణంగా గ్రహణం సందర్భంగా ఆలయాలను మూసివేసి గ్రహణం వీడిన తరువాత ఆలయాన్ని తీసి శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి తరువాత దర్శనాలకు అనుమతించటం జరుగుతుందన్నారు. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం అర్థరాత్రి 12గంటల 30 నిముషాల నుంచి 2.30 గంటల వరకు గ్రహణంలో స్వామి అమ్మవార్లను శాంతిపజేయుటకు అభిషేకాలను నిర్వహించనునట్లు తెలిపారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదు కాలాల్లో అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి అని వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేదని వివరించారు.

# స్కూల్ పుస్తకాల్లో ఇండియా బదులు భారత్

### ప్రతిపాదించిన ఎన్‌సిఇఆర్‌టి కమిటీ

**న్యూఢిల్లీ,అక్టోబరు 25 :** దేశం పేరును ఇండియా నుంచి భారత్‌గా పాఠ్యపుస్తకాల్లో ఇండియాపేరును ఎన్‌సీఈఆర్‌టీ కమిటీ ప్రతిపాదించింది. అన్ని స్కూల్ పుస్తకాల్లో ఈ మార్పు చేయాలని పేర్కొన్నది. 19మంది సభ్యులతో కూడిన కమిటీ ఈ ప్రతిపాదన చేసింది. హిందువులు సాధించిన యుద్ధ విజయాలపై పుస్తకాల్లో ఎక్కువ ఫోకస్ చేయాలని కమిటీ పేర్కొంది. ఇటీవల జరిగిన జీ 20 సదస్సు సమయంలో.. ఇండియా నేమ్‌ప్లేట్ ఉన్న స్థానంలో భారత్ అని రాసిపెట్టిన విషయం తెలిసిందే. భారత్ నేమ్‌ప్లేట్ ఉన్న స్థానంలో భారత్ అని రాసిపెట్టి ఉంది. భారత రాష్ట్రపతి, భారత ప్రధాని అని పలు సందర్భాల్లో వాడారు. ప్రసుత్తం దేశవ్యాప్తంగా పాఠ్యపుస్తకాల్లోనూ ఇండియా పేరు భారత్‌గా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్కూల్ పుస్తకాల్లో భారత్ అని రాయాలని ఎన్‌సీఈ ఆర్‌టీ కమిటీ ప్రతిపాదన చేసింది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసర్చ్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలోని ఉన్నత స్థాయి కమిటీ చేసి సూచల ప్రకారం స్కూల్ కరిక్యూలమ్‌ను మార్చనున్నారు. పాఠ్యపుస్తకాల్లో ఇండియాకి బదులు భారత్ అని రాయాలని కమిటీ ఛైర్మన్ సీఐ ఇజాక్ సూచన చేశారు. ప్రాచీన చరిత్రకు బదులుగా సిలబస్‌లో క్లాసికల్ చరిత్రను ప్రవేశపెట్టాలని సూచించారు. అన్ని సబ్జెక్టులకు చెందిన సిలబస్‌లో ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్‌నుకూడా ప్రవేశపెట్టాలని సూచించారు. అన్ని సబ్జెక్టులకు చెందిన సిలబస్‌లో ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్‌ను కూడా ప్రవేశపెట్టాలని కమిటీ ప్రతిపాదించింది. అయితే ప్యానల్ ఇచ్చిన ప్రతిపాదనలపై ఇప్పటి వరకు అధికారిక నిర్ణయం తీసుకోలేదని ఎన్సీఈఆర్టీ తెలిపింది. యుద్ధాల్లో హిం దువులు సాధించిన విజయాలను హైలెట్ చేస్తూ పాఠ్యపుస్తకాలను రూపొం దించాలని ప్రతిపాదించినట్లు ఇజాక్ తెలిపారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాల సీలకి తగిన రీతిలో స్కూల్ బుక్స్‌ను రూపొందించినట్లు ఎన్సీఈఆర్టీ ప్రయత్నాలు చేపట్టింది. సిలబస్ తయారీ కోసం ఇటీవల 19 మంది తో కొత్త కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ ప్రతిపాదనల గురించే ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి.

# కొడాలి నాని మాటలను స్వాగతిస్తున్నాం

### జగన్‌పై కొడాలి నానికి అక్కసు - సింహాన్ని బంధిస్తే శివంగిలా భువనేశ్వరమ్మ ముందుకు వచ్చారు - టిడిపి మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న వ్యాఖ్య

**అమరావతి, అక్టోబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** మృగరాజైన సింహానికి ఆపద రావటంతో సివంగి బయటకు వచ్చినట్టు చంద్రబాబుకు ఆపద రావటంతో భువనేశ్వరి బయటికొచ్చారని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి నేత బుద్ధా వెంకన్న పేర్కొన్నారు. బుధవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏనాడూ బయటకు వచ్చి రాజకీయాల్లో తలదూర్చని భువనేశ్వరమ్మ బయటకు వచ్చి' నిజం గెలవాలి'అని యాత్రం చేస్తుంటే కొడాలి నాని అవాకులు చవాకులు పేలుస్తున్నారని దుయ్యబట్టారు. మొదటిసారి కొడాలి నాని వాస్తవాలు మాట్లాడరని, జగన్ గురించి నిజాలు బయట పెట్టారన్నారు.. దీన్ని బట్టి మంత్రి పదవి పోయిందని జగన్‌పై కొడాలి నానికి అక్కసు ఉన్నట్టు తెలుస్తోందన్నారు. జగన్‌రెడ్డి అసమర్థుడు పనికిరాని వాడు అని కొడాలి నాని నోటి వెంట వచ్చిందన్నారు. ఇది వాస్తవమని అందరూ అనుకుంటున్నారని అన్నారు. కాకపోతే కొడాలి నాని జగన్‌రెడ్డి పేరుకు బదులు వేరే పేరు ఉచ్చరించారన్నారు. కొడాలి నాని మాట్లాడిన మాటలను మేం స్వాగతిస్తున్నామని చెప్పారు. జగన్‌రెడ్డికి 15 సీట్లు కూడ రావని తేలిపోయిందన్నారు.. అందుకే ఆయన దమ్ము, ధైర్యం కోల్పోయారన్నారు. 73 ఏళ్ల వయసులో కూడ చంద్రబాబు సింహం అని, అడవిని కాపాడటానికి మృగరాజు ఎలా ఉంటాడో రాష్ట్రాన్ని కాపాడటానికి చంద్రబాబు అలా ఉన్నారన్నారు. శేషాచల అడవుల్లోని గంధపుచెక్కల స్మగ్లర్లు అందూ జగన్ అనుచరగణమే అనాననరు. అడవిని కాపాడటానికి మృగరాజు ఉండాలని, జగన్‌రెడ్డి అనుచరగణం సంగతి చూడాలంటే చంద్రబాబు ఉండాలన్నారు. సింహం ఉంటే అడవిలోకి ఎవరూ దూరరని, అలాగే చంద్రబాబు రాష్ట్రంలో ఉంటే జగన్ లాంటి క్రూరులు భయపడతారన్నారు. తన ఆటలు సాగవు అని జగన్‌రెడ్డి తెలుసుకున్నారన్నారు. తను ఓడిపోతున్నట్టు గ్రహించారన్నారు. పిరికిపంద జగన్ ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా అవినీతి మరక అంటించి చంద్రబాబును జైలు వేయించారన్నారు. భువనేశ్వరమ్మ ఒక శివంగిలాగా మారారని అన్నారు. సింహాన్ని బంధిస్తే శివంగిలా భువనేశ్వరమ్మ ముందుకు వచ్చారన్నారు. కొడాలి నానిని గుడివాడ ప్రజలు గుడ్డలూడదీసి కొడతారన్నారు. ఆఖరికి కొడాలి నాని భార్య, పిల్లలు సైతం ఆయన్ని అసహ్యించుకుంటున్నారని, ఈ విషయం కొడాలి నాని తన మిత్రులను అడిగినా తెలుస్తుందన్నారు. కొడాలి నానితన వాగుడును కట్టిపెట్టాలని, గుడివాడలో కొడాలి నాని ఓడిపోవటం ఖాయం అన్నారు.



# రాష్ట్రంలో యధేచ్ఛగా డ్రగ్స్ దందాలు

**హైదరాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో డ్రగ్స్ ముఠాలు రెచ్చిపోతూ యధేచ్ఛగా తమ దందాలు కొనసాగిస్తూ సర్కారీ విభాగాలకు సవాల్ విసురు తున్నాయి. ఎన్నికల నిబంధనలు అమల్లోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీరోజు జరుగుతున్న తని ఖీలలో నగదు పాటు కోట్ల రూపాయల మాదకద్రవ్యాలు పట్టుబడుతుండడం గమనార్హం. పట్టుబడుతున్న మాదకద్రవ్యాలలో గంజాయి ఎక్కువగా వుంటుండగా దీని తరువాత ఇంకొన్ని రకాల డ్రగ్స్ సైతం భారీగానే దొరుతుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఎన్నికల వేళ పట్టుబడుతున్న మాదకద్ర వ్యాల విలువ పది రెట్లు అధికంగా వుండడం విశేషం. డ్రగ్స్‌తో పాటు వీటిని తరలిస్తున్న స్మగ్లర్లు సైతం పెద్ద సంఖ్యలో పట్టుబడుతున్నారు. రాష్ట్రంలో ఎన్నికల వేళ ఇప్పటి వరకు 340 కోట్ల రూపాయలకు పైగా నగదు, నగలు, ఇతర వస్తువులు జప్తు కాగా ఇందులో డ్రగ్స్ వాటా 16.94కోట్ల రూపాయలుగా తేలింది. ఇందులో 90శాతం గంజాయిదేవుండడంవిశేషం. ఇదే సమయంలో 18.67 కోట్ల అక్రమ మద్యం సైతం పట్టుబడింది.

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వేళ మాదకద్రవ్యాల ముఠాలు స్వైర విహారం చేయసాగాయి. డ్రగ్స్ కట్టడికి సర్కారు యాంటి నార్కోటిక్ బ్యూరో పేరిట టి.నాబ్ అని ఒ క ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం తెలిసిందే. ఈ విభాగానికి ముందు ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పేరిట మరో విభాగం వుండేది. ఇప్పుడా విభాగం ట్రై కమిషనరేట్ ప రిధిలో టి.నాబ్‌లో విలీనం అయ్యింది. అయితే జిల్లాలలో మాత్రం ఈ విభాగాలు



పనిచేస్తున్నాయి. డ్రగ్స్ కట్టడికి టి.నాబ్ వరుస దాడులు చేస్తూ పదుల సంఖ్యలో నేర గాళ్లను అరెస్టు చేస్తున్నా కొత్త ముఠాలతో పాటు పాత కేసుల్లో వుండి బెయిలుపై విడుదలైన స్మగ్లర్లు తిరిగి ఇదే దందాలో కొనసాగు తున్నారు. దీంతో డ్రగ్స్ దందాలు చే సేవారిని అరికట్ట డం పోలీసులకు కొంత కష్టంగా మారుతోంది. టి.నాబ్ ఏర్పాటయ్యాక ఇప్పటి వరకు వందమందికి పైగా కరుడు గట్టిన స్మగ్లర్లు పట్టుబడగా వందల కిలో ల గంజాయితో పాటు, పెద్ద ఎత్తున ఇతర డ్రగ్స్ పట్టుబడింది. ఇదే సమ యంలో హైదరాబాద్‌తో డ్రగ్స్ లింకులు కలిగిన కర్ణాటక, గోవా, మహారాష్ట్రకు చెందిన స్మగ్లర్లు పలువురు పట్టు బడ్డారు. వీరిలో నైజీరియన్లు కూడా పెద్ద సంఖ్యలో వున్నారు. వీరంతా వాంటెడ్ నేరగాళ్లు కావడం గమనార్హం. మొత్తం మీద డ్రగ్స్ కట్టడికి టి.నాబ్ అ ధికారులు తమవంతుగా కృషి చేస్తున్నా ఎన్నికల వేళ ఇతర ప్రాంతాలకు చెందిన డ్రగ్స్ ముఠాలు రాష్ట్రంలో యధేచ్ఛగా గంజాయితో పాటు ఇతర మాదకద్రవ్యాల స్మగ్లిం గ్ కొనసాగిస్తూనే వున్నారు. ఎన్నికల నిబంధనల నేపథ్యంలో పోలీసులు ఎక్కడికక్కడ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తుం డగా అనేక చోట్ల గంజాయి పెద్ద మొత్తంలో నిత్యం పట్టుబడుతూనే వుంది. తెలంగాణలో గంజాయి పంట సాగు గతంలో వున్నంతగా లేదని చెప్పాలి. పోలీసులతో పాటు అబ్కారీ అధికారుల వ రుస దాడుల కారణంగా గంజాయి సాగు చాలావరకు తగ్గింది. అయితే ఎపితో పాటు ఒడిషాలో గంజాయి సాగు ఇప్పటికీ భారీగా వుండడంతో స్మగ్లర్లకు వరంగా మారి ంది. ఒడిషా, ఎపిలకు వెళ్లి అక్కడి నుంచి గంజాయిని తెలంగాణకు తేవడం, ఇక్కడి నుంచి ఉత్తరాది రాష్ట్రాలకు స్మగ్లింగ్ చేయడం డ్రగ్స్ ముఠాలు ఇటీవల కాలంలో ఎ క్కువగా చేస్తుండడం గమనార్హం. వాహనాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేసుకుని గంజాయిని ఎపి, ఒడిషాల నుంచి స్మగ్లింగ్ తెలంగాణకు తేవడం ఇటీవల కాలంలో మరింత ఎక్కు వయ్యింది. ఈ క్రమంలోనే ఎన్నికల వేళ ఏర్పాటైన చెక్‌పోస్టుల్లో నగదు, నగల తరువాత భారీగా పట్టుబడు తున్నది గంజాయే కావడం విశేషం. గంజాయితో పాటు కొకైన్, ఎండిఎంఎ, హెరాయిన్ తరహా డ్రగ్స్ కూడా భారీగానే పట్టుబడుతు న్నాయి. రాష్ట్రంలో ఎన్నికల వేళ పట్టుబడుతున్న మాదకద్రవ్యాల విషయంలో పోలీ సులతో పాటు ఎలక్షన్ కమిషన్ అధికారులు సైతం షాక్‌కు గురవుతున్నారు. నిత్యం మాదకద్రవ్యాలు పట్టుబడుతుండగా వాటిని రవాణా చేస్తున్న స్మగ్లర్లు కూడా దొరికిపోతున్నా కొత్తగా స్మగ్లింగ్ చేసేవారు మా త్రం తమ కార్యకలాపాలను ఆపక పోవడం గమనార్హం. ఎన్నికల వేళ పట్టుబడ్డ డ్రగ్స్ ముఠాలలో కొన్నింటికి సంబంధాలుండగా మరికొ న్ని మాత్రం వేరు వేరుగా దందాలు కొనసాగిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. డ్రగ్స్ స్మగ్లర్లలో తెలుగు వారితో పాటు అన్ని ప్రాంతాల వారు వుండడం చెప్పుకో దగ్గ అంశం. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పట్టుబడ్డ డ్రగ్స్‌తో పోలిస్తే ప్రస్తుతం లభిస్తున్న డ్రగ్స్ ఎక్కువగా వుండడం విశేషం. ఎన్నికలకు ఇంకా 35 రోజుల వ్యవధి వుండడంతో అప్పటి వరకు ఇంకా ఎం తమేర మాదకద్రవ్యాలు పట్టుబడుతుందనేది చూడాల్సి వుంది.

### కొనసాగుతున్న నగదు, నగలు, ఇతర వస్తువుల జప్తు

# ఇప్పటి వరకు జప్తు అయిన మొత్తం సొత్తు రూ.340.11 కోట్లు

### నగదు రూ.119 కోట్లు, నగలు రూ.156 కోట్లు

**హైదరాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల వేళ ఆయా ప్రాంతాలలో పోలీసుల తనిఖీల్లో ఇప్పటి వరకు 340.11 కోట్ల రూపాయలకు పైగా నగదు, నగలు, అక్రమ మద్యం, మాదకద్రవ్యాలు, ఇతర వస్తువులు పట్టుబడ్డాయి. పట్టుబడ్డ వాటిలో 19 కోట్ల 44 లక్షల 68 వేల 589 రూపాయల నగదు వుంది. అక్టోబర్ 24వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఒక్కరోజులో పట్టుబడ్డ నగదు రెండు కోట్ల 72 లక్షల 88 వేల 640 రూపాయలు కాగా ఇదే సమయంలో బంగారు, వెండి నగ లు 156 కోట్ల ఏడు లక్షల 76 వేల 979 రూపాయలు పట్టుబడ్డాయి. ఇందులో అక్టోబర్ 24వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఒక్కరోజులో పట్టుబడ్డ నగల విలువ ఆ రు లక్షల 78 వేల 400 రూపాయలు. ఇక అక్రమ మద్యం వరకు వస్తే 18 కోట్ల 67 లక్షల 91 వేల 880 రూపాయలుగా తేలింది. ఇందులో అక్టోబర్ 24వ తేదీ ను ంచి 25వ తేదీ వరకు ఒక్కరోజులో పట్టుబడ్డ అక్రమ మద్యం విలువ 96 లక్షల 89 వేల 59 రూపాయలు. మాదకద్రవ్యాల వరకు వస్తే ఇప్పటి వరకు 16 కోట్ల 94 లక్షల 73 వేల 517 రూపాయలుగా వుంది. అక్టోబర్ 24వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఒక్కరోజులో పట్టుబడ్డ డ్రగ్స్ విలువ 37 లక్షల 58 వేల 910 రూపాయ లుగా వుంది. చీరలు, ఇతర వస్తువులు ఇప్పటి వరకు 28 కోట్ల 91 లక్షల 89 వేల 143ల మేరకు పట్టుబడ్డాయి. ఇందులో అక్టోబర్ 24వ తేదీ నుంచి 25వ తేదీ వ రకు ఒక్కరోజులో పట్టుబడ్డ సరుకు విలువ 30 లక్షల 32 వేల 423 రూపాయలుగా వుంది. మొత్తం మీద ఇప్పటి వరకు పట్టుబడ్డ సరుకు విలువ 340 కోట్ల 11 ల క్షల 47 వేల 682 రూపాయలు కాగా ఇందులో అక్టోబర్ 24వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఒక్కరోజులో పట్టుబడ్డ సరుకు విలువ నాలుగు కోట్ల 44 లక్షల 80 వే ల 502 రూపాయలుగా ఉంది.

# డబుల్ ఇంజిన్ సర్కారుతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

## బిజెపి అధికార ప్రతినిధి జాఫర్ ఇస్లాం



**హైదరాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త:** తెలంగాణలో గెలిచేందుకు తాము సీరియస్‌గా పనిచేస్తున్నామని, డబుల్ ఇంజిన్ సర్కారుతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి అధికార ప్రతినిధి జాఫర్ ఇస్లాం అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కుటుంబం, అవినీతి గురించి బిఆర్ఎస్,ఎంఐఎం, కాంగ్రెస్‌లు ఆలోచిస్తున్నాయన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం బిజెపి పూర్తి మద్దతు తెలపడంలో పాటు రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిందన్నారు. ఇక్కడ ప్రజల అభ్యున్నతి కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒకే కుటుంబానికి లబ్ది చేకూరుతుందన్నారు. బిఆర్ఎస్ అంటే భ్రష్టాచార్ రిస్తేదార్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతికి పాల్పడే పార్టీ అన్నారు. ఎంఐఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బీ టీంగా పనిచేస్తుం దన్నారు. యుపిఏ బిఆర్ఎస్ ఎక్స్ట్రా ప్లేయర్‌గా పనిచేస్తుందన్నారు. ఈ పార్టీలు అన్ని అవినీతి చేయడానికి పనిచేస్తాయన్నారు. కర్ణాటకలో భారీగా డబ్బులు పోగేసుకుంటున్నారన్నారు. ఆ డబ్బు కాంగ్రెస్ పార్టీ నేత వద్దే దొరికిందన్నారు. తరలిస్తున్న డబ్బు కొంత మాత్రమేనని, వేలకోట్ల రూపాయల లింక్ దొరికిందన్నారు. కర్ణాటక నుంచి ఎన్నికలు జరుగుతున్న అన్ని రాష్ట్రాలకు డబ్బును పంపతున్నారన్నారు. కర్ణాటక కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారిందన్నారు. ఏజెన్సీ పెట్టుకుని డబ్బులు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ స్లీపర్ సెల్ అన్నారు. కర్ణాటక నుంచి తమిళనాడు ద్వారా తెలంగాణకు డబ్బు చేరుతుందన్నారు. బిజెపి పని చేయడం లేదని, కార్యకర్తలు కష్టపడి పనిచేసి అధికారంలోకి తీసుకుని వస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ ధన ప్రవాహాన్ని అడ్డుకునేందుకు బిజెపి కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. కెసిఆర్ పది సంవత్సరాల పాలనలో అనేక అక్రమాలు, అవినీతికి పాల్పడి దోచుకున్నారన్నారు. ప్రజల సొత్తు అక్రమంగా సంపాదించి ఎన్నికల్లో మభ్యపెట్టేందుకు వ్యతిరేకంగా వినియోగించే పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజల చైతన్యంగా ఆలోచించాలి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బలిదానమైన అమరవీరుల ఆశయాలు గుర్తు చేసుకుని ఓటేయాలి. ఎమ్మెల్సీ కవిత అవినీతిపై విచారణ జరుగుతోందన్నారు. విచారణ ఎట్టిపరిస్థిల్లోనూ ఆగదన్నారు. అవినీతికి పాల్ప డిన కవితను ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు.

# కర్ణాటక గోస తెలంగాణకు అవసరమా?

## ఒక్క అవకాశం అంటున్న కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

### కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన పెద్దపల్లి కాంగ్రెస్ నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్25:** ఒక్క అవకాశం ఇవ్వమంటున్న కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రమారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కరెంట్ విషయంలో కర్ణాటక గోస తెలంగాణకు అవసరమా? కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 3 గంటల కరెంటే దిక్కు అవుతుందని పేర్కొన్నారు. బుధవారంనాడు తెలంగాణ భవన్‌లో పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణరెడ్డి, రామ్మూర్తి తమ మద్దతుదారులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిద్దరికి కెటిఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లా డుతూ సొంతింటికి తిరిగి వచ్చిన సత్యనారాయణరెడ్డికి శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ ఎవర్నీ ఒన్ చేసుకోలేదని, అందరి నాయకులను దూరం చేసుకుందని తెలిపారు. బిఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజల పార్టీ అని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సమస్యలన్నీ తొలగిపోతాయని, ఎస్సారెస్పీకి పునరుజ్జీవనం పోసిన ప్రాజెక్టు కాళేశ్వరం అని తెలిపారు. వరద కాలువ సజీవంగా మారిందంటే కాళేశ్వరం వల్లనే... పెద్దపల్లి నియోజకవర్గం కూడా సస్యశ్యామలంగా మారిందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎక్కడ చూసిన పచ్చగా మారిందని కెటిఆర్ స్పష్టం చేశారు. 50 ఏండ్లుగా ఏమీ చేయలేని కాంగ్రెస్ మళ్లీ ఒక్క ఛాన్స్ అంటోందని కెటిఆర్ మండిపడ్డారు. కర్ణాటకలో కరెంట్ లేక రైతులు అరిగోస పడుతున్నారని, కాంగ్రెస్‌కు ఓటేసి తప్పు చేశామని కర్ణాటక ప్రజలు చెంపలేసుకుంటున్నారన్నారు. వ్యవసాయానికి




మూడు గంటల కరెంట్ చాలని రేవంత్‌రెడ్డి అంటున్నారని, పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే 3 గంటల కరెంటే దిక్కు అని హెచ్చరించారు. రాష్ట్రంలో నీళ్లు,విద్యుత్ సమస్యను పరిష్కరించుకున్నామని, కాబట్టి ప్రజలు ఆలోచించి ఓటేయాలని తెలిపారు. అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామన్నారు. కెసిఆర్ భరోసా పేరిట కొత్త కార్యక్రమాన్ని అమలు చేస్తామని కెటిఆర్ స్పష్టం చేశారు. ఒక్క అవకాశం ఇవ్వమంటున్న కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దని కెటిఆర్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. బిఆర్ఎస్‌ను తెలంగాణ ప్రజలు తమ ఇంటి పార్టీగా భావిస్తారని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కరీంనగర్ జిల్లా అంతా పచ్చగా మారిందని, రైతుబంధు కింద రూ.73వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. కెసిఆర్ భరోసా కింద తెల్ల రేషనన కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తామని, కెసిఆర్ భరోసా కింద 15 కొత్త కార్యక్రమాలు అమలు చేస్తామని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు.

# పోలింగ్ స్టేషన్‌లో కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

## హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికార రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త:** హైదరా బాద్ నగరంలో రిటర్నింగ్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్‌లో కనీస మౌలిక వస తులు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధి కారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఎన్నికల ఏర్పాటుపై డిప్యూటీ డిఈఓ అనుదీప్ దురిశెట్టితో కలిసి రిటర్నింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ రిట ర్నింగ్ అధికారులు తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలపై ర్యాంప్‌లు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వల్ల ప్రభుత్వ ప్రైవేటు స్థలాల్లో పార్కింగ్ సౌకర్యం స్థలాన్ని గుర్తించాలన్నారు. ఎన్నికల కమిషన్ ప్రతి పోలింగ్ కేంద్రంలో నిర్దేశించిన ఓటర్లు దాటిన పక్షం పోలింగ్ కేంద్రాల్లో ఆగ్జిలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. సాధ్యమైనంత తొందరగా ఇన్ఫర్‌మేషన్ స్లిప్‌లను ప్రతి ఇంటికి పంపిణీ చేయాలన్నారు. ఓటరు ఇన్ఫర్‌మేష్ స్లిప్‌లో ఓటరు ఎలక్ట్రోరోల్ సీరియల్ నెంబరు, పోలింగ్ తేది, పోలింగ్ స్టేషన్ సమయంతో కూడిన సమాచారం ఉంటుందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఇంటికి బిఎల్‌ఓల ద్వారా పంపిణీ చేయాలన్నారు. రాజకీయ నాయకుల ద్వారా ఓటరు స్లిప్‌లు పంపిణీ జరిగినట్లు ఆరోపణ వచ్చిన నేపథ్యంలో అట్టి బిఎల్‌ఓలపై కఠినంగా వ్యవహరిం చాలన్నారు. ఓటర్లు ఓటరు జాబితాలో తమ పేర్లను రీ చెక్ చేసుకోవడానికి కరపత్రాల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు. ఓటర్లు తమ పోలింగ్ కేంద్రానికి సులువుగా చేరే విధంగా రూట్ మ్యాప్‌ను రూపొందించి గుగుల్ మ్యాప్‌లో పొందుపరచాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో క్లెయిమ్స్ అండ్ అబ్జక్షన్స్‌లు వేగవంతంగా పూరిచేయాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఏఎస్‌డి లిస్టులను బిఎల్‌ఓ, సేకరించి రిటర్నింగ్ అధికా రులు రాజకీయ పార్టీల ఏజెండ్లకు సమాచారం అందించాలన్నారు. పోలింగ్ రోజు ఏఎస్‌డి జాబితాలో ఉన్న ఓటరు పోలింగ్ కేంద్రానికి వచ్చినట్లాయితే సరైన డాక్యుమెంట్‌లను పరి శీలించిన నేపత్యంలో ఓటు హక్కు కల్పించింది, అటి వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయా లన్నారు. ప్రతి ఓటరు ఫోన్ నెంబరు సేకరిం చాలన్నారు. దీని ద్వారా ఎస్ఎంఎస్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడానికి సంక్షిప్త సమాచారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో 80 సంవత్సరాలు పై బడిన వృద్దులు, దివ్యాంగులకు ఫారం.12డి ద్వారా ఇంటి వద్దే ఓటు వేసే వెసులుబాటు కల్పించడం జరిగింద న్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సందేహాలను నివృత్తి చేయడానికి ఓటరు అసిస్టెంట్ బూత్‌లను ఏర్పాటు చేయాలన్నారు. రిటర్నింగ్ అధికారులు తమకు కేటాయించిన డిస్ట్రిబ్యూసన్, రిసెప్షన్ సెంటర్‌లలో సెక్టోరియల్ అధికారుల ద్వారా అవసరమైన మరమత్తులు చేయాలన్నారు. డిస్ట్రిక్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ ప్లాన్‌పై పూర్తిగా అవగాహన కలిగిఉండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టరన స్నేహ శబరీష్, ఖైరతాబాద్ ఆర్‌ఓ జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రే, యాకత్‌పుర ఆర్‌ఓ వెంకటాచారి, కంటోన్మెంట్ సిఈఓ మధు కర్ నాయక్, అదనపు కమిషనర్ ఎలక్షన్ శంక రయ్యలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రారంభమైన వరి కోతలు

## పలు జిల్లాల్లో రైతులు బిజీ బిజీ

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణలో వరి కోతలు మొదలయ్యాయి. రాష్ట్రంలోని నిజామాబాద్, సూర్యాపేట్, కామారెడ్డి, భువనగిరి, నల్లగొండ, జనగామ తదితర జిల్లాల్లో తాజాగా రైతులు వరి కోతలను ప్రారంభించారు. ఈ జిల్లాల్లో ముందస్తు నాట్లు వేసే ఆనవాయితీ కొనసాగుతోంది. వానాకాలం సీన్ ప్రారంభమైన జూన్ నెలలోనే వరి నాట్లు వేసి 140 నుండి 150 రోజుల వ్యవధిలో పూర్తి చేశారు. ఇందులో భాగంగా సూర్యాపేట్ జిల్లాలో 4.44 లక్షల ఎకరాల్లోను, నిజామాబాద్‌లో 4.28 లక్షల ఎకరాలు, కామారెడ్డిలో 3.11 లక్షల ఎకరాలు, భువనగిరిలో 3.05 లక్షల ఎకరాలు, జనగామలో 2.14 లక్షల ఎకరాలు, నల్లగొండ జిల్లాలో 5.04 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. ఈ జిల్లాల్లో ముందస్తుగా నాట్లు వేసుకోవడంతో రైతుల పొలాలు ఇప్పటికే కోతకు వచ్చాయి. దీంతో హార్వెస్టర్ల సాయంతో నాలుగు రోజుల నుండి వరి చేలు కోసి ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు కల్లాలను ఇప్పటికే చదును చేసుకుంటున్నారు. అదేవిధంగా కోత సమయంలో మిషన్ పొలాల్లో దిగబడకుండా ఉండేలా రైతులు చర్యలు తీసుకుంటున్నారు. బాగా బురదగా ఉన్న పొలాల్లో కోతల కోసం చైన్ హార్వెస్టర్ మిషన్‌ను తెఇప్పించుకుంటున్నారు. ఈ జిల్లాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తూకం యంత్రాలు, ఇతర సామగ్రిని తరలిస్తున్నారు. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో ఈ నెలాఖరు నుండి కోతలు ప్రారంభం కానున్నాం.

# ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన ఎస్పీ కిరణ్ ఖరే

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాళేశ్వరంలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టును జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే బుధవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ ఖరే మాట్లాడుతూ..ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ.50వేలు నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకువెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసకు వెళ్లేవారు తగిన ఆధారాలను చూపాలని, లేని యెడల నగదు, ఇతర వస్తువులు, బంగారు ఆభరణాలే సీజ్ చేస్తామని వెల్లడించారు. ఎన్నికలను ప్రజాస్వామ్యయుతంగా స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా నిర్వహించడమే లక్ష్యంగా జయ శంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ పని చేస్తున్నదని తెలియజేశారు.




# రేవంత్ నుంచి ప్రాణహాని ఉంది..

## డిజిపికి విజయ్‌కుమార్ ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించబడిన నేత కురవ విజయ్‌కుమార్ డిజిపి అంజనీ కుమార్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. రేవంత్ నుంచి తనకు ప్రాణహాని వుందని విజయ్‌కుమార్ తన ఫిర్యాదులో తెలిపారు. గద్వాల్ నియోజికవర్గం టికెట్‌ను తనకు కాదని కొత్తగా పార్టీలో చేరిన వ్యక్తికి ఇవ్వడాన్ని తాను వ్యతిరేకించడంతో తనను పార్టీ నుంచి బహిష్కరించారని, ఇందుకు రేవంత్ రెడ్డి కారణమని ఆయన ఆరోపించారు. దీని తరువాత రేవంత్ అక్రమాలపై తాను ఎన్నికల సంఘానికి,ఈడీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో తనకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నాయని ఆయన తెలిపారు. తనకు ఫోన్ చేస్తున్న వారు రేవంత్ రెడ్డి అనుచరులేనని, ఈ నేపథ్యంలో తనకు భద్రతకల్పించాలని డిజిపిని కోరినట్లు విజయ్ కుమార్ తెలిపారు.ఫిర్యాదుపై డిజిపి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

# నిలిచిన సింగరేణి సోలార్ ప్లాంట్ అనుమతులు

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** సింగరేణి ఏర్పాటు చేయ తలపెట్టిన ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ అనుమతులు నిలిచిపోయాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని తోగుంట మండలంలో నిర్మించిన మల్లన్నసాగర్ రిజర్వాయర్‌లో ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాట్లుకు రాష్ట్ర సర్కార్ అనుమతులు ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టినట్లు సమాచారం. ఈ రిజర్వాయర్‌ను 50 టిఎంసీల సామర్థ్యంతో నిర్మించడంతో ఇక్కడ ఫ్లోటింగ్ సోలార్ పవర ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఇక్కడ 250 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్రాజెక్టుకు అనువైనదిగా గుర్తించి, ఆ మేరకు తెలంగాణ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. దీంతో ప్రభుత్వం గత ఏడాది ఈ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి ప్రాథమిక సర్వే చేయించి ఒక నివేదికను రూపొందించింది. అయితే దీనిపై ఇంత వరకూ ప్రభుత్వం ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా పక్కన పెట్టినట్లు సమాచారం. ఇప్పటికే మల్లన సాగర్ రిజర్వాయర్ నిర్మాణం విషయంలో 12 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. ఆయా గ్రామాల నిర్వాసితులు దాదాపు 16 వేల మందికి పైగా గజ్వేల్ సమీపంలోని కాలనీకి తరలించారు. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు మల్లన్న సాగర్ రిజర్వాయర్‌పై ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ నిర్మాణానికి అనుమతి ఇస్తే వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

# రైల్వే బోర్డు మార్గదర్శకాల మేరకు...

## భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలి

### ద.మ.రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్

**హైదరాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** రైల్వే బోర్డు మార్గదర్శకాల ప్రకారం భద్రతా నియమాలు, విధానాలను కచ్చితంగా పాటించాలని ద.మ.రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. రైళ్లను సురక్షితంగా నడిపేందుకు ట్రాక్‌లు, వంతెనల నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బుధవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో రైలు కార్యకలాపాల భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై అదనపు జనరల్ మేనేజర్ ధనంజనేయులుతో పాటు వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతో కలసి సమగ్ర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీఎం జైన్ మాట్లాడుతూ స్టేషన్లలో గరిష్టంగా అనుమతించదగిన వేగాన్ని నడపడానికి లూప్ లైన్లు, పాయింట్లు,టర్న్ అవుట్‌లపై దృష్టి పెట్టాలన్నారు. గుర్తించిన అన్ని బలహీన ప్రాంతాల వద్ద భద్రతను పటిష్టం చేయాలనీ, ప్రయాణికుల భద్రత కోసం తనిఖీలు ముమ్మరం చేయడంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. సిబ్బందికి సరైన విశ్రాంతి ఇవ్వడానికి కచ్చితంగా ప్రణాళిక వేయాలని డీఆర్‌ఎం అధికారులను ఆదేశించారు.అలాగే, డివిజన్ల వారీగా సమయపాలన గణాంకాలను పరిశీలించి జోన్‌లోని అన్ని రైళ్లు కచ్చితమైన సమయపాలనతో నడిచేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అందుకోసం తగిన చర్యలు తీసుకోవాలని డివిజనల్ రైల్వే మేనేజర్లను ఈ సందర్భంగా జీఎం జైన్ ఆదేశించారు.

# కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌పై దాడి హేయనీయం

## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 25 ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్‌పై దాడి హేయనీయమని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఓడిపోతామనే భయంతోనే బిఆర్ఎస్ నేతలు భౌతికదాడులకు పాల్పడుతున్నారన్నారు. భౌతికదాడులతో భయాందోళనలు సృష్టించి గెలవాలని చూస్తున్నారన్నారు. ఖబడ్దార్ బిఆర్ఎస్ నేతల్లారా బిజెపి తలుచుకుంటే మీరు రోడ్లపై తిరగలేరు అన్నారు. మా సహనాన్ని చేతకానితనంగా భావించవద్దన్నారు. మీ బ్లాక్ బెయిల్ రాజకీయాలకు, దాడులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. మీ అరాచక పాలనకు స్వస్తి చెప్పేందుకు జనం సిద్దంగా ఉన్నారన్నారు. కూన శ్రీశైలంగౌడ్‌పై దాడికి పాల్పడిన బిఆర్ఎస్ అభ్యర్థిపై కేసు నమోదు చేసి, ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హుడిగా ప్రకటించాలన్నారు.

# కల్యాణ్ జుయెలర్స్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు



**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** కల్యాణ్ జ్యువెలర్స్ ఆధ్వర్యంలో త్రిసూర్‌లో దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అతిధితులను కల్యాణ్ రామ్ సాదరంగా అహ్వానించారు. కల్యాణ్ జ్యువెలర్స్ ప్రాంతీయ బ్రాండ్ అంబాసిడర్లు ప్రభు గణేశన్ (తమిళనాడు), అక్కినేని నాగార్జున (తెలంగాణ,ఆంధ్రప్రదేశ్), కింజల్రాప్రియ (గుజరాత్),వామికాగబ్బి (పంజాబ్) కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారని బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే కల్యాణ్ జ్యువెలర్స్ గ్లోబల్ అంబాసిడర్ క్రతినా కైఫ్, సినీ తారలు కృతి సనన్, జాహ్నవి కపూర్, శిల్పా శెట్టి,నేషనల్ అవార్డువిజేత కృతిసనన్, కల్యాణ్ జ్యువెలర్స్ బ్రాండ్ అంబాసిడర్ రష్మిక మందన్న తదితర ప్రముఖులుఈ వేడుకల్లో ఆకర్షణగా నిలిచారు. అంతేకాకుండా బాలివుడ్ స్టార్ హీరో అజయ్ దేవగణ్ కూడా పాల్గొన్నారు. ఈ బాలివుడ్ తారులతో కలసి కల్యాణ్ పూజలు నిర్వహించారు. కల్యాణ్ రామన్ కుటుంబం దసరాసందర్భంగా బొమ్మల ప్రదర్శనను నిర్వహించింది. ఈ సందర్భంగా బొమ్మలకొలువు ప్రదర్శన వెనుకఉన్న కథ, ఆలోచన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మలయాళం, తమిళం, తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన దర్శకులు, నటీ నటులు కూడా పాల్గొన్నారు.

# రామగుండం విద్యుత్ ప్లాంట్‌లో అగ్ని ప్రమాదం

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగుండం తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్‌కో (తెలంగాణ సేటట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్)కు చెందిన విద్యుత్ ప్లాంట్‌లో అగ్ని ప్రమాదం సంభవించింది. మంగళవారం అర్థరాత్రి దాటిన తరువాత షార్ట్ సర్క్యూట్ కారణంగా పవర్ ప్లాంట్‌లో మంటలు చెలరేగాయి. ముందుగా పవర్ స్టేషన్‌లోని కంట్రోల్ రూమ్‌లో మంటలు చెలరేగినట్లు చెబుతున్నారు. ఆ తర్వాత పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ఈ అగ్ని ప్రమాదంలో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌లోని కేబుళ్లు దగ్ధం అయ్యాయి. అగ్ని ప్రమాదం కారణంగా పవర్ ప్లాంట్‌లో అధికారులు విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. భారీ అగ్ని ప్రమాదంతో ఎంత మేర ఆస్తి నష్టం వాటిల్లిందన్న దానిపై దర్యాప్తు కొనసాగుతోంది.

ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరకూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా అగ్ని ప్రమాదానికి గల అసలు కారణాలపై జెన్‌కో అధికారులు ఇంత వరకూ వెల్లడించ లేదు.

# రాష్ట్రంలో 7 వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## ఎన్నికల కోడ్ ఇబ్బంది లేకుండా ఇప్పటికే ఇసితో చర్చలు

**హైదరాబాద్,అక్టోబరు25,ప్రభాతవార్త:** తెలంగాణలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సన్నాహాలు జరుగుతున్నాయి. నవంబరు రెండో వారం నుండి జనవరి మొదటి వారం వరకూ వానాకాలం ధాన్యం కొనుగోళ్లను నిర్వహించనున్నారు. ఇప్పటికే ఒకటి, రెండు చోట్ల వానాకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. ధాన్యం కొనుగోళ్లకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7వేల కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు గాను అధికారులు ఏర్పాట్లు చురుకుగా చేస్తున్నారు. వానాకాలం వరి కోతలు అక్కడక్కడా ప్రారంభం కావడంతో త్వరితగతిన కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఇందుకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వానాకాలం ధాన్యం కొనుగోళ్ల విషయమై ఇప్పటికే ఎన్నికల కమిషన్‌తో రాష్ట్ర అధికారులు చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఎలంటి ఇబ్బంది లేదని, ఈ ప్రక్రియ సజావుగా జరుగుతుందని అధికారులు చెబుతున్నారు.ఇందుకు గ్రామాలవారీగా కొనుగోలు కేంద్రాలఏర్పాటు,వసతులకల్పన, కొనుగోళ్ల నిర్వహణపై సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు.

# హైదరాబాద్‌లో ఏపి కృష్ణా యూనియన్ పాల ఉత్పత్తులు

## ప్రారంభించిన చినజీయర్‌స్వామి

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ఇక నుండి హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా యూనియన్ పాల ఉత్పత్తులు లభ్యం కానున్నాయి. స్వచ్ఛమైన పాలు, పాల ఉత్పత్తులను విజయ బ్రాండ్ పేరుతో బుధవారం నుండి జంటనగరాల్లో అందుబాటులోకి తీసుకొస్తోంది. దాదాపు ఆరు దశాబ్దాలుగా వినియోగదారుల విశ్వాసం చూరగొంటున్న కృష్ణా మిల్క్ యూనియన్ నేతృత్వంలోని విజయ పాలు, పెరుగు, పాల ఉత్పత్తులు జంటనగరాల ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చేందుకు కొంతకాలంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ శంషాబాద్‌లోని తన ఆశ్రమంలో చిన్న రామానుజ జీయర్‌స్వామి విజయ కృష్ణా మిల్క్ యూనియన్‌కు చెందిన విజయ పాలు, పాల ఉత్పత్తులను ఆవిష్కరించారు. తదుపరి వాటిని మార్కెట్‌కు విడుదల చేశారు. అనంతరం చిన్నజియ్యర్‌స్వామి మాట్లాడుతూ పాడి పశువుల పెంకం పవిత్ర వృత్తి అన్నారు. అటువంటి పాడి పశువుల పెంపకం చేపడుతున్న పాడి రైతులకు కృష్ణా మిల్క్ యూనియన్ దేశంలోనే అధిక ధర, బోనస్, పాడి రైతు, పశు సంక్షేమ కార్యక్రమాలను అందిస్తూ ప్రోత్సహిస్తోందని తెలిపారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ మన గ్రామాలు, మన రైతులు, మన పాలు, మన వినియోగదారులు, మన సంస్థ అనే లక్ష్యంగా కృష్ణా మిల్క్ యూనియన్ ప్రయాణం చేస్తోందన్నారు. నాణ్యతలో రాజీ లేకుండా కృష్ణా మిల్క్ యూనియన్ ఆరు దశాబ్దాలుగా వినియోగదారులకు నాణ్య మైన పాలు, పాల ఉత్పత్తులను అందచేస్తోందని తెలిపారు.

తమ సంస్థకు పాడి రైతులు, వినియోగదారులు రెండు కళ్లని, వారి అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తోందని వెల్లడించారు. అత్యంత స్వచ్ఛత, నాణ్యత కలిగిన కృష్ణా మిల్క్ యూనియన్ విజయ పాలు, పాల ఉత్పత్తులను హైదరాబాద్ వాసులకు కృష్ణా మిల్క్ యూనియన్ అందించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

# నేరాల నియంత్రణ కోసమే కార్డన్ సెర్చ్

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:** నేరాల నియంత్రణ, ప్రజల్లో భద్రత పరంగా భరోసా నింపేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా కేంద్రంలోని బాంబులగడ్డలో ఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. పట్టణంలో ప్రజలు రాబోయే ఎన్నికల్లో న్భియంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. యువత గంజాయి, మద్యంచ గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అధిక వేగంగా మద్యం తాగి వాహనాలు నడపవద్దని, రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. మైనర్‌లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. కాలనీలోకి అనుమానిత వ్యక్తులు



వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళలు తమపై వేధింపులకు గురైతే న్భియంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు అని పేర్కొన్నారు. వాహనాలు నడిపేవారు అన్ని ధృవీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. సరైన పత్రాలు లేని 61ద్విచక్ర వాహనాలను పోలీస్‌లు సీజ్ చేశారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పీ అడ్లూరి రాములు, సిఐ రామ్ నర్సింహారెడ్డి, చిట్యాల సిఐ వేణుచందర్, భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

# నేర చరితుల వివరాలు వెల్లడించేలా ఆదేశాలివ్వండి: ఇసీకి జలగం వెంకట్రావు లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** నేరచరితుల వివరాలు వెల్లడించేవిధంగా రాజకీయ పార్టీలను ఆదేశించాలని బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఆదేశించాలని కేంద్ర ఎన్నికల కమి షన్‌కు మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు కోరారు. ఈ మేరకు బుధవారం లేఖ రాశారు. అభ్యర్థులను ప్రకటించిన తర్వాత నేరచరితుల వివరాలు అందించాలనే నిబంధనలు కఠినంగా అమలయ్యే విధంగాచర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

# సంక్షేమ పథకాలు అమలు చేయలేకపోయినందుకు బిఆర్ఎస్ నేతలు ముక్కు నేలకు రాయాలి: సిపిఐ నేత నారాయణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్25:** తెలంగాణ రాజకీయాలపై సిపిఐ సీనియర్ నేత నారాయణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయలేకపోయినందుకు బిఆర్ఎస్ నేతలు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలన్నారు. బిఆర్ఎస్..బిజెపికి పరోక్షంగా సహకరి స్తోందన్నారు. బుధవారంనాడు ఆయన మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్‌పై కొట్లాడిన బండి సంజయ్‌ని బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించారన్నారు. రాష్ట్రంలో బిజెపిని ఓడించేందుకు పని చేస్తామని సిపిఐ అగ్ర నేత నారాయణ స్పష్టం చేశారు.



# యష్‌రాజ్ ఫిల్మ్ 'టైగర్ 3' ఫస్ట్‌ట్రాక్

మెగాస్టార్ సల్మాన్‌ఖాన్, కత్రినా కైఫ్ ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ గురించి ఇండియన్ సినిమా హిస్టరీలో ఈ జంటకున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. డ్యాన్స్ నెంబర్స్ వీరిద్దరికీ కుదిరినంతగా మరెవ్వరికికీ కుదరవు. అంతగా ఆన్‌స్క్రీన్‌పై దుమ్ము దులిపే అద్భుతమైన జంట.. ఈ జంట మళ్లీ మన ముందుకు వచ్చారు. ఆదిత్య చోప్రా టైగర్3లో కలిసి నటించారు.. ఐకానిక్ క్యారెక్టర్లు సూపర్ ఏజెంట్లు టైగర్, జోయాగా వీరిద్దరూ మళ్లీ జనాలను పలకరించటానికి మేంరెడీ అంటూ రంగంలోకి దిగేస్తున్నారు.. యష్‌రాజ్ ఫిలింస్ స్పై యూనివర్స్‌లో తామేంటో మరోసారి ప్రూవ్ చేస్తామంటున్నారు.. గత వారం రోజులుగా యష్‌రాజ్ ఫిలింస్ పార్టీ నెంబర్ లేకే ప్రభు.. కా



నామ్‌తో.. జనాలకు గిలిగింతలు పెడుతోంది.. ఈ పాట ఏరేంజ్‌లో ఉంటుందోననే ఎక్స్‌పెక్టేషన్‌న కూడ అదే స్థాయిలో ఉన్నాయి.. టైగర్‌జిందా హైలోస్వాగ్ సిఏ స్వాగత్‌ను మించేలా ఉంటుందనే సమాచారం ఇప్పటికే జనాలను ఊరిస్తోంది.. అప్పట్లో ఆ పాట సాంగ్ ఆఫ్ ది ఇయర్ అయ్యింది.. దాన్ని మించేలా ఉంటుందని అంటేనే, దీని స్థాయి ఏంటో ఊహించుకోవచ్చని అంటున్నారు.

## లేకే ప్రభు కా నామ్..లో అదుర్స్ అన్పిస్తున్న కత్రినా....

సల్మాన్‌ఖాన్, కత్రినా కైఫ్ కాంబినేషన్‌కు, వారిద్దరి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీకి సూపర్బ్ వైబ్ ఉంటుంది.. చూసిన ప్రతిఒక్కరూ ఫిదా అవ్వాల్సిందే.. అమితాబ్ భట్టాచార్య సాహిత్యం అందించగా, ప్రీతమ్ కంపోజ్ చేసినపాట ఇది..ఈ పాటను అర్జిత్‌సింగ్, నిఖితా గాంధీ కలిసి పాడారు.. తెలుగు, తమిళ వెర్షన్స్‌ను బెన్ని డయాల్, అనుషా మణి పాడారు.. ఈపాటను లావిష్‌గా తెరకెక్కించారు..టర్కీలోని అద్భుతమైన లొకేషన్స్‌లో ఈపాటను తెరకెక్కించారు.. తప్పకుండా ఆడియెన్స్‌ను ఫిదా చేసేలా ఉంటుందని తెలుస్తోంది. మనీష్ శర్మ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. దీపావళికానుకగా నవంబర్ 12న 'టైగర్ 3' రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు.

# 'జపాన్' నుంచి టచ్చింగ్ టచ్చింగ్ సాంగ్

వరుస హిట్లతో దూసుకుపోతున్న హీరో కార్తి ప్రస్తుతం తన ల్యాండ్ మార్క్25వ చిత్రం జపాన్ చేస్తున్నారు. రాజుమురుగన్ దర్శకత్వం వహించిన ఈ హీస్ట్ థ్రిల్లర్‌ను డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మించారు. అన్నపూర్ణ స్టూడియోస్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల చేయనుంది.. ఇటీవల విడుదలైన జపాన్‌టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ జపాన్ మ్యూజికల్ జర్నీని స్టార్ట్ చేశారు. జపాన్ ఫస్ట్‌సింగిల్ టచ్చింగ్ టచ్చింగ్... పాటను విడుదల చేశారు. జివి ప్రకాష్‌కుమార్ ఈ పాటని పెప్పీ అండ్ మాసీ



నెంబర్‌గా కంపోజ్ చేశారు.. హీరో కార్తి, సింగర్ ఇంద్రావతి చౌహాన్‌తో కలిసి స్వయంగా ఈ పాటను ఎనర్జిటిక్‌గా ఆలపించారు. భాస్కర భట్ల అందించిన లిరిక్స్ మరో ఆకర్షణగా మారాయి.. పాటలో కార్తి, అను ఇమ్మాన్యుయేల్‌ల కెమిస్ట్రీ కలర్‌ఫుల్‌గా ఉంది.. జపాన్ కార్తీకి క్రేజీ కేరెక్టర్. ఎక్స్‌ట్రార్డినరీ మేకోవర్‌తో కార్తి పూరినగా భిన్నమైన అవతార్‌లో కన్పించారు.. కార్తి సరసన అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సునీల్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ప్రముఖ సినిమా టోగ్రాఫర్ విజయ్ మిల్టన్ ఈసినిమాతో తొలిసారిగా నటుడిగా పరిచయం అవుతున్నారు.. ఈ చిత్రానికి ఎస్‌వి వర్మన్, డివోపి పనిచేస్తున్నారు. జపాన్ దీపావళికి గ్రాండ్‌గా విడుదల కానుంది.

# మా 'లింగోచ్చా' కూడ అంత ఫేమస్ అవుతుంది: యూనిట్

థియేటర్ ఆర్టిస్టుగా తెలుగు సినిమాకు పరచయమై మంచి పేరు సంపాదించిన కార్తీక్ రత్నం హీరోగా, స్టనిననంగ్ బ్యూటీ సుప్యర్ధసింగ్ హీరోయిన్‌గా పరిచయం అవుతున్న చిత్రం లింగోచ్చా.. ఆనంద్ బడా ని దర్శకుడిగా పరిచయం చేస్తూ శ్రీకాల ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో యాదగిరి రాజు నిర్మాతగా ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 27న విడుదలకానుంది.. ఈచిత్రానికి జె.నీలిమ సమర్పిస్తున్నారు.. మల్లేష్ కంజర్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ప్రేక్షకుల మధ్యలో జరిపారు.. హీరో కార్తీక్ రత్నం మాట్లాడుతూ, దర్శకుడు ఆనంద్ నన్ను హీరోగా సెలక్ట్‌చేశారన్నారు. నన్ను ఆరోజు నమ్మారని, లింగోచ్చాలో పక్కా హైదరాబాద్ కుర్రాడిలా కన్పిస్తానని అన్నారు.. ఒక వైవిధ్యమైన లవ్‌స్టోరీకి కామెడీ యాడ్ చేసి



పాత్ర ల చిత్రీకరణ కూడ అందరికీ నచ్చేలా డిజైన్ చేశారన్నారు.. తనను అభిమానిస్తున్న తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు అని అన్నారు. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుందన్నారు. దర్శకుడు ఆనంద్ మాట్లాడుతూ, లింగోచ్చా గేమ్ ఆఫ్ లవ్ అనే ట్యాగ్‌లైన్‌తో ఈనెల 27న విడుదల అవుతుందని అన్నారు. నిర్మాత ఎక్కడాకాంప్రమైజ్ కాకుండా నిర్మించారని తెలిపారు. నిర్మాత యాదగిరిరాజు మాట్లాడుతూ, కార్తీక్ రత్నం చాలా మంచి యాక్టర్ అని అందరికీ తెలుసు కానీ, మా లింగోచ్చాతోఆయనలో ఉన్న స్టార్ యాక్టర్‌ను మా దర్శకుడు పరిచయంచేశారన్నారు. మా హీరోయిన్ కోస థియేటర్లకు రిపీట్ వస్తారన్నారు.. కార్యక్రమంలో హీరోయిన్ సుప్యర్ధసింగ్, ప్రొడక్షన్‌డిజైనర్ అనిల్‌కుమార్ తీగల, చిత్ర సమర్పకురాలు జి,.నీలిమ తదితరులు మాట్లాడారు.

# 'ఆకృతి' సుధాకర్‌కు అక్కినేని పురస్కారం

మూడు దశాబ్దాలుగా కళల పరివ్యాప్తి కోసం పరిరక్షణ కోసం ఆకృతి సుధాకర్ చేస్తున్న కృషి అత్యంత ప్రశంసనీయమని అక్కినేని ఫౌండేషన్‌ఆఫ్ అమెరికా స్థాపక అధ్యక్షుడు డాక్టర్ తోటకూర ప్రసాద్ అన్నారు. తాజాగా అమెరికా టెక్సాస్‌లోని ప్రిస్కోలో అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో అంతకుముందు ప్రకటించిన అక్కినేని అంతర్జాతీయ ప్రత్యేక పురస్కా రాన్ని




ఆకృతి సుధాకర్‌కు అందజే శారు.. సభకు డాక్టర్ తోటకూర ప్రసాద్ అధ్యక్షత వహించారు.. ఆకృతి కార్యక్రమాల్లో వైవిధ్యం విశిష్ట కన్పిస్తుందన్నారు. అక్కినేనిగారు ఈ సంస్థను తన హస్తాలతో ప్రారంభించటం వల్ల ఈ సంస్థపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్ ఆకృతి సుధాకర్‌ను ఘనంగా సత్కరించారు. ఫౌండేషన్ బోర్డు సభ్యులు రావు కాలవల, సుబ్బు జొన్నలగడ్డ, లెనిన్ వేమన, దయాకర్, చిన్న సత్యంతోపాటు పలువురుకళాభిమానులు పాల్గొన్నారు.




న్యూ ఫొటోషూట్: తమన్నా భాటియా

# రవి పనస ఫిలిం కార్పొరేషన్ తొలి చిత్రం

తిరువీర్, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా షూటింగ్ ప్రారంభమైంది.. కన్నడ నటుడు రిషి ప్రధానపాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రం ఏషియన్ ఫిలిమ్స్ నారాయణదాస్ నారంగ్, పనస శంకరయ్య గౌడ్ సమర్పణలో రవి పనస ఫిలిం కార్పొరేషన్ ప్రొడక్షన్ నెం 1గా నిర్మితమవుతోంది.. ప్రముఖ వ్యాపారవేత్త రవి పనస నిర్మాత. ఈచిత్రంతో గోపి.జి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమా మొదటి షాట్‌ను దర్శకుడు వేణు ఉడుగుల డైరెక్ట చేయగా,



బిఆర్ఎస్ నాయకుడు దాసోజు శ్రావణ్ క్లాప్ ఇచ్చారు.. నిర్మాత రవి పనస కెమెరా స్విచ్చాన్ చేశారు. రొమాంటిక్ పీరియడ్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ ఈనెల 25 నుంచి మొదలు కానుంది. ఆడియెన్స్‌కు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని మేకర్స్ తెలిపారు.

# రోషన్ కనకాల 'బబుల్‌గమ్' ఫస్ట్‌సింగిల్ ముచ్చట్లు

ప్రముఖ నటుడు రాజీవ్ కనకాల, పాపులర్ యాంకర్ సుమ దంపతుల కుమారుడు రోషన్ కనకాల... జెన్జీ లవ్ స్టోరీ బబుల్‌గమ్ సినిమాతో ఆయన హీరోగా పరిచయం అవుతున్నారు.. ప్రముఖ దర్శకుడు రవికాంత్ పేరెపు దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ , మహేశ్వరి మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి... మానస చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇటీవల విడుదలైన ఈచిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. రోషన్ డైనమిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకుంటున్నాడు.. యాక్షనన, డైలాగ్, ఇలా అన్నింటిలోనూ చాలా అనుభవం ఉన్న నటుడిలా ఎక్స్‌ట్రార్డినరీగాచేశాడు.. తాజాగా మేకర్స్ అందరికీ దసరా శుభా కాంక్షలు చెబుతూ, సరికొత్త పోస్టర్‌తో మ్యూజికల్ ఫెస్ట్‌ను స్టార్ చేయబోతున్నట్టు ప్రకటించారు.. నవంబర్ 3న బబుల్‌గమ్ నుంచి ఫస్ట్‌సింగిల్ విడుదల కానుంది.. పోస్టర్‌లోరోషన్, మానస ఫెస్టివల్ వైబ్‌తో ఆకట్టుకున్నారు.. వారి



కెమిస్ట్రీ చాలా బ్యూటిఫుల్‌గా ఉంది. స్టార్ కంపోజర్ శ్రీచరణ్ పాకాల ఈచిత్రానికి వండర్‌ఫుల్ ఆల్బమ్‌ను కంపోజ్ చేశారు.. పాటలన్నీ ప్రేక్షకులను అలరించేలా ఉండబోతున్నాయి. దర్శకుడు రవికాంత్ పేరెపు, న్యూఏజ్ యూనిక్ కథను ఎంచుకున్నారు.. టీజర్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచేసింది. సురేష్ రగుతు డివోపీగా పనిచేస్తున్నారు. ఈఏడాది డిసెంబర్ 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'బాగుంది' టీజర్ లాంచ్

కట్ట శివ సమర్పణలో శ్రీ సాయి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కిశోర్ తేజ, భవ్యశ్రీ హీరో హీరోయిన్లుగా దర్శకఉడు రామ్‌కుమార్ తెరకెక్కిసునతన్న మూవీ బాగుంది...శ్రీరామోజు వంశీకృష్ణ, విజయ్ భాస్కర్, దేవిశ్రీ పద్మా జయంతి, పద్మిని, చిట్టిబాబు, మల్లిక్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని రాజనేని వెంకటేశ్వరరావు, డాక్టర్ మహేంద్రబాబు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. హర్ష ప్రవీణ్ సంగీతం అందిస్తున్నారు.. ఈ మూవీ టీజర్‌ను ప్రముఖ దర్శకుడు వేణు ఉడుగుల సెవెన్ హిల్స్ సతీష్ లాంచ్ చేశారు. ఫస్ట్‌లుక్‌ను తెలంగాణ ఫిల్మ్‌ఛాంబర్ అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్ ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు. అనంతరం వేణు ఉడుగులమాట్లాడుతూ, బాగుంది సినిమా టీజర్ నిజంగా బాగుం దన్నారు.. హీరో కిశోర్ తేజ్ అప్పియరెన్స్ చాలా బాగుందన్నారు.. డైరెక్టర్ రామ్ కుమార్, చాలా పర్ఫెక్ట్‌గా తీశారన్నా రు.. నిర్మాతలు క్వాలిటీ విషయంలో రాజీ పడలేదన్నారు. రామకృష్ణగౌడ్ మాట్లాడు తూ, బాగుంది సినిమా దర్శకుడు రామ్ కుమార్‌కు సూపర్‌స్టార్ కృష్ణగారితో పనిచేసిన అనుభవం ఉందన్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌లో తీసినట్టు తెలుస్తోందన్నారు.



# రవితేజ 'ఆర్‌టి4జిఎం' బ్లాస్టింగ్ అప్‌డేట్

సక్సెస్‌ఫుల్ కాంబినేషన్ మాస్ మహారాజా రవితేజ, మాస్ మేకర్ గోపీచంద్ మలినేని మరో సారి జతకట్టారు.వీరి కాంబినేషన్ లో 'ఆర్‌టి4జిఎం' కోసం నాల్గవ సారి కలిసి పనిచేయనున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ మేకర్స్ భారీ బడ్జెట్‌తో ఈ ప్రాజెక్టును నిర్మించనుంది.. 'ఆర్‌టి4జిఎం' వాస్తవ సంఘటనల ఆధారంగా యూనిక్, పవర్ ఫుల్ కథతో రూపొందనుంది. కొన్ని నెలల క్రితం పోస్టర్ ద్వారా సినిమాను ప్రకటించారు.. తాజాగా మేకర్స్ బ్లాస్టింగ్ అప్‌డేట్ కోసం సిద్ధంగా ఉండండి.. అని అనౌన్స్ చేశారు.. వరుసగా



అప్‌డేట్స్ ఇవ్వనున్నారు.. ఈచిత్రంలో వెర్సటైల్ యాక్టర్ సెల్వరాఘవన్ కీలకపాత్రలో కన్పించనున్నారు. ఈమేరకు ఇంటెన్స్ లుక్‌ను విడుదల చేశారు. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మించను న్నారు.. థమన్ సంగీతం అందిస్తున్నారు.. రవితేజ ఈచిత్రంలో మునుపెన్నడూ చూడని పాత్రలో నటించనున్నారు.

**'పలాస' ఫేమ్ రక్షిత్ అట్లూరి హీరోగా నటించిన సినిమా నరకాసుర... అపర్ణజనార్ధన్, సంకీర్తన విపిన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.సుముఖ క్రియేషన్స్, ఐడియల్ ఫిలిం మేకర్స్ బ్యానర్లలో డాక్టర్ అజ్జా శ్రీనివాస్ నిర్మించారు.. సెబాస్టియన్ నోవా అకోస్టా జూనియర్ దర్శకత్వం వహిస్తున్నారు.. నవంబర్ 3న తెలుగుతోపాటు హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో నరకాసుర మూవీ రిలీజ్ కానుంది.. ఈచిత్రంలో కీలకపాత్రలో నటించిన చరణ్‌రాజ్ తాజాగా మీడియాతో మాట్లాడారు.**

# ట్రెండ్ మారింది.. హీరో, విలన్ అనేది లేదు...

ప్రతిఘటన , జెంటిల్‌మెన్ సినిమాలు నన్ను నటుడిగా తెలుగు ప్రేక్షకులు ఎప్పటికీ గుర్తుంచుకునేలా చేశాయి.. వివిధ భాషల్లో దాదాపు 600 సినిమాల్లో నటించాను. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చాను.. సినిమాల్లో నటించాలనే ప్యాషన్ ఉండేది. 8 ఏళ్లు అర్ధాకలితో కష్టపడ్డాను.. ఆ కష్టానికి ఫలితంగా 40ఏళ్ల కెరీర్ దక్కింది. ఈ సుదీర్ఘమైన కెరీర్‌లో అనేక రకాల క్యారెక్టర్లు చేశాను.. చిరంజీవి, బాలయ్య, వంటి స్టార్స్‌తో విలన్‌గా చేశాను.. ఇపుడు మళ్లీ అలాం టివే నా దగ్గరకు తీసుకొస్తే వద్దని చెబుతున్నాను. నటుడిగా డబ్బు కంటే నాకు సంతృప్తినే కోరుకుంటు న్నాను.. మంచి క్యారెక్టర్ ఉంటే డబ్బు ఇవ్వకున్నా, నటిస్తా... అందుకే ఆ మధ్యన చాలా ఆఫర్లు వచ్చినా మళ్లీ జెంటిల్‌మెన్ తరహా పోలీసు క్యారెక్టర్లు ఇస్తామంటే వద్దని చెప్పాను.. అందుకే నాకు తెలుగులో కొంత గ్యాప్ వచ్చింది.. .తెలుగుకు కొంత గ్యాప్ వచ్చినా కన్నడలో యష్‌తో, మలయాళంలో మమ్ముట్టితోసినిమాలు చేశాను.. నరకాసురలో కథను డైరెక్టర్ సెబాస్టియన్ చెప్పినపుడు ఈ కథ కథనాల్లో కొత్తదనం బాగా ఆకట్టుకునానయి.. అందుకే సినిమాలు వదిలేసే నేను వెంటపడి మరీ ఈ సినిమా చేస్తానని చెప్పాను.. డైరెక్టర్ ఈ సినిమాను ఒక న్యూ అప్రోచ్‌తో తెరకెక్కించారు. ఆడియెన్స్‌కు సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే మూవీ ఇది.. రేపు థియేటర్లలో సినిమా చూస్తే ఇది నిజమని అర్ధమవు తుంది.. ఇందులో నేను ఒక పాము లాంటి స్వభావమున్న క్యారెక్టర్ చేశాను.. అంటే మంచి వాళ్లతోమంచిగా ఉండటాడు.. చెడ్డవాళ్లతో చెడుగా ఉంటాడు..నా కెరీర్‌లో నేనుచేసిన ఒక యూనిక్ క్యారెక్టర్ ఇది.. నాతోపాటు మా అబ్బాయి కూడ ఈసినిమాలో నటించాడు.. అతనికి కూడ ఒక డిఫరెంట్ క్యారెక్టర్ ఇచ్చారు దర్శకుడు.. ఈసినిమా చేస్తున్నపుడు డైరెక్టర్ కమిట్‌మెంట్, డెడికేషన్ నాకు బాగా నచ్చాయి.. ఈసినిమాలో హీరో రక్షిత్ చాలా బాగా చేశాడు.. అతనికి ఈసినిమాతో మంచి యాక్షన్ హీరోగా పేరొస్తుంది.. మంచి ఫ్యూచర్ ఉన్న హీరో రక్షిత్... ఇవాళ ట్రెండ్‌మారింది.. హీరో, విలన్ అనేది లేదు. సంజయ్‌దత్, జగపతిబాబు, అర్జున్ లాంటి వాళ్లంతా విలన్స్‌గా నటిస్తున్నారు. మంచి క్యారెక్టర్ చేయాలి.. ప్రేక్షకుల అభిమానం పొందాలి అనేది ఒక్కటే ఇవాళ ప్రతినటుడికి ఉన్న లక్ష్యం.. తెలుగు సినిమా ఇండస్ట్రీ ది బెస్ట్ ఫిల్మ్ ఇండస్ట్రీ.. ఇక్కడి టెక్నీషియన్లు, ఆర్టిస్టులు అంటే బాలీవుడ్, హాలీవుడ్‌లో కూడ మంచి గుర్తింపు ఉంది.. ఏ కొత్త టెక్నాలజీ వచ్చినా తెలుగు సినిమా త్వరగా అడాప్ట్ చేసుకుంటుంది.. అందుకే ఇక్కడ వందల కోట్ల రూపాయల బడ్జెట్‌తో సినిమాలు నిర్మాణం అవుతు న్నాయి. హీరోలకు వంద, నూటయాభై కోట్ల రెమ్యూనరేషన్ ఇస్తున్నారు..గతంలో దాసరి, రాఘ వేంద్రరావు, టి.కృష్ణవంటి దర్శకులు వేసిన బాటలో టాలీవుడ్ యంగ్ జనరేషన్ పయనిస్తోంది.



# 'సోదరా' మోషన్ పోస్టర్ రిలీజ్

సంపూర్ణేష్‌బాబు, సంజోష్ ముఖ్యపాత్రలో సోదరా మూవీని నిర్మిస్తున్నారు.. అన్నదమ్ముల సంబంధం ఎంత గొప్పదో మనందరికీ తెలిసిందే. అలాంటి అన్నదమ్ముల బంధాన్ని వెండి తెరపై మనకు ఆవిష్కరించబోతున్న చిత్రమే సోదరా... తెలుగు చిత్రసీమలో ఎందరో సోదరులు ఉన్నారు. అలాంటి సోదరులందరిని బంధాన్ని అద్దంపట్టేలా చూపించటానికి ఈ సోదరా రాబోతోందని మేకర్స్ తెలిపారు. సోదరా మోషన్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈసినిమాకు సంబంధించిన ఫస్ట్‌సింగిల్ అక్టోబర్ 29న రిలీజ్ కానుంది.. నిర్మాత చంద్ర చగంలా మాట్లాడుతూ, ఈసోదరా సినిమా సోదరులందరికీ బంధాన్ని చూపించేలా విధంగా నిర్మించామన్నారు. గతంలో తెలుగులో అన్నయ్య, సీతారామరాజు, తమ్ముడువంటి ఎన్నో సినిమాలు అన్నదమ్ముల బంధాన్ని ఆ బంధంలోని విశిష్టతను తెలియజేసేలా వచ్చాయని, ఆ కోవలోకి సోదరా సినిమా కూడ వస్తుందని తెలిపారు.



# నాగశౌర్యచే 'నరకాసుర' ట్రైలర్ రిలీజ్

రక్షిత్ అట్లూరి హీరోగా నటించిన సినిమా నరకాసుర.. .అపర్ణ జనార్దన్, సంకీర్తన విపిన్ హీరోయిన్లుగా కన్పించనున్నారు. ఈసినిమాను సుముఖ క్రియేషన్స్, ఐడియల్ ఫిలిం మేకర్స్ బ్యానర్లలో డాక్టర్ అజ్జా శ్రీనివాస్ నిర్మించారు.. సెబాస్టియన్ నోవా అకోస్టా జూనియర్ దర్శకత్వం వహిస్తున్నారు.. నవంబర్ 3న తెలుగుతోపాటు హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో నరకాసుర మూవీ రిలీజ్ కానుంది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను స్టార్ హీరోనాగశౌర్య చేతులమీదుగా రిలీజ్ చేశారు. అనంతరం నాగశౌర్య మాట్లాడు తూ, ఈచిత్రం పెద్ద హిట్ అవుతుందని నమ్ము తున్నానని అన్నారు. రక్షిత్ నాకు చైల్‌హుడ్‌ఫ్రెండ్ అన్నారు. దర్శకుడు సెబాస్టియన్ గురించి చాలా మంచిగా వింటున్నానని అన్నారు. సినిమా ఫ్లాప్ అయిన తర్వాత చాలా మంది ఎన్నో రీజన్స్‌చెబుతారు కానీ, సెబాస్టియన్ గారికి పెద్ద యాక్సిడెంట్ అయి చేయి కోల్పోయినా ఎంతో పట్టుదలతో సినిమాను పూర్తిచేశారన్నారు. హ్యాట్సాఫ్ సార్ అని అన్నారు. రక్షిత్ ఆర్డినరీ మూవీస్ చేయడని, కొత్త కథలు, రూరల్ బ్యాక్‌డ్రాప్ మూవీస్ చేస్తాడని అన్నారు. తమిళ, మలయాళంలో మనం అలాంటి మూవీస్ చూస్తామని, ఇపుడు తెలుగులో రక్షిత్ చేస్తున్నాడని అన్నార. అతన్ని పోత్సా హించాలన్నారు. నటుడు సుజిత్, నిర్మాత డాక్టర్ అజ్జా శ్రీనివాస్, హీరోయిన్ సంకీర్తన విపిన్, డైరెక్టర్ సెబాస్టియన్, నటుడు చరణ్‌రాజ్, హీరోరక్షిత్ అట్లూరి తదితరులు మాట్లాడారు.



# సృజనాత్మకంగా...



చిన్నారుల్లో బాల్యం నుంచి సృజనాత్మకత పెంచడానికి ప్రయత్నించాలంటున్నారు నిపుణులు. ఇదే వారిని వివిధ రంగాల్లో నైపుణ్యాలను పెంచుకునేలా చేస్తుందని చెబుతున్నారు.

పిల్లల గది గోడలకు అంతరిక్షం, రకరకాల జంతువుల బొమ్మల పోస్టర్లు వంటివి ఉండేలా ఏర్పాటు చేయాలి. ఇవి వారిలో అన్వేషణ తరహా ఆలోచన మొదలయ్యేలా చేస్తాయి. తెలియని విషయాలను తెలుసుకోవాలనే ఆత్రుత పెరుగుతుంది. కొత్త విషయాలపట్ల ఆసక్తిని పెరిగేలా చేస్తాయి. క్రమేపీ సృజనాత్మకంగా ఆలోచించడం మొదలు పెడతారు. పిల్లల సందేహాలను తీర్చడానికి పెద్దవాళ్లూ కొత్త విషయాలు తెలుసుకుంటూ ఉండాలి. అప్పుడే చిన్నారుల మెదడుకు కావాల్సిన మేతను అందించగలుగుతారు.

**విశ్లేషణ....** హోంవర్క్ చేసే బల్లపై భూగోళం బొమ్మను అమర్చాలి. గది గోడకు అట్లాస్ ఉండాలి. దీంతో భౌగోళికపరంగా వారిలో ఎన్నో ప్రశ్నలు తలెత్తుతాయి. వాటి గురించి తెలుసుకోవాలనే ఆసక్తి వస్తుంది. మనం నివసించే భూమి గురించి అది తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుడి చుట్టూ తిరగడం వింతగా అనిపిస్తుంది. అట్లాస్‌లో ప్రపంచదేశాలు, ఆయా భాషలు, ప్రాంతాల విశేషాలు వంటివన్నీ రోజుకొకటి చెప్పాలి. అవన్నీ వారికి భూగోళం గురించి తెలుసుకోవాలనే ఆసక్తిని పెంచుతాయి. ప్రతి చిన్న విషయంపై విశ్లేషణ ఇవ్వగలిగితే చాలు. వారి మెదడు చురుకుగా, సృజనాత్మకంగా మారుతుంది.

**కానుకలు...** ప్రత్యేక సందర్భాల్లో చిన్నారులకిచ్చే కానుకలు వారిని ఆలోచింపచేసేలా ఉండాలి. తోటిపిల్లలకు ఇచ్చే కానుకలను పిల్లలతోనే తయారు చేయించాలి. అలా వారి మెదడులో కొత్త డిజైన్ల ఆలోచనలొస్తాయి. దుకాణంలో కొన్న బొమ్మలకన్నా తమ చేత్తో తయారు చేసే వాటిపై పిల్లలకు ఎక్కువ ఆసక్తి పెరుగుతుంది. కాగితం అట్ట, క్లే వంటి వాటితో రకరణాల బొమ్మల ఆలోచనలు అందిస్తే చాలు. ఉత్సాహంగా నేర్చుకుంటారు. అలాగే క్విజ్ పూర్తి చేయడం నేర్పాలి చెస్, క్యారమ్స్ వంటివి వారి మెదడును మరింత చురుకుగా పని చేసేలా సృజనాత్మకతను పెంచుతాయి. ❑

# కెమెరాతో పల్లె నుంచి అంతర్జాతీయ స్థాయికి ..

**నటి అవ్వాలని కోరిక ! దానికోసం ప్రభుత్వోద్యోగాన్నీ కాదనుకుని ముంబయి రైలెక్కేసింది. అక్కడకు వెళ్లాక కానీ ఒక్క అవకాశం కోసం ఎన్ని పాట్లు పడాలో అర్థం కాలేదామెకు. కలలన్నీ కళ్లముందే కుప్పకూలి పోతోంటే.. భరించలేక తీవ్ర కంగుబాటుకు లోనైంది. అలాంటి రిమాదాస్.. ఆస్కార్ సహా అంతర్జాతీయ వేదికలెన్నింటిపైనో ఎలా మెరిసింది?**



ఆరేళ్ల వయసులో సరదాగా వేదికనెక్కింది రిమా. ఆమెతోపాటే నటనపై ప్రేమా పెరుగుతూ వచ్చింది. సోషియాలజీలో పిజి అయ్యాక ప్రభుత్వ సంస్థల్లో కొలువుకు ఎంపికైంది. కానీ ఆమె మనసు సినిమాలవైపే మళ్లింది. అసోంలోని చిన్న పల్లెటూరి అమ్మాయి. భవిష్యతును వెతుక్కుంటూ ముంబయి వెళతానంటే ఇంట్లో వాళ్లు భయపడ్డారు. ఆమేమో వినలేదు. స్కూలు కాలేజీల్లో సరదాగా నటించిన అనుభవమే! శిక్షణా తీసుకోలేదు. అయినా ఓ థియేటర్‌లో చేరి, కొన్ని నాటకాల్లోనూ నటించింది. ఎప్పుడో తప్ప రాని అవకాశాలు. ఇక తనను తాను నిరూపించుకునేదెలా? సినిమా అవకాశాలు పొందేదెలా? ఇలా ఆలోచిస్తున్న రిమాని ఒత్తిడి, కంగుబాటు కమ్మేశాయి. జీవితమే వ్యర్థమన్న ఆలోచనలొచ్చాయి. వాటి నుంచి బయటపడటానికి మళ్లీ సినిమాలపైనే ఆధారపడింది రిమా. ఈ సారి నటన కాదు. ఒక కథను ఎలా చెప్పొచ్చన్న ఆలోచన మెదిలింది. దానికి అక్షరరూపమిచ్చి చిన్న హ్యాండ్ కెమెరాతో 'పార్థా' తీసింది. బాగుందన్న ప్రశంసలొచ్చాయి. ఆ ప్రోత్సాహంతో ఫీచర్ ఫిల్మ్ 'అంతర్‌దృష్టి మ్యాన్ విత్ ద బైనాక్యులర్స్ తీసింది.



2013లో తన గ్రామంలోనే చిత్రించిన ఈ సినిమా ముంబయి సహా పలు ఫిల్మ్ ఫెస్టివల్స్ లో ప్రదర్శితమయింది. తన కజిన్ చిత్రించిన విలేజ్ రాక్‌స్టార్స్ తో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలెన్నో అందుకుంది. అకాడమీ అవార్డులకు స్థానం సంపాదించిన తొలి భారతీయ చిత్రం కూడా, ఆస్కార్ నామినేషన్స్ లోనూ స్థానం సంపాదించింది. తన బుల్‌బుల్ కెన్ సింగ్, ఫర్ ఈచ్ అదర్ వంటివి టొరంటో, ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్స్ లో ప్రదర్శితమయ్యాయి. లాక్‌డౌన్‌లో మధ్యతరగతి కుటుంబ పరిస్థితులపై రిమా తీసిన 'తోరాస్ హజ్బెండ్ కూడా టొరంటో, బూసాన్ వంటి అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్ లో ప్రదర్శితమైంది. తాజాగా ఇదే చిత్రానికి ఆసియా పసిఫిక్ స్క్రీన్ అవార్డుల్లో బెస్ట్ డైరెక్టర్ కేటగిరీలో ఎంపికైంది. చూస్తున్నంతసేపూ సినిమా అన్న సంగతే మర్చిపోతాం. ప్రకృతిలో మమేకమైపోతాం. జీవితాలను తొంటిచూసిన అనుభూతిని పొందుతాం' అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ వేదికపై రిమా అందుకున్న ప్రశంస ఇది. తన చిత్రాలకు కథ దగ్గర్నుంచి ఎడిటింగ్ వరకూ అన్నీ తనే చూసుకుంటుంది. ఎక్కడా నేర్చుకున్నదీ లేదు. తన గ్రామమే ప్రధాన లొకేషన్ తనకు తెలిసిన వారే నటులు. తోరాస్‌లో నటించిందీ తన అన్నావదినలే !శిక్షణ తీసుకోలేదు కనుకే కథను నాకు నచ్చిన కోణంలో చెప్పగలుగుతున్నా. బయటకు చెప్పలేని నా భావాలెన్నింటినో ఇక్కడ చూపిస్తా. అదే నన్ను ప్రత్యేకంగా నిలబెడుతోందనే రిమా 2018లో 50 మోస్ట్ ఇన్‌ఫ్లుయెన్షియల్ యంగ్ ఇండియన్స్ జాబితాలో స్థానాన్నీ సంపాదించింది.

# కళ్లకీ యోగా !

**ఇప్పుడు ప్రతిదీ ఒక్క క్లిక్ దూరంలోనే. దీంతో బయటికి వెళ్లడం కంటే ఫక్షన్‌పై ఆధారపడేవాళ్ల ఎక్కువ మరి కళ్ళు అలసి పోకుండా ఉంటాయా? ఫలిమే పొడిబారడం, నొప్పి , ఇతరత్రా సమస్యలు దీనికితోడు మనం ఆలస్యంగా పడుకొని నిద్రలేస్తుంటాం. ఇదీ కళ్లపై ప్రభావం చూపుతుంది. ఉపశమనం కలగాలంటే 'ఐ యోగా ' ప్రయత్నించమటున్నాడు నిపుణులు.**



- రెండు అరచేతుల్నీ వేడెక్కే వరకూ రుద్ది మూసిన రెప్పల మీద ఉంచండి. రాత్రి నిద్రపోయే ముందు, ఉదయం లేచిన తర్వాత ఇలా మూడుసార్లు తప్పక చేయండి. కళ్లు అలసిపోయినా ఇలా చేయొచ్చు.
- ఎక్కువసేపు ఫోన్ చూసినా, కంప్యూటర్ మాద పనిచేసినా రెప్ప వాల్చడం మర్చిపోతుంటాం. ఫలితమే పొడిబారడం, నొప్పి వగైరా. అందుకే గుర్తొచ్చినప్పుడు కనురెప్పల్ని 10 నుంచి 15 సార్లు వెంటవెంటనేకొట్టండి కాస్త విరామం తీసుకొని మళ్లీ చేయండి. ఇలా నాలుగుసార్లు చేయాలి.
- కళ్లను సవ్య అపసవ్య దిశల్లో వీలైనన్నిసార్లు తిప్పాలి. కొద్దిసేపు విరామం తీసుకొని ఈసారి పైకి, కిందకి కొన్నిసార్లు చేయాలి. కాస్త విరామమిచ్చి మళ్లీ మదట్నుంచీ చేయాలి. ఇలా నాలుగు తడవలు చేయాలి.
- ఒక వేలిని కళ్లకు కొద్ది దూరంలో ఉంచి, కొద్దిసేపు దాన్నే ఊడండి. తర్వాత వేలిని కుడి, ఎడమ దిశల్లో తిప్పాలి. అప్పుడూ చూపు మాత్రం వేలిమీదే ఉండాలి. కొద్దిసేపు పక్కకు చూసి మళ్లీ కొనసాగించాలి. వీటిని రోజుకు రెండు సార్లు చేస్తే కళ్ల సమస్యల నుంచి ఉపశమనం దొరుకుతుంది. ❑

# ఆరోగ్యానికి వాటర్ థెరపీ



**అందం.. నిండైన ఆరోగ్యం మన సొంతంకావాలంటే పోషకాహారంతోపాటు రోజుకి ఆరేడుగ్లాసుల నీటిని తాగాలని చెబుతున్నారు వైద్యనిపుణులు. ఆ నీటికి పలు రకాల పోషకాలను కలిపి తాగితే అందానికి సంబంధించి మరిన్ని ప్రయోజనాలు మన సొంతమవుతాయట**

**జీలకర్ర..** ఆరు గ్లాసు నీటికి రెండు చెంచాల జీలకర్ర వేసి పదినిమిషాలు మరిగించి చల్లార్చి తాగితే శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపి, అధికబరువుకు దూరంగా ఉంచరుతుంది. చర్మాని ఆరోగ్యంగా మెరిసేలా మారుస్తుంది. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. నెలసరి సమయంలో కావాల్సిన ఐరన్‌ను అందిస్తుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను దూరం చేస్తుంది.

**పుదీనా...** లీటరు నీటిలో 15-20 పుదీనా ఆకులను వేసి రాత్రంతా నాననిచ్చి మరుసటి రోజు తాగితే చాలు ముఖంపై పిగ్మంటేషన్, నల్లని మచ్చలు కంటి చుట్టూ ఏర్పడే నల్లని వలయాలను దూరం చేస్తుంది. ముఖచర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అధిక బరువు సమస్యను దరిచేరనివ్వదు. చర్మం పనొడారంకుండా పరిరక్షిస్తుంది. శిరోజాలు రాలే సమస్య ఉండదు. ఆందోళన, ఒత్తిడి నుంచి దూరంగా ఉంచొచ్చు. జీర్ణశక్తిని పెంచుతుంది.

**అల్లం..** అయిదారు గ్లాసుల నీటిలో 10 గ్రాముల అల్లాన్ని మెత్తగా చేసి వేసి పావుగంట మరిగించి చల్లార్చి రోజంతా తాగాలి. దీనివల్ల జలుబు, దగ్గు, తలనొప్పి, నెలసరినొప్పి వంటివి దరిచేరవు. అధికబరువు సమస్యను రానివ్వదు. రక్తపోటును సమన్వయం చేయడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయులను పెరగకుండా చూస్తుంది.

**తేనె....** గోరువెచ్చని గ్లాసు నీటిలో రెండు చెంచాల ఆర్గానిక్ తేనె కలిపి తాగితే గొంతుకు సంబంధించిన అనారోగ్యాలు దరిచేరవు. పొత్తికడుపుతో కొవ్వును తగ్గిస్తుంది. ఎటువంటి ఇన్ఫెక్షన్లు రాకుండా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. తేనెలోని ఫ్రీరాడికల్స్ వృద్ధాప్యఛాయలను త్వరగా దరిచేరనివ్వవు.

**సొంపు..** రెండు చెంచాల సోంపును కప్పు వేడినీటిలో పది నిమిషాలు నాననిచ్చి చల్లార్చి తాగాలి. నెలసరి నొప్పుల నుంచి ఉపశమనం అందుతుంది. నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. శిరోజాలు రాలే సమస్య ఉండదు. అధిక రక్తపోటును నియంత్రిస్తుంది. జీర్ణశక్తిని మెరుగుపరిచి, రక్తాన్ని శుభ్రపరుస్తుంది. నేత్ర సమస్యలను దరిచేరనివ్వదు. ❑

# మోనోక్రోమ్ మేకప్..

**వేడుకలొచ్చాయంటే హంగామా అంతా మనదే! మరి ప్రత్యేకంగా కనిపించాలనుకోవం సహజమే కదా. చాలామందికి కొట్టొచిన్చనట్టుగా కనిపించే మేకప్ నచ్చదు. అలాంటి వాళ్ల కోసమే వచ్చిందీ మోనోక్రోమ్ మేకప్. తారలూ అనుసరిస్తున్న దీని గురించి మీరూ తెలుసుకోండి. .**



సాధారణంగా దుస్తులు, మేకప్‌ఆధారంగా ఐ,లిప్ మేకప్ ఆధారపడి ఉంటుంది కదా! మోనోక్రోమ్ విధానంలో ముఖం, కళ్లు, పెదాలకు ఒకే రంగు ఉపయెగిస్తారు. ఒకరకంగా చేసినా సహజ లుక్ ఇవ్వడం దీని ప్రత్యేకత దీనిలోనూ రకాలున్నాయి.

**పింక్..** ఫౌండేషన్, కన్సీలర్ రాశాక లేత గులాబీ రంగు లిప్‌స్టిక్ వేసేయండి. బుగ్గలకు లేత గులాబీ బ్లష్ అద్ది, అదే రంగులో ఐ మేకప్‌నీ వేస్తే సరి. క్యూట్ లుక్ వచ్చేస్తుంది.

**న్యూడ్:** మేడుక, సీజన్‌లతో సంబంధం లేకుండా అన్ని సందర్భాలకూ, వేళలకీ సరిపోతుంది. ఏ దుస్తులకైనా నప్పుతాయి. బేసిక్ ఐషాడోకి బ్రౌన్ షిమ్మర్ కలపండి. దీన్ని కనురెప్పలపై అద్ది, ఐలైనర్, మస్కారా వేస్తే సరి. ముఖానికి క్రీమీ ఫౌండేషన్‌ను మాయిషశ్చరైజర్‌తో కలిపి రాయొచ్చు బిబి క్రీమ్ రాసినా సరిపోతుంది. న్యూడ్ కలర్ లిప్‌స్టిక్. దాన్నే బుగ్గలపై బ్లష్‌లా రాస్తే చాలు పూర్తవుతుంది.

**కోరల్...** కాస్త ప్రత్యేకంగా కనపించాలనుకున్నప్పుడు దీన్ని ఎంచుకోవచ్చు. ఫౌండేషన్, కన్సీలర్ రాశాక కోరల్ రంగు ఐషాడోని కళ్లకు రాయాలి. లేదనిపిస్తే ఆ రంగు బ్లష్‌నైనా పూయొచ్చు. పైన కాస్త లిప్‌గ్లాస్‌ను అద్దితే కళ్లకు ప్రత్యేక మెరుపు వస్తుంది. పెదాలకు నారింజ రంగు క్రీమీ మ్యాటే లిప్‌స్టిక్ రాస్తే లుక్ పూర్తయినట్లే. ❑

## చెలిచిట్కా



**నేలపై కోడిగుడ్డు పడి పగిలిపోయిందా! వెంటనే అక్కడ గుప్పెడు ఉప్పు చల్లండి. ఐదునిమిషాలయ్యాక పొడి వస్త్రంతో తుడిచేయండి. నేల పరిశుభ్రంగా ఉంటుంది. దుర్వాసన సమస్యా ఉండదు.**

# చీజ్ పరోటా



**కాలసినవి :**

గోధుమపిండి-120 గ్రాములు, ఉప్పు-తగినంత, నూనె-సరిపడా, చీజ్-అరకప్పు, తరిగిన ఉల్లిపాయలు-పావుకప్పు, పచ్చిమిర్చి-రెండు, మిరియాల పొడి-అర టీస్పూన్, గోధుమపిండి-కొద్దిగా (పొడిపిండి అద్దడం కోసం )

**తయారీ విధానం :** ఒక మిక్సింగ్ బౌల్‌లో గోధుమపిండి తీసుకుని అందులో కొద్దిగా నూనె, ఉప్పు వేసి, తగినన్ని నీళ్లు పోసుకుంటూ మెత్తటి మిశ్రమంలా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. ఒక ప్లేట్‌లో తురిమిన చీజ్, తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, మిరియాల పొడి వేసి కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. పిండిలో నుంచి కొద్ది కొద్దిగా మిశ్రమం తీసుకుని రెండు చపాతీల్లా ఒత్తుకోవాలి. ఒక చపాతీపై చీజ్ మిశ్రమం పెట్టాలి. తరువాత దానిపై మరో చపాతీపెట్టి చివర్లు వేళ్లతో ఒత్తాలి. పొడి పిండి అద్దుకుంటూ చపాతీ కర్రతో నెమ్మదిగా ఒత్తుకోవాలి. స్టవ్‌పై పెనం పెట్టి ఈ పరోటాను కాల్చుకోవాలి. కొద్దిగా నూనె వేసుకుంటూ రెండు వైపులా కాల్చుకోవాలి. సాయంత్రం స్నాక్స్ గా ఈ పరోటాలు సర్వ్ చేసు కోవచ్చు. ❑

# నాస్తికునికి వైద్యం ..


**ఈ విషయాన్ని వింటే మనకు** చాలా ఆశ్చర్యం కల్గుతుంది. ఆపదలో నున్న ఎవరినైనా ఆదుకోవటమే మానవత్వం కదా అలాంటిది మహర్షుల నుంచి వచ్చిన ఆయుర్వేదం నాస్తికులకు వైద్యం చేయరాదంటుందా? వారేమి మహర్షులబ్బా అని అంటాం. చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారు వివరిస్తారు. ఇలా 'ఆయుర్వేదంలో ఒక మాటస్పష్టంగా ఉంది. అది నాస్తికునకు వైద్యం చేయవద్దనే ఘాటైన మాట వింటే ఇది చాలా క్రూరంగా అనిపిస్తుంది. దయ అణుమాత్రం వారిలో లేదా అని ప్రశ్నిస్తారు కానీ నిజమాలోచిస్తే ఇది దయతో కూడిన మాటయే. నాస్తికుడు రోగం వల్ల బాధపడుతున్నాడు. బాధ నుండి విముక్తికై ఆరాటపడుతున్నాడు. అసలు భగవంతుడనే వాడు ఉంటే, వేద శాస్త్రాలు నిజమైతే అతడు నన్ను రక్షించాలి. అపుడు శాస్త్ర ప్రకారం నడుస్తానని అనుకొంటాడు కదా. అట్టి వానికి వైద్యుడు మందీయకపోతే నాస్తికుడు భగవంతుని వైపు మళ్లుతాడు. విశ్వాసం బాగా కుదిరినప్పుడు అట్టి నాస్తికుణ్ణి భగవానుడే రక్షించవచ్చు. అప్పర్ వంటివారి జీవిత చరిత్ర చదివితే ఈ విషయం తెలుస్తుంది. వారు ముందు నాస్తికులుగా ఉండడం, ఈశ్వర సంకల్పానుగుణంగా వారికి రోగాలు రావడం, తర్వాత ఆస్తికులుగా మారడం, ఈశ్వర శక్తివల్ల రోగ విముక్తులు కావడం జరిగింది. ఇట్టివి పూర్వకాలంలోనేకాదు, ఈ నాటికి కొందరు నాస్తికులు వెంకటాచలపతినో, గురువయ్యారప్పనో లేదా ఒక మహాత్ముని అనుగ్రహం వల్లనో బాధలనుండి విముకులై పరమ ఆస్తికులైన సంఘటనలెన్నో ఉన్నాయి. ఒక నాసికునికి వైద్యం చేయవద్దని ఆయుర్వేదం చెప్పింది వారి జీవితాన్ని పొడిగించిన కొద్దీ ఇంకా నాస్తిక భావాలను వ్యాప్తి చేస్తాడనేకదా. దీర్ఘ జీవనం వల్ల వాడికి లాభం లేదు. ఇతరులకూ లాభం లేదు.

- రాచమడుగు శ్రీనివాసులు.

# వజ్రాల నగలు.. జర భద్రం

**సాధారణంగా ఆభరణాలంటే ఎంతో మనసుపడి కొనుక్కుంటాం. మరి వజ్రాభరణాలైతే మరీ అపురూపం కదా! అందుకే వీటి పరిరక్షణ, శుభ్రతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలంటున్నారు నిపుణులు.**

అతి ఘాటైన రసాయనాలతో చేసిన పరిమళద్రవ్యాలు, సన్‌స్క్రీన్ లోషన్, హెయిర్‌స్ప్రే వంటివి వినియోగించినప్పుడు వీటి ప్రభావం వజ్రాల నగలపై పడి అవి కాంతిని కోల్పోయే ప్రమాదం ఉంది. బయటికి వెళ్లేటప్పుడు డ్రెస్సింగ్, మేకప్, పెర్‌ఫ్యూమ్, హెయిర్‌స్ప్రే వంటివి పూర్తయిన తర్వాత మాత్రమే వజ్రాల నగలను ధరించాలి. దాంతో రసాయనాల ప్రభావం వీటిపై తక్కువగా ఉంటుంది. ఈ నగలను ధరించాలను కున్నప్పుడు గాఢత తక్కువగా ఉండే క్రీంలు, పరిమళద్రవ్యాలు వినియోగిస్తే మరీ మంచిది. నగల మెరుపు తగ్గదు. వజ్రాల నగలను వేసుకొనేటప్పుడు వేరే బంగారం, రాళ్లు పొదిగిన ఆభరణాలను కలపకుండా ఉండాలి. లేదంటే వాటి రాపిడి వజ్రాలపై పడుతుంది. వీలైనంతగా ఈ హారాన్ని సింగిల్‌గా ధరిస్తేనే ఆ వజ్రాల మెరుపు మరింత కాంతులీనుతుంది.



**శుభ్రం చేస్తే.....** వజ్రపుటుంగరాన్ని వేలి నుంచి మృదువుగా తీయాలి. అప్పుడే వజ్రం ఉన్న వైపు ఒత్తిడి తగ్గుతుంది. బయటకు వెళ్లి వచ్చిన వెంటనే హారాన్ని తీసి విడిగా ఓ పొడివస్త్రపై ఉంచి గాలికి ఆరనివ్వాలి. ఆ తర్వాతే భద్రపరచాలి. ఈ ఆభరణాలు కాంతికి తగ్గినట్లు అనిపించినప్పుడు గోరువెచ్చని సబ్బు నీటిలో ముంచిన టూత్‌బ్రష్‌తో మృదువుగా రుద్దాలి. ఆ తర్వాత సాధారణ నీటిలో ముంచి మృదువైన వస్త్రంతో ఒత్తితే చాలు. మురికి దూరమై మెరుపులీనుతాయి. అంతేకాదు. ఆరు నెలలకొకసారి నగను కొనుగోలు చేసిన దుకాణదారుడి వద్ద క్లీనింగ్‌కు ఇవ్వడం మంచిది. నగలో పొదిగిన వజ్రాలు బిగుతుగా ఉన్నాయా లేదా అన్నదీ పరిశీలించుకోవాలి.

**భద్రపరిచి....** వజ్రాల నగలను వేరే రాళ్లు పొదిగిన లేదా మెటల్‌తో తయారైన నగలతో కలిపి భద్రపరచకూడదు. ఎటువంటి నగలతోనూ కలపకుండా, ప్రత్యేక బాక్సులో ఉంచాలి. అలాగే మృదువైన వస్త్రంతో తయారుచేసిన పౌచ్‌లోనూ ఈ ఆభరణాలనుభద్రపరచొచ్చు. వీటిని ఉంచిన బాక్సు లేదా ఫౌచ్‌ను పొడిగా, చల్లగా ఉండే ప్రాంతంలో ఉంచడం మంచిది. ❑

# 90 పరుగులకే కుప్పకూలిన నెదర్లాండ్స్

## 309 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఘనవిజయం

## ప్రపంచకప్ చరిత్రలో ఆసిస్ అతిపెద్ద విజయం నమోదు



**ఢిల్లీ:** ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా భారీ విజయం సాధించింది. నెదర్లాండ్స్‌ను కంగారూల జట్టు 309 పరుగుల తేడాతో ఓడించి ఘనవిజయం సొంతం చేసుకుంది. బుధవారం ఢిల్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ప్రపంచకప్ చరిత్రలో పరుగుల పరంగా అతిపెద్దవిజయం నమోదు చేసింది. అసీస్ నిర్దేశించిన 400 పరులు లక్ష్యాన్ని ఛేధించేందుకు బరిలోకి దిగిన డచ్ జట్టు..అసీస్ బౌలర్ల దాటికి 21ఓవర్లలో 90పరుగులకే కుప్పకూలి ఘోర ఓటమిని చవిచూసింది. ఓపెనర్ విక్రంజిత్ సింగ్ (25బంతుల్లో 25) టాప్ స్కోరర్ కాగా..మాక్స్ ఔడౌడ్ (6), అకెర్మాన (10), బాస్‌డీ లీడే (4), తేజ నిడమనూరు (14), వాన్‌బీక్ (0), వాన్‌డెర్ మెర్వే (0), అర్యన్ దత్ (1), వాన్ మీకెరెన్ (0) వరుసగా పెవిలియన్ క్యూ కట్టారు. వికెట్ కీపర్ ఎడ్వర్డ్ (12) నాటౌట్‌గా నిలిచాడు. అసీస్‌బౌలర్లలో అడమ్ జంపా 4, మిఎల్ మార్ష్ 2, స్టార్క్, హెజిల్‌వుడ్ ,కమిన్స్ ఒక్కో వికెట్ తీశారు.

లక్ష్య చేధనలో దిగిన నెదర్లాండ్స్ మొదట నాలుగు ఓవర్లలో నిలకడగానే ఆడింది. విక్రమ్‌జిత్ సింగ్ నిలకడగా బౌండరీలు బాదడంతో నాలుగు ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 28పరుగులు చేసింది. మిచెల్ స్టార్క్ వేసిన ఐదో ఓవర్‌లో ఐదోబంతిని మాక్స్ ఔడౌడ్ వికెట్ల మీదికి ఆడుకున్నాడు. హేజిల్‌వుడ్ వేసిన తర్వాతి ఓవర్‌లో విక్రమ్‌జిత్ రనౌటయ్యాడు. కొద్దిసేపటికే వరుస ఓవర్లలో అకెర్మాన్, హేజిల్వుడ్, డీలీడేను కమిన్స్ ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపించాడు. సిబ్రాండ్, మిచెల్ మార్ష్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. డిప్ మిడ్‌వికెట్‌లో సిక్సర్ వెళ్లే బంతిని డేవిడ్ వార్నర్ గాల్లోకి ఎగిరి అద్భుతంగా ఒడిసిపట్టాడు. తేజ నిడమనూరు కూడా మార్ష్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. జంపా వేసిన 19వ ఓవర్లో వాన్‌బీక్, వాన్‌డెర్ మార్వె వరుస బంతుల్లో అవుటయ్యారు. వాన్‌బిక్ ఇంగ్లిస్‌కు చిక్కగా..మెర్వే వికెట్ల ముందు దొరికిపోయాడు. జంపా తన తర్వాత ఓవర్‌లో అర్యన్‌దత్‌ను ఎల్బీడబ్ల్యూలగా ,వాన్ మీకెరెన్‌ను స్టంపౌట్‌గా వెనక్కి పంపడంతో నెదర్లాండ్స్ కథ ముగిసింది.

**డేవిడ్ వార్నర్, మ్యాక్స్‌వెల్ సూపర్ ఇన్నింగ్..**

తొలుత టాస్‌గెలిచిన అసీస్ నిర్ణీత 50ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 300పరుగులు చేసింది. డేవిడ్ వార్నర్ (104: 93బంతుల్లో 11ఫోర్లు, 3సిక్సులు )లతో వరుసగా రెండో సెంచరీ చేశాడు. స్టీవ్ స్మిత్ (71), మార్నస్ లబూషేన్ (62), ఆఫ్‌సెంచరీలతో అలరించారు. చివర్లో మ్యాక్స్‌వెల్ (106: 44బంతుల్లో 9ఫోర్లు, 8సిక్సులు )మైదానాన్ని హోరెత్తించాడు. 40బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడంటే అతడి విధ్వంసం ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రపంచకప్ చరిత్రలో ఇదే వేగవంతమైన సెంచరీ కావడం విశేషం. నెదర్లాండ్ బౌలర్లలో వాన్‌బీక్ 4, బాస్‌ఢిలీడే 2, అర్యన్‌దత్ ఒక వికెట్ పడగొట్టారు.

# గోవాలో నేటి నుంచి జాతీయ క్రీడలు ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**గోవా:** జాతీయ క్రీడల సంబరం నేటి నుంచి మొదలుకానుంది. గురువారం గోవా రాజధాని పనాజీలో క్రీడలు ప్రారంభం కానున్నాయి. ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా ప్రారంభమయ్యే ఈజాతీయ క్రీడలు నవంబర్ 9న ముగియనున్నాయి. గోవాలోని మొత్తం 10ప్రాంతాల్లో జరుగుతున్న ఈపోటీల్లో 10వేలమంది క్రీడాకారులు వివిధ క్రీడావిభాగాల్లో పాల్గొననున్నారు. దీంతో గోవాలోని మపుసా, మార్గవ్, పంజిమ్, పోండా, వాస్కో నగరాలు ఈజాతీయ క్రీడల కోసం క్రీడా గ్రామాలుగా మారిపోయాయి. గోవా సిఎం ప్రమోద్ సావంత్ బుధవారం ఈక్రీడా గ్రామాల్లో పర్యటించి ఏర్పాట్లు పర్యవేక్షించారు. కాగా గోవా రాష్ట్రం జాతీయ క్రీడలకు అతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి.

# డిజిటల్ చెల్లింపులపై ఇసి నజర్

## బ్యాంకుల నుండి రోజువారీ లావాదేవీల సేకరణ

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో డబ్బు పంపిణీకి బ్రేక్

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో అక్రమ డబ్బును కట్టడి చేసేందుకు ఎన్నికల కమిషన్ అన్ని రకాల మార్గాలపై నిఘా పెట్టింది. ఇందులో భాగంగా ప్రధానంగా బ్యాంకు డిజిటల్ పేమెంట్లపై దృష్టిసారించింది. నెట్ బ్యాంకింగ్, యూపీఐ తదితర వాటి ద్వారా డిజిటల్ పేమెంట్‌పై పక్కాగా నిఘా పెట్టింది. అలాగే వ్యక్తిగత ఖాతాలతో అన్ని రాజకీయ పార్టీల ఖాతాలపై నజర్ పెట్టింది. బ్యాంకుల నుండి రోజువారీ లెక్కలను తీసుకుంటున్న ఎన్నికల సంఘం అనుమానిత ఖాతాలపై కన్నేసి పెట్టింది. అనుమానిత ఖాతాలతో పాటు, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్‌ను వాడుతూ డబ్బుల పంపిణీకి బ్రేక్ వేస్తోంది. ఒక వైపు రెగ్యులర్ చెకప్‌లతో వందల కోట్ల రూపాయలను స్వాధీనం చేసుకుంటూనే మరో వైపు డిజిటల్ లావాదేవీలను మానిటరింగ్ చేస్తోంది. ఇందుకు రిజర్వ్ బ్యాంక్ సహకారాన్ని తీసుకుంటోంది. ఇదే సమయంలో ఆయా బ్యాంకులతో ఎన్నికల స:గం వరుస భేటీలు నిర్వహిస్తోంది. రోజువారీగా అనుమానిత, ఎక్కువ మొత్తంలో నగదు చలామణి అవుతున్న ఖాతాల జాబితాను సేకరిస్తోంది. ఈ జాబితాలను రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ఎన్నికల అధికారితో పాటు, ఎన్నికల సంఘానికి ఇప్పటికే బ్యాంకులను ఆదేశించింది. మరోపక్క ఒకే ఖాతా నుండి అత్యధిక లావాదేవీలపై ఎన్నికలక సంఘం ఓ కన్నేసి పెట్టింది. గూగుల్ పే, ఫోన్ పే, వాట్సాప్ పే తదితర వాటితో ఓటర్లకు డబ్బులు పంపుతున్న విషయమై సీరియస్‌గా దృష్టి సారించింది. ఫోకస్ చేసిన ప్రతీ బ్యాంకులో రోజువారీ విత్ డ్రాల ద్వారా జరిగిన లవాదేవీలు, ఆన్‌లైన్ లావాదేవీలు, నెట్ బ్యాంకింగ్ లావాదేవీలను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు ఒక వ్యవస్థను సైతం ఏర్పాటు చేసింది. అంతేకాకుండా మెయిన్ బ్రాంచ్ నుండి బ్యాంకులకు రోజూ వెళుతున్న డబ్బు వివరాలను కూడా పర్యవేక్షిస్తోంది. ఆన్‌లైన్, నగదు చెల్లింపు సంస్థల లావాదేవీల కోసం అధికారులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగిస్తున్నారు. గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం లాంటి డిజిటల్ చెల్లింపులపై నేషనల పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా నిఘా పెట్టింది.

# రిజిస్ట్రేషన్ల ద్వారా ఖజానాకు రూ.7,104 కోట్ల రాబడి

## ఆర్థిక శాఖ నివేదిక వెల్లడి

**హైదరాబాద్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల అమ్మకం ద్వారా ఇప్పటి వరకూ 7,103.80 కోట్ల రూపాయల మేర ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేరింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా 18,500 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని అంచనా బడ్జెట్‌లో రాష్ట్ర సర్కార్ పేర్కొంది. ఇందులో ఇంత వరకూ 10.66 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగి తద్వారా 38 % మేర 7,103.80 కోట్ల రూపాయలు సమకూరినట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. నెలల వారీగా చూస్తే ఈ ఆర్థిక సంవత్సరం తొలి నెల ఏప్రిల్‌లో వ్యవసాయ రిజిస్ట్రేషన్ల ద్వారా 149 కోట్ల రూపాయలు, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా 851 కోట్ల రూపాయలు, మేలో 160.44 కోట్ల రూపాయలు, 963.13 కోట్ల రూపాయలు, జూన్‌లో 162 కోట్ల రూపాయలు, 942.15 కోట్ల రూపాయలు, జూలైలో 145.13 కోట్ల రూపాయలు, 851.58 కోట్లరూపాయలు, అగస్టులో వ్యవసాయాతేర రిజిస్ట్రేషన్ల ద్వారా 966.07 కోట్ల రూపాయలు, సెప్టెంబరులో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల ద్వారా 158 కోట్ల రూపాయలు, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా 958.31కోట్ల రూపాయలు రాబడి వచ్చింది. అలాగే ఈ నెలలో 20వరకూ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లపై 1,009.36 కోట్ల రూపాయలు, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేష్ల ద్వారా 6,123.73 కోట్ల రూపాయల చొప్పున ఆదాయం లభించినట్లు ఆర్థిక శాఖ అధికారులు తెలిపారు.

# హెచ్‌సిఎ అంతా ఒకే కుటుంబం

## ఒక్కతాటిపై కలిసి పనిచేస్తాం

## కొత్త అధ్యక్షుడు జగన్మోహన్‌రావు

## బాధ్యతలు స్వీకరించిన అపెక్స్ కౌన్సిల్ సభ్యులు



బుధవారం హైదరాబాద్‌లో హెసిఎ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న జగన్మోహన్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 25,ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) ఎన్నికల్లో హోరాహోరీగా తలపడిన తాము ఇక నుంచి ఒకేకుటుంబంలా పనిచేస్తామని ఆసంఘం అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు అన్నారు. బుధవారం అధ్యక్షుడితో సహా అపెక్స్ కౌన్సిల్ సభ్యులైన ఉపాధ్యక్షులు దల్జీత్ సింగ్, కార్యదర్శి దేవ్‌రాజ్, సహాయకార్యదర్శి బసవరాజు, కోశాధికారి సీజే శ్రీనివాస్, కౌన్సిలర్ సురేస్ అగర్వాల్‌లు ఉప్పల్ స్టేడియంలోని వారి ఛాంబర్లలో పదవి బాధ్యతలు స్వీరించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగన్మోహన్‌రావు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన శివలాల్, అర్షద్, జాన్ మనోజ్‌వంటి సీనియర్ల అభిప్రాయాలు తతీసుకుని, ప్రతి ఒక్కక్లబ్ సెక్రటరీ ఆలోచనలను తెలుసుకుని సమిష్టిగా క్రికెట్ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు. యువ క్రికెటర్ల అభ్యున్నతి కోసం 226మంది క్లబ్ సెక్రటరీలు, జిల్లా అనుబంధ సంఘాంతా కలిసి ఒకే కుటుంబంలా క్రికెట్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. హెచ్‌సిఏలో ఇకవర్గాలు పార్టీలు లేవని, అసోసియేషన్‌ను పూర్వవైభవం తీసుకురావాలనే ఏకైక ఎజెండాతో పనిచేయనున్నామని చెప్పారు. లీజు పద్దతిలో ఉన్న ఉప్పల్ స్టేడియంను హెచ్‌సిఏ సొంతం చేసుకునేందుకు అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రభుత్వంతో చర్చలు జరుపుతామన్నారు.

అనంతరం కార్యదర్శి దేవరాజ్ మాట్లాడుతూ తమ అధ్యక్షుడు చెప్పినట్లు అంతా ఒకేతాటిపై కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ గెలిచిన సభ్యులందరికీ అసోసియేషన్ కార్యకలాపాలు నిర్వాహణలో విశేష అనుభవం ఉందని, కచ్చితంగా ఒక మార్పు తీసుకువస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో పలువురు హెచ్‌సిఏ కన్లబ్ సెక్రటరీలు, రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్, వివిధ క్రీడా సంఘాల ప్రముఖులు పాల్గొన్నారు.

# వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాలను చవిచూశాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు కాసేపటికే అమ్మకాల ఒత్తిడితో ఊగిసలాటలో చలించాయి. మధ్యాహ్నం తర్వాత పూర్తిగా నష్టాల్లోకి జారుకొని ఇంట్రాడే కనిష్టాలను చేరుకున్నాయి. అక్కడి నుంచి ఏమాత్రం తేరుకోలేకపోయాయి. ఇజ్రాయెల్-హామాస్ ఉద్రిక్తతల వల్ల పశ్చిమాసియాలో నెల కొన్న అనిశ్చితుల కారణంగానే సూచీలు వరుసగా ఐదో రోజూ నష్టపోయాయి. చివరికి సెన్సెక్స్ 522.82 పాయింట్లు క్షీణించి 64,049.06 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 159.60 పాయింట్లు క్షీణించి 19,122.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.18 వద్ద నిలిచింది. టాటా స్టీల్, ఎస్‌బిఐ, మహీంద్రా అండ్‌మహీంద్రా, మారుతి సుజుకి, నెస్లే ఇండియా షేర్లు మాత్రమే లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, భారతీఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, టెక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, యాక్సిస్ బ్యాంకు, ఐటిసి వంటి షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. ఇటీవల వెలువడ్డ ఐటిసి లిమిటెడ్ త్రైమాసిక ఫలితాలు ఇన్వెస్టర్లను నిరాశ పర్చాయి. దీంతో గత మూడు సెషన్లలో కంపెనీ షేరు ఐదు శాతానికిపైగా క్షీణించి యేడాది కనిష్టానికి చేరింది. బుధవారం కంపెనీ షేరు 0.83 శాతం నష్టపోయి రూ.432 వద్ద నిలిచింది. చెన్నై ప్రాజెక్ట్‌కు తమిళనాడు ప్రభుత్వం ఆమోదం తెలిపిన నేపథ్యంలో వండర్‌లా హాలిడేస్ షేరు విలువ 5.91 శాతం పెరిగి రూ.855 వద్ద నిలిచింది. వెల్‌స్పన్ ఇండియా సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఆదాయ 18.71 శాతం పెరిగి రూ.2,509 కోట్లకు చేరింది. ఎబిటా 178.55 శాతం పెరిగి రూ.358 కోట్లుగా నమోదైంది. ఇంట్రాడేలో 6శాతం మేర నష్టపోయిన షేరు ఫలితాల ప్రకటన తర్వాత కొంత పుంజుకున్నాయి. చివరికి 9.82 శాతం పెరిగి 140.40 రూపాయల వద్ద నిలిచింది.



## మార్కెట్లోకి బ్లూ జెట్ హెల్త్‌కేర్ ఐపిఒ

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** రూ.840 కోట్ల సమీకరణ లక్ష్యంతో బ్లూ జెట్ హెల్త్‌కేర్ ఐపిఒ బుధవారం ప్రారంభమైంది. ఆసక్తిగల ఇన్వెస్టర్లు అక్టోబరు 27 వరకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ఈ కంపెనీ ఔషధ తయారీ సంస్థలు ఉపయోగించే వివిధ రకాల పదార్థలను ఉత్పత్తి చేస్తుంటుంది. ధరల శ్రేణిని ఒక్కో షేరుకు రూ.329-346గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద కంపెనీ రూ.840 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఐపిఒలో కంపెనీ ఎలాంటి కొత్త షేర్లను జారీచేయడం లేదు. ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్లు 2.42 కోట్ల షేర్లను విక్రయిస్తున్నారు. యాంకర్ ఇన్వెస్టర్లకు అక్టోబరు 23



నుంచే షేర్ల సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ ప్రారంభమైంది. వారి నుంచి ఇప్పటికే రూ.252 కోట్లు సమీకరించింది. ఐపిఒ పూర్తిగా ఒఎఫ్ఎస్ అయిన నేపథ్యంలో వచ్చే నిధులు కంపెనీకి చెందబోవు. ఇన్వెస్టర్లు కనీసం 43 షేర్లకు (ఒక లాట్) బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన గరిష్ట ధర వద్ద ఒక్కో ఇన్వెస్టర్ రూ.14,878 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ముంబై కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీ గత ఐదు దశాబ్దాల్ల 100కుపైగా ఉత్పత్తులను రూపొందించింది. వీటిలో 40 ఉత్పత్తులను కమర్షలైజ్ చేసింది. 2023 జూన్ 30 నాటికి మహారాష్ట్రలో కంపెనీకి మూడు తయారీ కేంద్రాలున్నాయి. మరో గ్రీన్‌ఫీల్డ్ ఇండస్ట్రియల్ ఫెసిలిటీని లీజ్ కింద నడుపుతోంది. 2021-22లో కంపెనీ ఆదాయంలో 76 శాతం ఐరోపా నుంచి 17.14శాతం భారత్, 4.18 శాతం అమెరికా నుంచి వచ్చింది. కోటక్ మహీంద్రా కేపిటల్ కంపెనీ, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, జెపి మోర్గాన్ ఇండియా బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. బ్లూ జెట్ హెల్త్‌కేర్ షేర్లు బిఎస్ఇ, ఎన్ఎస్ఇ సూచీల్లో లిస్ట్ కానున్నాయి.



## చైనాకు ఎఐ చిప్‌లు ఇవ్వొద్దు: యుఎస్ ఆదేశం

**వాషింగ్టన్, అక్టోబరు 25:** తమ ముందస్తు అనుమతి లేకుండా చైనాకు అడ్వాన్స్‌డ్ కృత్రిమ మేధ ఎలక్ట్రానిక్ చిప్‌లను సరఫరా చేయడం వెంటనే నిలిపివేయాలని ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఎన్విడియాను అమెరికా ప్రభుత్వం ఆదేశించింది. గతంలో దీనికి కొంత గడువు ఇచ్చినప్పటికీ, దాన్ని వెంటనే అమలు చేయాలని తాజాగా ఆదేశాలు జారీచేసింది. చైనాతో పాటు రష్యా, ఇరాన్ సహా మొత్తం 40 దేశాలకు ఎఐ చిప్‌లను ఎగుమతి చేయొద్దని అమెరికా అక్టోబరు 17న ఎన్విడియాను ఆదేశించింది. ఈ ప్రభుత్వం ఆంక్షల వల్ల తమ కంపెనీ ఆదాయంపై స్వల్పకాలంలో పెద్ద ప్రభావమేమీ ఉండబోదని ఎన్విడియా వెల్లడించింది. 2022 అక్టోబర్‌లోనే ఏఐ చిప్‌ల ఎగుమతులపై అమెరికా ప్రభుత్వం ఆంక్షలు విధించింది. దీంతో చైనాకు మాత్రమే ప్రత్యేకమైన ఏ800, హెచ్800ను తయారు చేసి విక్రయిస్తోంది. తాజాగా వీటిని కూడా ఎగుమతి చేయడం నిలిపి వేయనుంది. వీటితో పాటు జనరేటివ్ ఎఐలో ఉపయోగించే ఎల్4ఓఎస్ సెమీకండక్టర్ల సరఫరాకు కూడా ఆపేయాల్సి ఉంటుంది. మరికొన్ని ప్రముఖ చిప్ తయారీ సంస్థలు ఎఎండి, ఇంటెల్ మాత్రం ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈకంపెనీలకు కూడా ప్రభుత్వం నుంచి ఆదేశాలుఅందాయా, లేదా అనేది ఇంకా తెలియరాలేదు.

## ఆన్‌లైన్ గేమింగ్ సంస్థలకు జిఎస్‌టి నోటీసులు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** పన్ను ఎగవేతలకు పాల్పడిన ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలకు జిఎస్‌టి అధికారులు రూ.లక్షకోట్ల విలువైన షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం ఓసీనియర్ అధికారిధ్రువీకరించారు. ప్రభుత్వం సవరించిన జిఎస్‌టి చట్టం ప్రకారం, అక్టోబరు 1 నుంచి విదేశీ ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు భారతదేశంలో నమోదు చేసుకోవడం తప్పనిసరి. అయితే అప్పటి నుంచి ఎలాంటి సంస్థలు రిజిస్టర్ అవ్వలేదని సమాచారం. ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్ ఫామ్‌ల ద్వారా పెట్టే బెట్టింగ్‌ల పూర్తి విలువపై 28శాతం జిఎస్‌టి చెల్లించాలని ఆగస్టులోసవరించారు. కానీ ఇప్పటివరకు పన్ను చెల్లించని గేమింగ్ సంస్థలపై ప్రభుత్వంచర్యలు తీసుకుంటుంది. పన్ను చెల్లించని కంపెనీలపై ఇప్పటి వరకు సుమారు రూ.లక్ష కోట్ల విలువైన నోటీసులు పంపింది. ఆన్‌లైన్ గేమ్‌లు, గుర్రపు పందేలు, క్యాసినోలు ఆడేందుకు డిపాజిట్‌చేసిన మొత్తంనిధులపై 28శాతం జిఎస్‌టి విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అప్పటి నుంచి దేశంలోని ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలు గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. మొబైల్ ప్రీమియర్ లీగ్ వంటి కొన్ని సంస్థలు ఉద్యోగులను కూడా వదులుకోవడానికి దారితీసింది. జిఎస్‌టి స్లాబ్‌ను తగ్గించాలని, ఇది విదేశీఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని కోల్పోతుందని గేమింగ్‌సంస్థలు ప్రభుత్వాన్ని అభ్యర్థించాయి. రియల్ మనీ ఆన్‌లైన్ గేమింగ్‌ను నియంత్రించడానికి ప్రభుత్వం అధిక పన్నులతో ముందుకు సాగుతోంది.

## ఇన్ఫోసిస్ ఇన్వెస్టర్లకు అలర్ట్..

**ముంబై, అక్టోబరు 25:** దేశీయ ఐటి సేవల కంపెనీ ఇన్ఫోసిస్ గత వారం తన సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఈ క్రమంలో ఈక్విటీ పెట్టుబడిదారులకు డివిడెండ్ గురించి ప్రకటన చేసింది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న రెండవ అతిపెద్ద ఐటి సేవల కంపెనీ ఇన్ఫోసిస్ ఒకే షేరుపై రూ.18 మధ్యంతర డివిడెండ్ ప్రకటించిన విషయం విదితమే. అయితే దీనిని పొందాలనుకునే వారు ముందుగా తెలుసుకోవాల్సింది ఎక్స్ డివిడెండ్ తేదీ గురించే. అక్టోబరు 25, 2023 ఇన్ఫోసిస్ షేర్లకు ఎక్స్ డివిడెండ్ తేదీగా కంపెనీ ప్రకటించింది. అంటే కంపెనీ బుక్ ప్రకారం బుధవారం షేర్లను కలిగి ఉన్న పెట్టుబడిదారులకు మాత్రమే డివిడెండ్ చెల్లించబడుతుందని గమనించాలి. అంటే కంపెనీ పుస్తకాల్లో బుధవారం షేర్లను కలిగి ఉంటేనే నవంబరు 11న కంపెనీ చెల్లించే డివిడెండ్ పొందడానికి అర్హత ఉంటుంది. దీనికి ముందు ఏప్రిల్ మాసంలో షేర్ హోల్డర్లకు కంపెనీ రూ.17.50 ఫైనల్ డివిడెండ్ అందించింది. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మొత్తంగా ఒక్కో షేరుపై రూ.34 డివిడెండ్ రూపంలో చెల్లించింది. దీని కోసం కంపెనీ రూ.6,844.20 కోట్లను చెల్లించింది. బుధవారం ఇన్ఫోసిస్ షేరు ఎన్ఎస్ఇలో 2.76 శాతం పడిపోయిన రూ.1,369.80 వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఐటి పరిశ్రమ తమ వ్యాపారంలో గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. దీంతో కంపెనీ ఈ నెల ప్రారంభంలో 2024 కోసం తన ఆదాయ మార్గదర్శకత్వాన్ని తగ్గించుకుంది. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ అత్యధికంగా 7.7 బిలియన్ డాలర్ల విలువైన డీల్స్ కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. కంపెనీ ఆదాయాల మార్జిన్లు మెరుగుపడుతున్నట్లు కూడా ప్రకటించింది.

## భారత్‌లోకి 2వేల కిలోల బంగారం స్మగ్లింగ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 25:** ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించిన దాదాపు 2వేలకిలోల బంగారాన్ని పట్టుకున్నట్లు 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ (సిబిఐసి)' వెల్లడించింది. వార్షిక ప్రాతిపదికన ఇది 423 శాతం పెరిగినట్లు పేర్కొంది. క్రితం ఆర్థిక సంవత్సరం మొత్తంలో 3,800 కిలోల అక్రమ బంగారం పట్టుబడ్డట్లు సిబిఐసి చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ వెల్లడించారు. అత్యధికంగా మయన్మార్, నేపాల్, బంగ్లాదేశ్ సరిహద్దుల నుంచి భారత్‌లోకి బంగారాన్ని దుండగులు స్మగ్లింగ్ చేస్తున్నట్లు తెలిపారు. బంగారం స్మగ్లింగ్ పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయని సంజయ్ కుమార్ తెలిపారు.



కేవలంకస్టమ్స్ సుంకం అధికంగా ఉండడం వల్లే కాదని పేర్కొన్నారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లోని ధరలను బట్టి కూడా స్మగ్లింగ్ పెరుగుతుంటుందని తెలిపారు. విమానయానం, సరిహద్దులు ఇలా ఏ మార్గం నుంచి అక్రమబంగారం వచ్చినా అడ్డు కునేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. 'డైరెక్టరేట్ ఆఫ్‌రెవెన్యూ ఇంటెలిజెన్స్' 2021-22నివేదిక ప్రకారం భారత్‌లో భారీ గిరాకీతో పాటు అధిక దిగుమతి సుంకం బంగారం స్మగ్లింగ్‌కు దారి తీసింది. బంగారంపై 12.5శాతం కస్టమ్స్ డ్యూటీతో పాటు 2.5శాతం ఎఐడిసి, మూడు శాతం ఐజిఎస్‌టి వర్తిస్తోంది. మొత్తం 18.45 శాతం పన్ను కట్టాల్సి ఉంటుంది. భారత్ బంగారం అవసరాల్లో అత్యధిక భాగం దిగుమతుల ద్వారానే సమకూరుతోంది.

## అరవింద్ అండ్ కంపెనీ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, అక్టోబరు 25:** ఈ వారం మార్కెట్లోకి వచ్చిన ఐపిఒ మార్కెట్లు ప్రతికూలంగా ఉన్నప్పటికీ ఊహించని పనితీరుతో లాభాలను తెచ్చి పెట్టింది. మొదటి రోజే ఇన్వెస్టర్లను సంతోషంలో ముంచేసింది. అరవింద్ అండ్ కంపెనీ షిప్పింగ్ ఏజెన్సీస్ లిమిటెడ్ ఐపిఒ బుధవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ షేర్లు స్టాక్ ఎక్చేంజీలో దాదాపు 78 శాతం ప్రీమియం రేటు అయిన రూ.80 వద్ద లిస్ట్ అయ్యాయి. కంపెనీ వాస్తవానికి ఐపిఒలో షేర్లను ఒక్కోటి రూ.45 రేటుకు విక్రయించింది. ఈ ఐపిఒపై బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లు తొలిరోజే షేరుకూ రూ.35 చొప్పున లాభాన్ని పొందారు. ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో స్టాక్ జాబితా చేయబడింది.



ఈ ఐపిఒ మార్కెట్లో ప్రారంభమైనప్పటి నుంచి పెట్టుబడిదారుల నుంచి మంచిస్పందనను పొందింది. ఈ క్రమంలో ఐపిఒ 385సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఐపిఒ రిటైల్ కోటా 321.97 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, ఇతర కేటగిరీల్లో సబ్‌స్క్రిప్షన్ 436.05 రెట్లుగా నమోదైంది. ఐపిఒకి ముందు కంపెనీలో 100శాతంగా ఉన్న ప్రమోటర్ల వాటా ప్రస్తుతం 73శాతానికి తగ్గింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.14.74 కోట్లను సమీకరించింది. దీని కోసం 32.76 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీచేసింది. ఈ మొత్తాన్ని మూలధన వ్యయాల కోసం, కార్పొరేట్ ప్రయోజనాలను వినియోగించాలని కంపెనీ నిర్ణయించింది. ఈ ఎస్ఎంఇ ఐపిఒలో పాల్గొనాలంటే రిటైల్ పెట్టుబడిదారులు ఒక్క లాట్‌లో 3వేల షేర్లను కొనేలా పరిమాణాన్ని కంపెనీ నిర్ణయించింది. అంటే దీని కోసం కనీసం 1,35,000 రూపాయలు పెట్టుబడి అవసరం అయ్యింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.